ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం : fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

26-8-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 207, పేజీలు : 10+4 వెల : 6.50



భారత్, గ్రీస్ మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం రెట్టింపు లక్ష్యం: ప్రధాని మోడీ 2లో

దేశంలోనే తొలిసారి పిల్లలకు అల్పాహార పథకం 5లో


## విఆర్ఎల భారీ ఆందోళన

### నాయకుల అరెస్టు, విడుదల

**విజయవాడ,ఆగస్టు25,ప్రభాతవార్తప్రతినిధి:** వేతనం పెంచాలంటూ వీఆర్ఏలు శుక్రవారం ఆందోళన నిర్వహించారు. తమకు నెలకు కనీస వేతనంగా 26వేలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. వేతనాల పెంపుపై వీఆర్ఏల సంఘం ఛలో విజయవాడకు రాష్ట్ర వ్యాప్త పిలుపు నిచ్చారు. అయితే ఈ ఆందోళనకు పోలీసులు అనుమతినివ్వలేదు. అయినప్పటికి ఆందోళన కొనసాగిస్తామని వీఆర్ఏల నాయకులు ప్రకటించారు. ఈ క్రమంలో పలువురు నాయకులను పోలీసులు ఎక్కడిక్కడి గృహనిర్భంధం చేసారు. తీవ్ర ఆంక్షలు నడుమ విజయవాడ నగర ప్రధాన కూడలికి వివిధ జిల్లాల నుంచి చేరుకున్న వీఆర్ఏలు నిరసన ప్రదర్శనకు ≫2

## వైఎస్సార్ జీవన సాఫల్య పురస్కారాలకు దరఖాస్తులు



### 31 దాకా గడువు: సమాచార కమిషనర్ విజయకుమార్ రెడ్డి

**విజయవాడ,ఆగస్టు25,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న వైఎస్సా ర్ లైఫ్‌టైమ్ ఆచీవ్‌మెంట్(జీవనసాఫల్య పురస్కారం). వైఎస్సా ర్ అచీవ్‌మెంట్ 2023 అత్యున్నత పురస్కారాలకు సంబంధించి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ఈ మాసాంతానికి ముగుస్తుంది. శుక్రవారం ఈ విషయాన్ని హైపవర్ కమిటీ స్క్రీనింగ్ కమిటీ సభ్యులు, సమాచార పౌర సంబంధాలు శాఖ ≫2

# గిరిపుత్రుల జీవితాల్లో ఇక కొత్త కాంతి

### రూ.834 కోట్ల వ్యయంతో గిరిజన వర్సిటీకి శంకుస్థాపన చేసిన సిఎం జగన్, కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్

**విజయనగరం, ఆగస్టు 25, ప్రభాతవార్త:** గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపేలా గిరిజన విశ్వవిద్యాలయం రూపు దిద్దుకుంటుందని ఎపి సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. జిల్లాల్లోని మెంటాడ మండలం చినమేడపల్లి వద్ద 561.88 ఎకరాల విస్తీర్ణంలో 834 కోట్ల వ్యయంతో ఏర్పాటుచేయనున్న కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయం నిర్మాణ పనులకు ఆయన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు. అనంతరం దత్తిరాజేరు మండలం మరడాంలో జరిగిన బహిరంగ సభలో జగన్ మాట్లాడుతూ గిరిజనుల కుటుంబాల్లో ఉన్నత విద్యాకాంతులు విరజిల్లేందుకు ఈ గిరిజన యూనివర్సిటీ దోహదపడుతుందన్నారు. గిరిజనులు సామాజికంగా ఇప్పటికీ వెనుకబడే ఉన్నారని పేర్కొంటూ వారి జీవన ప్రమాణాలు ఇంకా మెరుగు పడాలని ఆకాంక్షించారు. సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయ పరంగా గిరిపుత్రులకు వైసీపీ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ట్రైబల్‌అడ్వైజర్ కమిటీని నియమించానని, ఇద్దరు గిరిజనులను డిప్యూటీ సీఎంలుగా చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కు ≫2



శుక్రవారం చినమేడపల్లి వద్ద గిరిజన వర్సిటీకి శంకుస్థాపన కార్యక్రమంలో కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్, సిఎం జగన్ తదితరులు

# 24మందితో టిటిడి పాలక మండలి

### బోర్డు సభ్యులలో పొన్నాడ సతీష్‌కుమార్, సామినేని ఉదయభాను, తిప్పేస్వామి, శిద్దా సుధీర్‌కుమార్, మేక శేషుబాబు, గడ్డం సీతారెడ్డి ప్రభృతులు



**తిరుమల,ఆగస్టు 25ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతిదేవస్థానం పూర్తిస్థాయి ధర్మకర్తలమండలి సభ్యుల్ని ఖరారు చేస్తూ ప్రభుత్వం శుక్రవారంరాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. 24మంది సభ్యులతో తాజాగా ధర్మకర్తలమండలిని ఏర్పాటు చేసింది. 2024లో ఎన్నికలు జరగనున్న తరుణంలో పార్టీలో పనిచేసిన వారికి, పలువురు ఎమ్మెల్యేలు, ఎంపిలకు టిటిడి బోర్డులో ఈ సారి అవకాశం లభిస్తుందని భావించారు. అయితే ఎన్నికల ముందు నియామకమైన ప్రాధాన్యత ఉన్న బోర్డులో కూడా మన రాష్ట్రానికి చెందిన వారితో బాటు తమిళనాడు, మహారాష్ట్ర,కర్ణాటక నుంచి పలువురికి ప్రాతినిథ్యం కల్పించారు. వీరిలో డాక్టర్ కేతన్‌దేశాయి గతంలోనూ గుజరాత్ నుంచి టిటిడిబోర్డులోసభ్యుడుగా పనిచేశారు. కాగా రాష్ట్రంలో ముమ్మిడివరం, జగ్గయ్యపేట, మడకశిర నియోజకవర్గ ఎమ్మెల్యేలకు, కడపజిల్లా సిద్దవటంకు చెందిన నాయీబ్రాహ్మణ సంఘం రాష్ట్రచైర్మన్‌గా పని ≫2

## ఐఎఎస్ అధికారి శ్రీలక్ష్మికి సుప్రీం నోటీసు

### ఓబుళాపురం మైనింగ్ కేసులో పలు అభియోగాలు 2లో



# శేషాచలంలో మరో ఐదు 'చిరుత'లు!

### ఆపరేషన్ చిరుతలో 320కిపైగా ట్రాప్ కెమెరాలు, 36బోన్లు

**తిరుమల, ఆగస్టు 25ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలం అటవీప్రాంతంలో వెలసిన తిరుమలకొండకు కాలినడక మార్గాల్లో మళ్లీ ఐదు చిరుతపులుల కదలికలు ఉన్నట్లు గుర్తించారు. ఈ చిరుతలు సంపర్కంలో భాగంగా అడవిలో ఒకచోట నుంచి మరోచోటుకు సంచరించే సమయంలో భక్తుల సంచారం ఉండే కాలినడకమార్గాల ప్రాంతాలైన గాలిగోపురం, నామాలగవి, లక్ష్మీనరసింహస్వామి ఆలయం,మోకాలిమిట్ట పరిసరాల్లో చిరుతలు సంచరిస్తున్నట్లు టిటిడి అటవీశాఖ ఏర్పాటుచేసిన ట్రాఫ్ సిసి కెమెరాల్లో రికార్డయ్యింది. ఇప్పటికే ఈ ప్రాంతంలో మూడు చిరుతలను బంధించిన అధికారులు రెండింటిని మ్యాన్‌ఈటర్‌గా తిరుపతి ఎస్వీజూపార్కుకు తరలించిన విషయం విదితమే. ఇప్పటికే తిరుపతి అలిపిరి, శ్రీవారి మెట్టుమార్గాల్లో కాలినడక భక్తులకు పూర్తి భద్రత కల్పిస్తున్న తిరుమల తిరుపతి దేవస్థానం, అటవీశాఖ, పోలీసుశాఖలు తాజాగా ట్రాఫ్ కెమెరాల ఆధారంగా మరో ఐదు చిరుతలు ఉన్నట్లు గుర్తించారు. గత కొన్నేళ్ళక్రిందట వరకు తిరుమలలోని అటవీప్రాంతానికి సమీపంలో ఉన్న ఘాట్‌రోడ్లు, పాపవినాశనం, గోగర్భమ్‌జలాశయం,కుమారధార తీర్థాల పరిసరాల్లోని అతిథి గృహాల వద్ద మాత్రమే కనిపించే ఈ చిరుతలు, ఏనుగులు, ఎలుగుబంట్లు, హైనాలు, దుప్పులు జనసంచారం ఉన్న ప్రాంతాల్లో సంచరిస్తుండటం భక్తులను భయాందోళనకు గురిచేస్తోంది. గత జూన్‌నెలలో కర్నూలు జిల్లాకు చెందిన నాలుగేళ్ళ బాబు కౌశిక్‌పై కాలినడక మార్గంలో దాడిచేసి తీవ్రంగా గాయపరిచిన చిరుత అదృష్టంతో బాలుడ్ని వదలిపెట్టింది. ఈనెల 11న ఇదే కాలినడక మార్గంలో నెల్లూరుజిల్లా పోతిరెడ్డిపాళెంకు చెందిన ఐదేళ్ళచిన్నారి లక్షితపై రాత్రివేళ దాడిచేసి తీవ్రంగా గొంతు కొరికి తలభాగాన్ని తిని దారుణంగా చంపేసిన ఘటన జరిగింది. ఈ విషాద సంఘటనలతో తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు, అటవీశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. కాలినడకన తిరుమలకు వచ్చే భక్తుల్లో భయాందోళన తొలగించేందుకు 320కిపైగా ట్రాఫ్ సిసికెమెరాలు అటవీప్రాంతంలో, చిరుతలను, ఎలుగుబంటిని బంధించడానికి 32వరకు బోన్లు ఏర్పాటుచేసి 24గంటలూ ఆపరేషన్ చిరుత కొనసాగిస్తున్నారు. అంతేగాక మధ్యాహ్నం 2గంటల తరువాత కాలినడక మార్గంలో 12ఏళ్ళలోపు పిల్లలను, వారి తల్లిదండ్రులను అనుమతించడంలేదు. ఘాట్‌రోడ్లలో ఏకంగా సాయంత్రం 6గంటల తరువాత ఉదయం 6గంటల వరకు ద్విచక్రవాహనాలను నిషేధించారు. తిరుమల కాలినడక మార్గాలు, ఘాట్‌రోడ్లలో పరిస్థితిని ఎప్పటికప్పుడు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, అటవీశాఖ సిసిఎఫ్ నాగేశ్వరరావు, టిటిడి అటవీశాఖ డిఎఫ్ఓ శ్రీనివాసులు, అటవీశాఖ డిఎఫ్ఒ సతీష్‌రెడ్డి సమీక్షిస్తూ భక్తుల భద్రతకు చర్యలు తీసుకున్నారు. గాలిగోపురం వద్ద నుంచి లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు కాలినడకన వందమంది భక్తులను గుంపుగా అనుమతినిస్తూ వారికి ముందూ వెనుకా భద్రత సిబ్బందిని పూర్తిస్థాయిలో రక్షణగా పంపుతున్నారు. శేషాచలంలో కాలినడక మార్గాల్లో ఆపరేషన్ చిరుత కొనసాగుతోందని, ఎలుగుబంటిని కూడా పట్టుకుని బంధిస్తామని ఇప్పటికే టిటిడి ఇఒ ధర్మారెడ్డి ప్రకటించిన విషయంవిదితమే. తాజాగా ఐదు వరకు చిరుతలు సంచరిస్తున్నట్లు ట్రాఫ్ కెమెరాల్లో గుర్తించడంతో మరింత అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు.






శుక్రవారం గిరిజన వర్సిటీ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు

# ఇక కొత్త కాంతి

≫ తుందని జగన్ అన్నారు. డిబిటి ద్వారా లక్షలాది మంది గిరిజనులకు లబ్ది చేకూర్చుస్తున్నామని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల్లో మూడు మెడికల్ కాలేజీలు నిర్మాణంలో ఉన్నాయన్నారు. గిరిజనుల కోసం రెండు జిల్లాల ఏర్పాటు చేసిన ఘనత కూడా వైసీపీ ప్రభుత్వానిదేనన్నారు. నాడు నేడు కార్యక్రమంతో పాఠశాలలు రూపురేఖలు మారిపో తున్నాయని, విద్యార్థుల అడుగులు ప్రభుత్వ స్కూళ్ల వైపు పడుతున్నాయని ఆయనన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మూడవ తరగతి నుంచి సబ్జెక్ట్ టీచర్ కాన్సెప్ట్ అమలు చేస్తున్నామని, 8వ తరగతి విద్యా ర్థులకు ట్యాబ్‌లు అందజేస్తున్నామని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా ఫీజ్ రీయింబర్స్ మెంట్‌తో ఉన్నత విద్య అందిస్తున్నామన్నారు. వివక్ష, అవినీతి లేని పాలన అందిస్తున్న ఘనత వైసీపీకే దక్కుతుందన్నారు. రాష్ట్రానికి గిరిజన యూనివర్సిటీ మంజూరు చేసిన ప్రధాని మోదీకి జగన్ కృతజ్ఞ తలు తెలిపారు. **జగన్ చొరవతోనే యూనివర్సిటీ : కేంద్రమంత్రి:** ఏపీలో గిరిజన విశ్వ విద్యాలయం సీఎం జగన్ చొరవ తోటే ఏర్పాటయ్యిందని కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు. ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటు వలన గిరిజన విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ యూని వర్సిటీ ఒడిశా, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల్లోని గిరిజన విద్యార్థులకు కూడా ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ఈ యూనివర్సిటీలో అంతర్జాతీయ కోర్సులు ప్రవేశ పెడతామన్నారు. ఏపీ ప్రభుత్వం ఇంగ్లీష్‌కి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేస్తున్నామని, ఏపీ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని ధర్మేంద్ర పేర్కొన్నారు. చంద్రయాన్-3 విజయంలో కీలక భూమి పోషించిన ఏపికి రావడం గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పీడిక రాజన్న దొర, మంత్రి బొత్స సత్యనారాయణ, జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు బొత్స అప్పల నర్సయ్య, పాముల పుష్పశ్రీవాణి శంబంగి, అలజంగి జోగారావు, బడుకొండ అప్పలనాయుడు, జిల్లా కలెక్టర్ నాగమణి, యూనివర్సిటీ వీసీ కట్టిమణి తదితరులు పాల్గొన్నారు.

# ఐఎఎస్ అధికారి శ్రీలక్ష్మికి సుప్రీం నోటీసు



**విజయవాడ,ఆగస్టు25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర పురపాలక,పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ,ఐఎఎస్ అధికారిణి శ్రీలక్ష్మి య్రదాకు సుప్రీం కోర్టు ఓబుళాపురం మైనింగ్ కేసులో శుక్రవారం నోటీసులు జారీ చేసింది. ఓబుళాపురం మైనింగ్ కేసులో శ్రీలక్ష్మిపై పలు అభియోగాలను సీబీఐ మోపింది.ఆమె 2007లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయంలో పరిశ్రమల శాఖ కార్యదర్శిగా ఉన్నారు.అధికార దుర్వినియోగానికి పాల్పడి శ్రీలక్ష్మి అనంతపురం జిల్లా ఓబుళా పురంలో మైనింగ్ కంపెనీకి అక్రమంగా గనులు కేటాయింపు చారంటూ సీబీఐ కేసులు నమోదు చేసింది.సీబీఐ కోర్టులో శ్రీలక్ష్మికి వ్యతిరేకంగా తీర్పు వచ్చింది. సీబీఐ కోర్టు తీర్పు ను సవాల్ చేస్తూ ఆమె తెలంగాణ హైకోర్టును ఆశ్రయిం చారు.శ్రీలక్ష్మిపై అభియోగాలను కొట్టి వేస్తూ గత ఏడాది నవంబరు8న హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సీబీఐ తాజాగా సుప్రీం కోర్టు లో పిటిషన్‌దాఖలు చేసింది. ఈ పిటిషన్‌పై నేడు విచా రణ జరిపిన సుప్రీం కోర్టు ధర్మాసనం జస్టిస్ ఎస్ బోపన్న, జస్టిస్ ఎంఎం సుందరేశ్‌లతో కూడిన ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. వీటిపై శ్రీలక్ష్మి న్యాయపరంగా సలహాలు తీసుకుంటున్నట్లు సమా చారం. ఓబుళా పురం మైనింగ్ కేసులకు సంబంధించి సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసిన నేపథ్యంలో శ్రీలక్ష్మి కూడా సీబీఐపై మరో పిటిషన్ దాఖలు వేసే అవకాశాలున్నాయి. ఓబుళాపురం మైనింగ్ కేసు విచారణలో ఉన్న సందర్భంలోనే ఆమె తెలం గాణలో ప్రభుత్వంలో సర్వీసులు అందించారు. అనంతరం ఆమె ఏపీ ప్రభుత్వ పరిధిలోకి తన సేవలను బదలాయింపు చేసుకున్నారు.

# వాన్‌పిక్ కేసులో ప్రభుత్వానికి సుప్రీం నోటీసు

**విజయవాడ,ఆగస్టు23,ప్రభాతవార్తప్రతినిధి:** వాన్‌పిక్ కేసులో ఏపీ ప్రభుత్వానికి సు ప్రీంకోర్టు శుక్రవారం నోటీసులు జారీ చేసింది.వాన్‌పిక్ భూము లకు సంబంధించి దాఖలైన పిటిషన్‌పై సుప్రీం కోర్టు నేడు విచారణ నిర్వహించింది. గతంలో వాన్‌పిక్ ప్రాజెక్ట్‌కు అనుకూల రీతిలో ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పును ఈడీ సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, పంకజ్ మిట్ట ల్‌లతక్ష కూడిన ధరా ్మసనం ముందు ఈ కేసు నేడు విచారణకు వచ్చింది.వాదనలు విన్న ఉన్నత న్యాయస్థానం,ప్రతివాదులకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించింది.తదుపరి విచారణ, ఉత్తర్వులు ఇచ్చే వరకు 'స్టేటస్‌కో' అమలు చేయా లని సుప్రీంకోర్టు ఆదేశించింది.వాన్‌పిక్ ఆస్తుల అటాచ్‌మెంట్ చెల్లదంటూ ఏపీ హైకోర్టు గతంలో తీర్పు ఇచ్చింది.ఇందుకు సంబంధించి ఈడీ అటాచ్ చేసిన 11,804.78 ఎకరాలను విడుదల చేయా లని ఆదేశాలు జారీ చేసింది.గత ఏడాది సెప్టెం బరులో 1,416 ఎకరాల విడుదలకు ఆదేశాలు జారీ అయ్యాయి.

అయితే 2014,2017లో వాన్‌పిక్ చెందిన 13,221 ఎకరాలను ఈడీఅ అటాచ్ చేసిం ది.ఈడీ చర్యను పీఎంఎల్‌ఏ అప్పీలేట్ ట్రిబ్యునల్ సమర్థించింది.వాడరేవు,నిజాంపట్టణం పోర్టు అండ్ ఇండ స్ట్రియల్ కారిడార్(వాన్‌పిక్) ప్రాజెక్ట్ పేరుతో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌దేశాల్లో ఒకటైన రస్‌అల్‌ఖైమాతో ఏపీ ప్రభుత్వం సంయుక్తంగా ఈ ప్రాజెక్టును అభివృద్ధి చేయాలనుకున్నాయి.



గ్లోబెల్ అవార్డును సాధించిన స్టార్టప్ కంపెనీ ఏపీ స్టేట్ ఆక్వాకల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ ప్రతినిధులను అభినందిస్తున్న సిఎం జగన్

# ఆక్వారంగంలో ఏపి దేశంలోనే ముందంజ: సిఎం జగన్

## జీ20 డిజిటల్ ఇన్నోవేషన్ అలయెన్స్ సమ్మిట్-2023లో గ్లోబల్ అవార్డు విజేతగా నిలిచిన ఏపి స్మార్టప్ కంపెనీ

**విజయవాడ,ఆగస్టు25,ప్రభాతవార్తప్రతినిధి:** ఆక్వా రంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు జాతీయ స్ధాయిలో మంచిఫలితాలు లభిస్తు న్నాయని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు.అతి త్వరలోనే రాష్ట్రం జాతీయ స్ధాయిలో ముందంజన నిలుస్తోందన్నారు.10పిషింగ్ హర్బర్లు అందుబాటులో వస్తున్నాయన్నారు.ఆక్వారంగంలో జాతీయ స్ధాయిలో అవార్డులు సాధించడం అభినందనీయమన్నారు.సీఎం వ్యక్తిగత మజిలీ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను ఏపీ స్టేట్ ఆక్వా కల్చర్ డెవలప్‌మెంట్ ఆథారిటీ వైఎస్ చైర్మన్ వడ్డి రఘురామ్, ఏపీకి చెందిన స్టార్టప్ కంపెనీ ఆక్వా ఎక్ప్చేంచ్ కో పౌండర్ బండి కిరణ్‌కుమార్, సీఈవో పవన్ కృష్ణలు కలుసు కున్నారు.ఇటీవల బెంగుళూరులో జరిగిన జీ20 డిజిటల్ ఇన్నోవేషన్ ఆలయెన్స్ సమ్మిట్-2023లో విజేతగా నిలిచి గ్లోబల్ అవార్డును సాధించారు. వారు ఈ అవార్డును ఆక్వా ఎక్ప్చేంచి కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ చేతుల మీదుగా అవార్డు అందు కున్నారు.అవార్డు అందుకున్న కంపెనీ ప్రతిని ధులను సీఎం జగన్ అభినందించారు, చిన్న, సన్నకారు ఆక్వా రైతులు ఎదుర్కొంటున్న సమస్య లను,సవాళ్ళను పరిష్కరించే విధంగా ఆలోచనలు చేయాలని సీఎం జగన్ సూచించారు,సుదీర్ఘ సముద్ర తీర ప్రాంతం 974 కిలో మీటర్లు మేరకు విస్తరించి ఉన్న 555 మత్స్యకార గ్రామాలకు చెందిన 6.3లక్షల మంది మత్స్యకార కుటుంబా లకు స్ధానికంగానే ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం రూ.3,520 కోట్లుతో తొమి ్మది ఫిషింగ్ హార్బర్లును నిర్మిస్తుందని సీఎం వైఎస్ జగన్ వివరించారు.ఇందులో తొలిదశలో రూ.1,522.8 కోట్లుతో నిరి ్మస్తున్న జువ్వలదిన్నె, నిజాంపట్టణం, మచిలీపట్టణం,ఉప్పాడ ఫిషింగ్ హార్బర్ల పనులు శరవేగంగా సాగుతున్నాయ న్నారు.ఈ నాలుగు హార్బర్లును వచ్చే డిసెంబరు నాటికి అందుబాటు లోకి తీసుకుని రావాలని రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యంగా నిర్దేశిం చుకుందన్నారు.రెండో దశలో రూ.1,997. 77 కోట్లుతో నిర్మిస్తున్న బుడ గట్లపాలెం, పూడిమ డక, కొత్తపట్టణం, బియ్యపుతిప్ప, వోడరేవు షిషింగ్ హార్భర్లు పనులు మొదలైనట్లు తెలిపారు.శ్రీ కాకుళం జిల్లా వ్రజపు కొత్తూరు మండలం మంచి నీళ్ళ పేట వద్ద ఈ హార్బర్‌ను ఏపీ మారిటైమ్ బోర్డు ద్వారా నిర్మించడానికి ముందు అక్కడి స్ధానిక మత్స్యకారులు తమకు హార్బర్‌పై తమకు వినతిని అందించారన్నారు. వారి అభ్యర్ధన సందర్భంగా ఇచ్చిన హామీని అనుసరించి ఏపీ మారిటైమ్ బోర్డు ద్వారా హార్భరును నిర్మించడానికి చర్యలు తీసుకున్నామ న్నారు.పీఎం మత్స్య సంపద యోజన పథకం కింద మంచినీళ్ళ పేట వద్ద హార్బర్ నిర్మాణానికి ఏపీ మారిటైమ్ బోర్డు ద్వారా కేంద్రానికి ప్రతి పాదనలను పంపడం జరిగిం దన్నారు. మొత్తంగా రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్న 10 ఫిషింగ్ హార్బర్ల ద్వారా ప్రత్యక్షంగా.పరోక్షంగా లక్షమందికి ఉపాధి లభిస్తుందన్నారు.వీటికి అద నంగా పొట్టి శ్రీరా ములు నెల్లూరు జిల్లా నేలటూరు వద్ద అదానీ గ్రూపు సుమారు రూ.25.85 కోట్లతో ఫిషింగ్ జెట్టీని నిర్మిస్తోంది.చిన్నపడవలు, ఇంజిన్ బోట్లు నిలుపుకోవడానికి.చేపలు ఆరబెట్టుకునేందుకు రూ.10కోట్లు వ్యయంతో హార్బర్ల వద్ద ఫిష్ ల్యాం డర్లు నిర్మాణం చేసేందుకు అవకాశాలను పరిశీలి స్తున్నామన్నారు.ఫిషింగ్ హార్బర్ల వద్ద పెద్ద బోట్లు నిలుపుకునేందుకు బెర్త్‌లు,.జెట్టీలు నిర్మాణం చేస్తు న్నామన్నారు.చేపల స్టోరేజీకి అవకాశం కల్పిస్తున్నా మన్నారు.ఇందుకు నిర్మాణ ఖర్చు రూ.150కోట్లు వరకు ఉంటుందన్నారు. గ్లోబల్ అవార్డును సాధించిన ఏపీ స్టేట్ ఆక్వా కల్చర్ డెవలప్‌మెంట్ ఆథారిటీ వైఎస్ చైర్మన్ వడ్డి రఘురామ్, ఏపీకి చెందిన స్టార్టప్ కంపెనీ ఆక్వా ఎక్ప్చేంచ్ కో పౌండర్ బండి కిరణ్‌కుమార్, సీఈవో పవన్ కృష్ణలను ఉచితరీతిన సన్మానించారు.వారు సీఎం జగన్‌ను సత్కరించి,ఆక్వా రంగానికి ఆయన అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు.

# వీఆర్ఎల భారీ ఆందోళన

≫ ఉపక్రమించారు.ఇది గమనించిన పోలీసులు వారిని అడ్డగించి అదుపులోకి తీసుకున్నారు.సమీప పోలీసు స్టేష న్లుకు,ఫంక్షన్ హాళ్లకు తరలించారు.ప్రభుత్వం తమకు ప్రస్తుతం రూ.1050లు చెల్లిస్తుందని, ఈ వేతనం తమ కనీస అవసరాలకు సరిపోవడం లేదని వీఆర్ఏలు ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేసారు.నామినీ వీఆర్ఏలు గా పనిచేస్తున్న వారిని రెగ్యూలర్ చేయాలని వీఆర్ఏ సంఘం నేతలు ప్రభుత్వాన్ని కోరారు.ఆందోళన చేస్తూన్న వీఆర్ఏలను పోలీసులు అదుపులోకి తీసుకుంటున్న సంద ర్భంలో తొపులాట జరిగింది.దీంతో కొద్దిసేపు ఉద్రిక్తత నెలకుంది.పోలీసులు అదుపులోకి తీసుకున్న వీఆర్ఏ నాయకులను వ్యక్తిగత పూచీకత్తుపై సాయంత్రానికి విడుదల చేసారు.

# భారత్, గ్రీస్ మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం రెట్టింపు లక్ష్యం: ప్రధాని మోడీ

**ఏథెన్స్,ఆగస్టు 25:** యూరోపియన్‌దేశంలో కీల కమైన గ్రీస్ దేశంలో సుమారు 40 ఏళ్ల తర్వాత భారత్‌నుంచి తొలిసారిగా ప్రధానిమోడీ పర్యటిం చారు. రెండుదేశాలమధ్య సహజసిద్ధమైన మైత్రీ బంధం ఉందని, పెట్టుబడులు, వాణిజ్యరంగ పరంగా పరస్పర సహకారం వృద్ధిచెందుతున్న దన్నారు. శుక్రవారం గ్రీస్‌రాజధానిలోప్రత్యేక విమానంలో దిగిన ప్రధానిమోడీకి ఘనస్వాగతం లభించింది. వ్యూహాత్మక భాగస్వామ్యంతో రెం డుదేశాలు మరింత ముందుకువెళతాయని అన్నారు. ప్రధానితోపాటు గ్రీక్ ప్రధాని కిరియా కోస్ మిట్సోటాకిస్‌లు ఇరువురు సంయుక్తప్రకటన చేసారు. రక్షణరంగం, భద్రత, ఆదునిక సాంే కతికత విభాగాల్లో రెండుదేశాలు పరస్పరం సహ కరించుకుంటాయని ప్రకటించారు. గ్రీస్‌పర్యటన లో ఆదేశ అధ్యక్షుడు చేతులమీదుగా ప్రధానికి గ్రాండ్‌క్రాస్‌ఆఫ్‌ది ఆర్డర్ ఆఫ్ ఆనర్ అత్యున్నత పురస్కారాన్ని ప్రధానంచేసారు. ఆదేశ అధ్యక్షుడు కాతేరినా ఎన్ సాకెల్లారకోపోలోవ్ చేతులమీదుగా ప్రధాని ఈ అవార్డు అందుకున్నారు. రెండుదేశాల మధ్య ద్వైపాక్షిక బంధం దినదినప్రవర్ధమానంగా వృద్ధి చెందుతోందనిఇరువురుప్రధానులు అంగీ కరించారు. 2030నాటికి రెండుదేశాలమధ్య ద్వైపాక్షిక వాణిజ్యం రెట్టింపుచేసే లక్ష్యంతో ఉన్నట్లు తెలిపారు. ఉగ్రవాదం, సైబర్ సెక్యూ రిటీలపై రెండుదేశాలు పరస్పరం సహకరించు కుంటాయని ఎన్ఎస్ఎ స్థాయి చర్చలు వేదిక ఉంటుందని తెలిపారు. ప్రపంచంలోని అత్యంత



ప్రాచీన నాగరి కత ఉన్న దేశాల్లో భారత్, గ్రీస్ దేశాలు మాత్రమే ఉన్నాయని అన్నారు. గ్రీక్ ప్రధాని కైరియాకోస్‌తోకలిసి ప్రధానిమోడీ జా యింట్ మీడియా సమావేశంలో పాల్గొన్నారు. రెండుదేశాలమధ్య వలసలు,రవాణాభాగసాక్ష్వమ్య ఒప్పందం సత్వరమే జరుగుతుందని, అంతేకా కుండా వలసల్లో అత్యంత నైపుణ్యం ఉన్నవారిని రెండుదేశాలు రాబట్టుకుంటాయని చెప్పారు. భద్రతపరంగా జాతీయ భద్రతాసలహాదారుల స్థా యిలో ఒక చర్చల సమావేశం ఉంటుందని కూడా ప్రధాని వివరించారు. ప్రత్యేకించి రక్షణ, పారిశ్రా మికరంగ సహకారం పెంచుకోవాలని, మిలిటరీ టైఅప్ పెరగాల్సి ఉందని అన్నారు. ఉక్రె యిన్ సంక్షోభంపై మోడీ మాట్లాడుతూ ఇండియా, గ్రీస్ దేశాలు దౌత్యపరమైన చర్చలద్వారానే పరి ష్కరిం చుకోవాలని ముందునుంచీ చెపుతున్నాయన్నారు.

| SINGAM KUIL ORANGE FRIDAY DrawDate on:25/08/23 | | ROSA DEAR GOLD FRIDAY DrawDate on:25/08/23 | |
|---|---|---|---|
| DAY - SINGAM SERIES Dr No:201 | DAY - KUIL SERIES Dr No:201 | DAY - ROSA SERIES Dr No:201 | DAY - DEAR SERIES Dr No:201 |
| 1st Prize Rs.100000/- 297668 | 1st Prize Rs.100000/- 889447 | 1st Prize Rs.100000/- 932556 | 1st Prize Rs.100000/- 349831 |
| 2nd Prize Rs.7000/- 39357 | 2nd Prize Rs.7000/- 32881 | 2nd Prize Rs.7000/- 38932 | 2nd Prize Rs.7000/- 05259 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 07044 07591 16198 17703 20889 | 17392 28577 32955 38527 40283 | 06445 11732 18656 20791 26683 | 17545 22963 39243 39322 40286 |
| 40323 47086 55540 57227 71245 | 49773 53154 60954 80608 94041 | 39390 73587 75876 89987 90000 | 44213 55151 72439 83433 90503 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1526 2447 3806 5001 5516 5885 6551 | 0564 1776 2298 3670 3773 5021 7080 | 0157 1963 2678 2714 2748 3304 5282 | 0591 1514 2550 3313 6370 6391 7771 |
| 6803 7171 7384 | 7242 7664 8776 | 6579 9581 9765 | 7785 7925 9827 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0524 1531 1718 1964 3700 5361 6914 | 1786 3272 4198 4765 6564 7928 8618 | 1389 3560 4363 6465 6727 7185 7570 | 0253 0354 2492 2926 4601 5485 5973 |
| 7068 8489 9763 | 8684 9760 9783 | 9197 9902 9915 | 6452 9317 9563 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0215 1861 3499 4774 5936 7637 9404 | 0149 1239 2925 4108 5557 7353 9167 | 0013 1049 2571 4837 5937 7003 8293 | 0102 1808 3070 4956 6415 7329 8839 |
| 0417 1871 3643 4788 5997 7789 9475 | 0188 1367 3010 4117 5612 7530 9289 | 0046 1094 2740 4844 5990 7105 8296 | 0199 1974 3300 5003 6488 7792 9065 |
| 0651 1924 3661 4894 6049 7873 9545 | 0235 1469 3047 4164 5665 7551 9295 | 0047 1172 2917 4888 6046 7125 8340 | 0222 2002 3445 5135 6519 7854 9178 |
| 0876 2012 3701 4898 6312 8118 9630 | 0249 1539 3183 4301 5690 7635 9428 | 0092 1385 3552 4959 6115 7609 8383 | 0241 2097 3450 5220 6561 7935 9278 |
| 1011 2116 3780 5084 6329 8238 9652 | 0268 1757 3195 4545 6062 7743 9578 | 0207 1438 3657 5026 6147 7679 8594 | 0302 2121 3566 5293 6582 7937 9427 |
| 1024 2152 3971 5221 6415 8447 9658 | 0386 1817 3262 4584 6068 7787 9631 | 0285 1618 3775 5044 6169 7773 8759 | 0476 2177 3808 5423 6625 8047 9461 |
| 1031 2167 3996 5374 6716 8523 9717 | 0442 1937 3393 4755 6087 7987 9715 | 0287 1630 3845 5075 6312 7840 8940 | 0493 2320 3873 5438 6707 8094 9544 |
| 1108 2350 4181 5402 6763 8570 9779 | 0491 2031 3559 4849 6128 8030 9751 | 0341 1896 3861 5243 6388 7841 9614 | 0663 2407 3904 5530 6809 8169 9723 |
| 1173 2481 4236 5466 6859 8588 9829 | 0542 2435 3622 4908 6206 8039 9946 | 0381 1946 3892 5324 6574 7851 9691 | 0790 2453 3922 5577 6831 8253 9790 |
| 1329 2789 4240 5545 7076 8772 9988 | 0717 2461 3653 4915 6362 8069 9966 | 0421 2167 3913 5399 6620 7858 9784 | 0862 2496 4048 5583 6835 8392 9854 |
| 1546 2929 4401 5654 7152 8896 | 1102 2553 3678 4963 6372 8201 | 0511 2449 4059 5521 6677 7966 | 1125 2685 4197 5748 6887 8501 |
| 1560 2931 4426 5722 7249 8986 | 1156 2594 3732 5048 6576 8439 | 0558 2494 4147 5546 6694 7989 | 1440 2756 4432 5898 7081 8693 |
| 1629 3276 4461 5842 7409 9225 | 1182 2652 3852 5054 6838 8616 | 0732 2510 4161 5563 6822 8040 | 1483 2779 4545 5965 7102 8740 |
| 1686 3303 4507 5856 7516 9246 | 1201 2751 3861 5057 6997 8625 | 0863 2521 4477 5685 6838 8147 | 1666 2899 4613 6197 7123 8808 |
| 1696 3491 4639 5903 7532 9281 | 1223 2909 4063 5374 7007 8770 | 0916 2567 4493 5694 6989 8148 | 1736 2951 4898 6238 7161 8813 |

| THANGAM VAIRAM CHARM FRIDAY DrawDate on:25/08/23 | | NALLANERAM MANI CHARM FRIDAY DrawDate on:25/08/23 | |
|---|---|---|---|
| DAY - THANGAM SERIES Dr No:201 | DAY - VAIRAM SERIES Dr No:60 | DAY - NALLANERAM SERIES Dr No:201 | DAY - MANI SERIES Dr No:60 |
| 1st Prize Rs.100000/- 574623 | 1st Prize Rs.50000/- 417569 | 1st Prize Rs.50000/- 875323 | 1st Prize Rs.50000/- 241770 |
| 2nd Prize Rs.7000/- 58001 | 2nd Prize Rs.7000/- 55279 | 2nd Prize Rs.7000/- 70428 | 2nd Prize Rs.7000/- 58247 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 07730 12256 28283 34300 39258 | 06192 07420 18071 28605 50382 | 02693 31493 43557 44266 55959 | 05051 12156 13319 17826 45024 |
| 52128 80874 87826 96189 96223 | 73056 81744 81771 85723 86079 | 63771 76684 93693 93949 99869 | 47560 48590 59770 85984 96469 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1242 2512 3285 5334 5852 6896 7126 | 1519 3451 3459 3724 4334 6742 7419 | 0260 0331 0415 2213 2478 3411 3492 | 2443 4035 4183 5866 7124 7283 7432 |
| 8411 8730 9519 | 7830 8253 8537 | 4023 8452 8616 | 8255 8727 9152 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0019 2261 2957 3826 5410 5544 5588 | 0457 1720 2622 2759 3552 4853 6037 | 2218 2542 2686 3197 4244 5402 6434 | 0421 1219 2120 2608 3104 4169 5242 |
| 6773 8064 9702 | 6227 8951 9614 | 7213 8989 9893 | 5981 9061 9700 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0134 2125 3216 4845 6280 7503 8702 | 0100 1463 2762 4467 5502 7191 8952 | 0030 2277 3335 4709 6247 7926 9142 | 0159 1939 2929 3919 5274 7359 9084 |
| 0143 2138 3458 4879 6319 7545 8862 | 0338 1496 2796 4735 5587 7197 9122 | 0183 2370 3453 4865 6361 8078 9159 | 0176 2107 2953 4001 5287 7445 9170 |
| 0265 2140 3474 5002 6355 7573 8907 | 0441 1520 2837 4974 5759 7214 9123 | 0416 2432 3510 4991 6455 8094 9185 | 0436 2124 2959 4050 5447 7626 9194 |
| 0325 2240 3632 5309 6677 7769 8945 | 0461 1878 2853 4993 5885 7219 9267 | 0501 2440 3514 5013 6602 8236 9347 | 0581 2131 3025 4184 5567 7675 9511 |
| 0757 2465 3695 5351 6745 7775 8948 | 0533 1911 3054 5030 5985 7411 9362 | 0627 2515 3559 5038 6808 8242 9509 | 0802 2159 3136 4244 5818 7820 9534 |
| 0800 2483 3746 5435 7088 7918 9163 | 0564 1947 3083 5078 6002 7568 9412 | 0639 2538 3612 5040 6964 8358 9533 | 0834 2238 3143 4286 6001 7991 9627 |
| 0999 2491 3825 5597 7275 7949 9185 | 0632 1987 3205 5133 6061 7813 9633 | 1237 2745 3626 5132 7088 8370 9594 | 0835 2319 3199 4477 6040 8203 9653 |
| 1066 2592 3893 5686 7299 7984 9398 | 0693 2063 3361 5150 6167 7932 9883 | 1324 2835 3675 5320 7097 8410 9706 | 1239 2422 3247 4495 6153 8227 9860 |
| 1346 2706 4363 5821 7341 8182 9735 | 0789 2113 3383 5155 6277 8108 9921 | 1355 2947 3727 5469 7199 8620 9899 | 1282 2670 3389 4556 6442 8296 9942 |
| 1399 2870 4377 5866 7388 8230 9801 | 0864 2201 3567 5226 6456 8201 9979 | 1418 2971 3766 5505 7224 8644 9971 | 1369 2705 3403 4653 6691 8317 9977 |
| 1409 2872 4386 5877 7437 8274 | 1364 2268 3693 5230 6699 8443 | 1778 2977 3778 5553 7230 8705 | 1524 2754 3579 4738 6829 8461 |
| 1660 2912 4528 5956 7458 8368 | 1374 2482 3814 5326 6723 8589 | 1868 2981 4084 5904 7465 8776 | 1707 2788 3693 4940 6859 8575 |
| 1757 3052 4531 6104 7483 8660 | 1385 2509 3856 5444 6917 8645 | 1954 3002 4186 5977 7726 8802 | 1848 2816 3780 4979 6907 8645 |
| 1844 3098 4551 6143 7486 8670 | 1401 2670 4064 5457 6932 8674 | 2197 3148 4275 6087 7764 8820 | 1914 2908 3875 5035 7045 8882 |
| 2077 3100 4641 6208 7497 8698 | 1462 2671 4135 5496 7099 8870 | 2271 3186 4511 6138 7771 9041 | 1938 2919 3904 5067 7308 8895 |

| KUMARAN VISHNU STORM FRIDAY DrawDate on:25/08/23 | | SWARNALAXMI LION DIAMOND FRIDAY DrawDate on:25/08/23 | |
|---|---|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:201 | DAY - VISHNU SERIES Dr No:201 | SWARNALAXMI SERIES Dr No:201 | DAY - LION SERIES Dr No:60 |
| 1st Prize Rs.50000/- 427915 | 1st Prize Rs.50000/- 645969 | 1st Prize Rs.50000/- 386733 | 1st Prize Rs.50000/- 417244 |
| 2nd Prize Rs.7000/- 64335 | 2nd Prize Rs.7000/- 35277 | 2nd Prize Rs.7000/- 18865 | 2nd Prize Rs.7000/- 52310 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03471 04063 08230 39998 47746 | 06195 15583 17744 29429 32005 | 18499 29360 31302 31628 42534 | 17637 28715 39775 41512 52966 |
| 69779 77495 79758 88947 91097 | 59282 67016 80794 81094 93310 | 53844 64509 75306 86491 97237 | 63332 63952 74601 85599 96271 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 3406 4222 5072 5801 7721 8018 8237 | 0445 1831 2194 3877 7029 7655 7790 | 0809 1561 2027 2568 4692 5352 6197 | 2442 2554 2780 3210 3235 4681 7104 |
| 8576 8849 9145 | 8403 8638 9389 | 6399 7475 8006 | 7134 8123 9075 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0476 0501 1542 3001 3684 4683 5461 | 1860 2198 2298 4019 5395 5781 6209 | 0428 0903 1225 1977 2034 3007 4367 | 0056 0210 0956 5194 5398 5602 6290 |
| 5788 8050 8311 | 6645 7551 9161 | 4827 7771 8251 | 6583 8109 9100 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0104 1398 2277 3991 4797 6935 8847 | 0065 1932 3139 4762 6173 7299 8765 | 0190 2355 3734 4765 5990 7892 9231 | 0011 1676 3031 5212 6461 7746 9155 |
| 0125 1464 2386 4079 5112 6950 8873 | 0101 2280 3201 4794 6191 7740 8838 | 0310 2455 3832 4800 6123 7999 9406 | 0035 1755 3106 5232 6545 7771 9353 |
| 0356 1710 2458 4165 5164 7095 9059 | 0353 2487 3267 4966 6258 7806 9098 | 0887 2684 3856 4891 6204 8064 9438 | 0109 1841 3120 5410 6743 7924 9357 |
| 0377 1728 2506 4190 5665 7109 9107 | 0423 2528 3351 5119 6281 7845 9261 | 0905 2685 3913 4937 6352 8067 9464 | 0174 1938 3353 5615 6795 7982 9413 |
| 0386 1734 2595 4214 5731 7125 9123 | 0472 2533 3418 5253 6292 8109 9264 | 0921 2758 3978 5229 6572 8173 9479 | 0261 2110 3416 5698 6820 8088 9716 |
| 0505 1735 2704 4253 5737 7310 9401 | 0792 2575 3701 5274 6337 8174 9404 | 1056 2859 4071 5263 6795 8225 9745 | 0268 2197 3597 5756 6884 8090 9796 |
| 0546 1944 2857 4336 5793 7337 9748 | 0895 2629 4009 5529 6505 8329 9463 | 1084 2899 4185 5384 6814 8382 9772 | 0673 2326 3843 5844 7055 8111 9832 |
| 0586 1977 3282 4386 5909 7468 9832 | 0992 2641 4120 5657 6534 8365 9583 | 1101 3051 4188 5402 6830 8577 9889 | 0717 2376 4242 5946 7094 8235 9864 |
| 0614 2005 3301 4449 6151 8003 9931 | 1067 2661 4132 5658 6614 8411 9637 | 1419 3152 4219 5695 6836 8659 9912 | 0728 2382 4392 6066 7158 8388 9917 |
| 0691 2055 3318 4458 6245 8179 9991 | 1196 2696 4393 5680 6618 8472 9690 | 1433 3325 4335 5708 7096 8679 9975 | 1043 2525 4418 6082 7215 8468 9983 |
| 0999 2073 3333 4501 6378 8220 | 1407 2701 4468 5868 6646 8496 | 1791 3422 4361 5756 7119 8743 | 1066 2691 4486 6094 7324 8773 |
| 1012 2166 3646 4506 6468 8286 | 1457 2872 4560 6008 6957 8571 | 1877 3547 4371 5788 7393 8884 | 1159 2778 4534 6100 7467 8910 |
| 1202 2193 3901 4557 6485 8306 | 1603 2927 4611 6012 6987 8588 | 1885 3584 4564 5816 7451 8995 | 1353 2946 4573 6164 7474 9010 |
| 1232 2203 3918 4722 6669 8330 | 1669 3008 4693 6147 7252 8624 | 1915 3669 4646 5821 7710 9003 | 1442 2992 4693 6170 7484 9138 |
| 1315 2205 3958 4793 6833 8620 | 1755 3122 4761 6151 7259 8726 | 2307 3686 4678 5966 7847 9172 | 1618 3000 4890 6192 7720 9153 |

# 24మందితో టిటిడి పాలకమండలి

≫ చేసిన, వైసిపిలో కీలకంగా ఉంటున్న సిద్దవటంయానాదయ్యకు దేవుని సేవచేసుకునే భాగ్యం కలిగింది. మాజీ ఎమ్మెల్సీ,వ్యాపారవేత్త పాలకొల్లుకు చెందినమేకశేషుబాబుకూడా బోర్డులో సభ్యుడుగా నియమితులయ్యారు. ఇదివరకే ఈనెల 10వతేదీ టిటిడి ధర్మకర్తలమండలి ఛైర్మ న్‌గా తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేసిన విషయం విదితమే. తిరుపతిలో తుడ ఛైర్మన్ టిటిడి బోర్డులో ఎక్స్ అఫిషియో సభ్యుడుగా కొనసాగుతారు. అయితే తుడ ఛైర్మన్‌గా ఇప్పటికే చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కుమారుడు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి నియమితులయ్యారు. ఆయన ప్రమా ణస్వీకారం చేయాల్సి ఉంది. దీంతో టిటిడి పూర్తిస్థాయి ధర్మకర్తలమండలి 25మంది సభ్యులతో ఏర్పాటైంది.

సాధారణంగా ఎమ్మెల్యే, ఎంపి పదవులకంటే కూడా టిటిడి బోర్డులో సభ్యుడుగా ఉండటం దేశవిదేశాల్లో ప్రత్యేక గుర్తింపు లభిస్తుంది. రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్న ప్రముఖులు కూడా టిటిడి బోర్డు సభ్యులకు పలుకుబడి ఉంటుంది. తాజాగా శుక్రవారం రాత్రి ప్రభుత్వం నియమించిన 24మంది సభ్యులు జాబితాలో ముగ్గురు ఎమ్మెల్యేలకు అవకాశం కల్పించారు. ఇంకా పలువురు వైసిపి నేతలు,ఎంపిలు బోర్డులో సభ్యులుగా కొనసాగేందుకు ప్రయత్నాలు చేసినా చివరకు నిరాశే మిగిలింది. నూతన జాబితాలో పారిశ్రామికవేత్తలకు సేవాభాగ్యం లభించింది. తాజా టిటిడి బోర్డులో సభ్యులుగా ఎమ్మెల్యేలు పొన్నాడ వెంకటసతీష్‌కుమార్, ఉదయభాను సామినేని, ఎం.తిప్పేస్వామి, నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర ఛైర్మన్ సిద్దవటం యానాద య్య, చండే అశ్వర్థనాయక్, మాజీ ఎమ్మెల్సీ మేక శేషుబాబు, ఆర్.వెంకటసుబ్బారెడ్డి, యల్లా రెడ్డిగారి సీతారామరెడ్డి, గడిరాజు వెంకటసుబ్బ రాజు, పేనాక శరత్‌చంద్రారెడ్డి, రామ్‌రెడ్డి సాముల, బాలసుబ్రమణియన్‌పళనిస్వామి, ఎస్ఆర్ విశ్వనాథరెడ్డి, గడ్డం సీతారెడ్డి, కృష్ణ మూర్తి వైద్యనాథన్, శిద్దావీరవెంకటసు ధీర్‌కు మార్, సుదర్శన్‌వేణు, నెరుసు నాగసత్యం, ఆర్‌వి దేశ్‌పాండే, అమోల్‌కాలే. డాక్టర్ ఎస్. శంకర్, మిలింద్‌కేశవ్‌నర్వేకర్, డాక్టర్ కేతన్‌దే శాయ్, బోరా సౌరబ్‌లు ఉన్నారు. వీరంతా దేవుని సేవకు సేవకులుగా బాధ్యతలు చేపట్ట నున్నారు. స్వామిచెంత సేవకులుగా, హిందూ ధర్మప్రచారానికి కృషి చేయనున్నారు.

# వైఎస్సార్ జీవన సాఫల్య పురస్కారాలకు దరఖాస్తులు

≫ కమిషనర్ తుమ్మా విజయకుమార్ రెడ్డి శుక్రవారం మీడియాకు సమాచారం అందిం చారు.ప్రజాసేవలో ప్రతిభ కనబర్చిన వ్యక్తులు,సంస్థలు చేసిన సేవలకు గుర్తింపుగా వైఎస్సాఆర్ లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్, వైఎస్సార్ అచీవ్‌మెంట్ అవార్డులతో రాష్ట్ర ప్రభుత్వం సత్కరిస్తోందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే అత్యున్నత పురస్కారాల తరహాలోనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వైఎస్సార్ అవార్డులను అందజేస్తోందన్నారు.దరఖాస్తు చేసుకునే వ్యక్తులు,సంస్థలు తమ విజయాలు,సేవలు గురించి ఒక పేజీకి మించకుండా సమాచారాన్ని అందించాలని,వారి ఫోన్ నెంబర్, ఈ- మెయిల్ ఐడీ వంటి వివరాలు పొందు పర్చాలని ఆయన స్పష్టం చేసారు.నామినేషన్స్ స్వీకరించడానికి చివరి తేది 31 ఆగస్టు 2023 అని ఆయన పేర్కొన్నారు.దరఖాస్తు చేసుకునే వ్యక్తులు, సంస్థలు తమ నామినే షన్లుఎన్ఇసీవై-పివోఎల్ఐసిఏఎల్ ఏట్ రేట్ ఆఫ్ ఏపి.జీవోవి.ఐఎన్ మెయిల్ ఐడీకి పంపవ చ్చునన్నారు.అత్యుత్తమ ప్రతిభ కనభరిచిన వారి దరఖాస్తులను పంపించేలా శాఖాధిపతులు,కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.నామినేషన్లుకు అర్హులు కళలు, సామాజిసేవ, పబ్లిక్ ఆఫైర్స్,సైన్స్ అండ్ ఇంజినీరింగ్, ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ, మెడిసిన్,లిటరేచర్,ఎడ్యుకేషన్,సివిల్ సర్వీస్, స్పోర్ట్స్ తదితర రంగాల్లోను,ఇతర రంగాల్లో జాతీయ,అంతర్జాతీయ స్ధాయిలో రాణించిన వ్యక్తులకు దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు.సైన పేర్కొన్న రంగాల్లో గ్రామాల్లో, మురికివాడల్లో పనిచేస్తూ గుర్తింపు పొందని రాష్ట్రానికి చెందిన వ్యక్తులు,పొలిటికల్ ఎన్జీవోలు,స్వచ్ఛంధ సేవా సంస్ధలు,చరిత్రలో పేరుగాంచిన సంస్ధల,సంఘాలు అవార్డులకు దరఖాస్తు చేసుకోవచ్చును.ప్రభుత్వం ఈ అవార్డుల కింద భారీ మొత్తంలో నగదు ప్రోత్సహం ఇచ్చింది.గత ఏడాది జీవన కాలసాఫల్యపురస్కార గ్రహీతలకు రూ.10లక్షలు,సాఫల్య పురస్కారాల కింద రూ.5లక్షలు అందించారు.రాష్ట్రం జాతీయ స్ధాయి అవార్డు లకు దీటుగా ఈ పురస్కారాలను ఆందజేస్తోంది.

# ఇసుకాసురుడు జగన్: నాలుగేళ్లలో రూ.40వేల కోట్ల దోపిడీ: చంద్రబాబు

**అమరావతి, ఆగస్టు 25, ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్ ఒక ఇసుకాసురుడు అని నాలుగేళ్లలో రూ.40వేలకోట్ల ఇసుక దోపీడీకి పాల్పడ్డారని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు అన్నారు. రాష్ట్రంలో ఇసుక దోపిడీ చేస్తున్నారని పేర్కొంటూ శుక్రవారం ఇక్కడి పార్టీ జాతీయ కార్యాలయంలో చంద్రబాబు మీడియాలో సమావేశంలో మాట్లాడారు. ఎన్జీటి, సుప్రీం కోర్టుల తీర్పుల ఉల్లంఘున, 40 కోట్ల టన్నుల ఇసుక అక్రమ తవ్వకాలు జరిగాయంటూ ఆధారాలున్నాయని వివరించారు..ఈమేరకు తాముప్రభుత్వాన్ని ప్రశ్నిస్తు న్నామన్నారు. ఇసుక నిర్మాణ రంగానికి చాలా కీలకమని, 40లక్షల మంది నిర్మాణరంగ కార్మికులకు జీవ నోపాధి కల్పిస్తుందన్నారు. అలాగే 125 ఇతర వృత్తుల జీవనోపాధికి కూడ ఇసుక చాలా కీలకం అన్నారు. భూగర్భ జలాల వృద్ధి, పర్యావరణ సమతుల్యత, నదీజలాల పరిరక్షణ, మంచినీటి వనరుల సంక్షణకు ఇసుక అవసరం అన్నారు. టిడిపి హయాంలో ఉచిత ఇసుక విధానం తీసుకొచ్చామని తెలిపారు.. దానివల్ల లక్షలాది మందికి ఉపాధి కల్గిందన్నారు. ప్రతిపక్షంలో తానే ఇసుకను నేరుగా డోర్ డెలివరీ చేస్తానని హామీ ఇచ్చిన పెద్దమనిషి, విజయవంతంగా ఈ నాలుగేళ్లలో ఎక్కడా ఎవరికీ దొరక్కుండా ఇసుకను దోచేస్తున్నారని అన్నా రు..ప్రమాణ స్వీకారం చేసిన రోజునే టిడిపి అమలు చేసిన ఉచిత ఇసుక విధానాన్ని రద్దుచేశారన్నారు.

## వారం - వర్జ్యం

**26-8-2023 శనివారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
నిజ శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తి మఖ
దశమి సా.06-40; మూల తె.03-31
వర్జ్యం రా.01-58 ల 03-31
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** కుటుంబ సమస్యలు పరిష్కారం. వృత్తి వ్యాపారులకు రుణాలు మంజూరు.

**వృషభం:** ఉద్యోగులకు బాగుంటుంది. అన్ని వ్యవహారాల్లో విజయం లభిస్తుంది.

**మిథునం:** విద్యార్థులకు శుభ యోగం. ఉద్యోగులకు సమస్యలుంటాయి.

**కర్కాటకం:** ఆకస్మిక సంఘటనలు జరిగే ఆస్కారం. వృత్తిలో సామాన్య విజయం.

**సింహం:** పనులు నిర్విఘ్నంగా పూర్తి చేస్తారు. ఆర్థికంగా బాగుంటుంది.

**కన్య:** క్రయ-విక్రయాలు బాగుంటాయి. సంయమనంతో వ్యవహరించడం మంచిది.

**తుల:** ఊహించని సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు.

**వృశ్చికం:** వ్యతిరేకతలున్నా పనులు పూర్తి చేస్తారు. సామాన్య ధన లాభం.

**ధనుస్సు:** ఉద్యోగులకు బాగుంటుంది. అన్ని వ్యవహారాల్లో విజయం లభిస్తుంది.

**మకరం:** వ్యాపారులకు ఆశాజనకంగా ఉంటుంది. ప్రయత్నాలు ఫలిస్తాయి.

**కుంభం:** కుటుంబ సమస్యలు తీరుతాయి.బంధుప్రీతి పెరుగుతుంది.

**మీనం:** గృహ సౌఖ్యం. మానసిక వత్తిడికి లోనవుతారు. వ్యాపారులకు యథాతథం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# ప్రవాసాంధ్రుల సంక్షేమానికి

## ప్రభుత్వం పూర్తి చర్యలు



తనను కలిసిన గల్ఫ్ దేశాల కో ఆర్డినేటర్లతో సీఎం జగన్

**విజయవాడ,ఆగస్టు25,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రవాసాంధ్ర ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుందని ఏపీ సీఎం వైఎస్ జగన్ స్పష్టం చేసారు.ఏపీకి చెందిన వారు ఏ దేశంలో వున్నా వారిపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెంచి ఉంచుతుందన్నారు. గల్ఫ్ దేశాలకు చెందిన పలువురు వైకాంగ్రెస్ పార్టీకి చెందిన సమన్వయ కర్తలు,ఏపీఎన్ఆర్టీఎస్ కోఆర్డి నేటర్లు ఏపీ సీఎం జగన్‌తో ఆయన కార్యా లయంలో బేటీ అయ్యారు.గల్ఫ్‌దేశాల్లో ఉన్న రాష్ట్ర వలస కార్మికులకు ప్రభుత్వం నుంచి అందుతున్న సహాయం,వారికి అవసరతలపై సీఎం జగన్‌తో గల్ఫ్‌లోని ప్రవా సాంధ్ర ప్రతినిధులు చర్చించారు.పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకుని వెళ్ళారు.హాజ్ యాత్రికులకు ప్రభుత్వం సహకరం అందించిందని వారు సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. హాజ్ పవిత్ర జలంను వారు సీఎం జగన్‌కు అందించారు.గల్ఫ్‌లోని ఉద్యోగులు,కార్మికులకు ఎటువంటి సహాయం అందించాలన్న ప్రభుత్వం సిద్దంగా ఉంటుందని ఈ సందర్భంగా సీఎం జగన్ తెలిపారు.గల్ఫ్‌దేశాలల్లో నివసించే ఏపీ వాసుల కోసం ప్రత్యేకంగా సహాయక చర్యలు ఆయా సంక్షోభసమయాల్లో ప్రభుత్వం అందిం చిన విషయాన్ని సీఎం జగన్ గుర్తు చేసారు. ఆయా దేశాల్లో పార్టీ పరంగా అందుతున్న సేవా కార్యక్ర మాలను ప్రశంసనీయమన్నారు.రాష్ట్రంలో తమ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి అందిస్తున్న పథకా లను సీఎం జగన్ ప్రస్తావించారు.భవిష్యత్తులో అంత ర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా మన దేశంలో విద్యా, ఉపాధి అవకాశాలు అందుబాటులోకి వస్తా యన్నారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి ఎస్‌బీ అంజాద్ బాషా, ఏపీఎన్ఆర్టీఎన్ అధ్యక్షుడు వెంకట్ ఎస్ మేడపాటి, దుబా య్, ఖతర్, సౌదీఅరేబియా దేశాల వైకాంగ్రెస్‌పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం

## పూజలతో పునీతం

## వెల్లి విరిసిన భక్తి భావం



బ్రహ్మగుడి ఆవరణలో వరలక్ష్మి వ్రతంలో పాల్గొన్న మహిళలు, ఆలయ చైర్మన్, ఇఓ తదితరులు

**శ్రీకాళహస్తి,ఆగస్టు 25 ప్రభాతవార్త:** పుణ్యక్షేత్రం దక్షిణ కైలాసం.భక్తి భావంతో పునీతం. శ్రావణ మాసం మహిళలకు ప్రత్యేకం. నెల నెలా ఓ ఉత్సవాన్ని శ్రీకాళహస్తీశ్వరాలయం నిర్వహించటం ఆన వాయితి. శ్రావణ మాసం వరలక్ష్మీ వ్రతాన్నిగతంలో ప్రసన్నవరదరాజస్వామి ఆలయం కళ్యాణ మండపంలో నిర్వహించటc ఆనవాయితి. అయితే ఈ ఏడాది ఇక్కడ జీర్ణోద్ధారణ జరుగుతున్న దృష్ట్యా వేదికను మార్చారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి సమీపంలోని బ్రహ్మగుడి వద్ద వేదికను చక్కగా ఏర్పాట్లు చేసారు. ప్రత్యేక షెడ్డులు ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు ,దీపావళి నోముల్ని ఆలయంలో నిర్వహించటం ప్రత్యేక ఏర్పాట్లు చేయటం ఆనవాయితిగా వస్తుంది. ఈ ఏడాది వరలక్ష్మీ వ్రతాన్ని ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వారి సహచరులు ఇఓ వికె సాగర్‌బాబు పర్యవేక్షణలో చక్కటి ఏర్పాట్లు చేపట్టారు. శ్రీకాళహస్తీశ్వరాయం శ్రావణ శుక్రవారం సందర్భంగా సామూహిక వరలక్ష్మీ వ్రతపూజలు నిర్వహించారు.శ్రీకాళహస్తీశ్వరాలయం తమ అనుబంధ ఆలయమైన బ్రహ్మగుడి వద్ద సంప్రదాయబద్దంగా శాస్త్రోక్తంగా నిర్వహించారు. మహిళలు విశేష సంఖ్యలో హాజరై పూజలు నిర్వహించారు.మహిళా భక్త జనులతో నిర్వహించటం వేలాది మంది మహిళలు నోములు నోచుకున్నారు. సుమారు 5వేల మంది నోములు నోచుకున్నారు. వర్షం వచ్చినా ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేసారు. కానీ సూర్యభగవానుడు తమ ప్రతాపం చూపాడు. పట్టణ నలుమూలల నుంచే కాకుండా చుట్టు పక్కల గ్రామాల నుంచి కూడా మహిళా భక్తులు తండోపతండాలుగా తరలి వచ్చారు. గతం కన్నా ఈ ఏడాది మహిళ సంఖ్య బాగా పెరిగింది. శ్రావణ మాసం మహిళలు నియమనిష్టలతో నిర్వహించే వ్రతరో వరలక్ష్మీ వ్రతం' ఇందుకు ప్రతి ఏడాది శ్రీకాళహస్తీశ్వరాయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేయటం ఆనవాయితి. ఇక్కడి కార్యక్రమాల్ని డెప్యూటీ ఇఓ వెంకటసుబ్బయ్య, అనుబంధ ఆలయాల ఇన్‌చార్జి లోకేష్‌ఱెడ్డిల పర్యవేణలో టెంపుల్ ఇన్సె పెక్టర్లు, చిన్న ఆలయాల ఇన్‌చార్జిలు నిర్వహించారు. అధికారుల పర్యవేక్షణలో జరిగే కార్యక్రమాలు కాబట్టి మహిళలకు సంబంధించి ఎలాంటి విమర్శలు ఆరోపణలు ఆరోపణలు లేకుండా ఏర్పాట్లును చేపట్టారు. మహిళల సెంటిమెంటుకు సంబంధించి వ్రతం కాబట్టి రెండు రోజులుగా చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు స్వయంగా పర్యవేక్షించారు. చిన్న ఆలయాల ఇన్‌చార్జి లోకేష్‌రెడ్డి, సతీష్‌మాలిక్‌లు చక్కటి ఏర్పాట్లు చేపట్టారు. ఆలయానికి సమీపంలోని ఓంకార మఠం నుంచి ఆలయం వరకు మామిడి తోరణాలు పూల తోరణాలు, అరటి చెట్లతో ముస్తాబు చేశారు. నిత్యకళ్యాణం పచ్చతోరణం అన్నట్లు అరటి చెట్లతో ముస్తాబు చేశారు. పట్టణంలోని ఇతర ఆలయాల్ని కూడా ముస్తాబు చేశారు. బ్రహ్మగుడి ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక షెడ్డులో సినిమా సెట్టింగ్‌లా చక్కటి ఏర్పాట్లు చేశారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై అమ్మవారి విగ్రహాన్ని అలంకరించారు. కలశ స్థాపన గావించారు. వేదపండితులు,అలయ పొరోహితులు అర్ధగిరి వ్రతం మహాత్మ్యంను పఠిస్తుండగా ఆలయ ప్రధానార్చకులు,సంబంధం గురుకుల్,కరుణాకర్ గురుకుల్ దక్షిణామూర్తి, శాస్త్రోక్తంగా మహిళలు పూజలు నిర్వహించారు.మహిళలు నోములు నోచుకున్నారు. మహిమాన్వితమైన ఈ వ్రతాన్ని ఆచరించుటకు దేవస్థానం తరఫున ఏర్పాట్లతో పాటు పలువురు భక్తులు వాయనాల్ని అందించారు. పూజలను ఉదయం 7గంటల నుంచి ప్రారంభించారు.మొదటి విడత పూజల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఆలయ ఇఓ కె వి సాగర్‌బాబు,శాసనసభ్యుడు తనయ బియ్యపు పవిత్రారెడ్డి, ఆయన సతీమని బియ్యపు శ్రీవాణి, ధర్మకర్తల మండలి సభ్యులు కొండూరు సునీత,రమాప్రభ,లక్ష్మీ, ఆలయాధి కారులు ఎసి మల్లికార్జున్ ప్రసాద్‌లు పాల్గొన్నారు. వ్రతాన్ని ఆచరించిన మహిళా భక్తులు శ్రీకాళ హస్తీశ్వరాలయంలోని దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారిని బంగారు చీర, వజ్రాల కిరిటం అలంకారంలో దర్శించుకున్నారు.

# టిడిపి నేతలు అయన్నపాత్రుడు, బుద్ధా వెంకన్నలపై కేసు నమోదు

**విజయవాడ,ఆగస్టు25,ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీకి చెందిన మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు,మాజీ ఎంఎల్సీ బుద్ధా వెంకన్నలపై కృష్ణాజిల్లా ఆత్కూరు పోలీసులు కేసు నమోదు చేసారు.మాజీ మంత్రి,ఎంఎల్‌ఏ పేర్ని వెంకట్రామయ్య(నాని) ఫిర్యాదు మేరకు .పోలీసులు ఈ కేసును నమోదు చేసారు.తెలుగుదేశం పార్టీ నేత నారా లోకేష్ యువగళం పాదయాత్రలో భాగంగా నిర్వహించిన బహిరంగసభలో టీడీపీ నేతలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసారంటూ నాని తన ఫిర్యాదులో పేర్కొన్నారు. సీఎం జగన్, మంత్రి రోజాపై వారు అనుచిత వ్యాఖ్యలు చేసారని వివరించారు.అత్యంత దిగజారినతనంతో అయ్యన్న, బుద్ధా వెంకన్నలు వ్యాఖ్యానించారని నాని తన ఫిర్యాదులో వివరించారు. వారి వ్యాఖ్యలు సభ్య సమాజం ఏ మాత్రం అంగీకరించిన దిశలో ఉన్నాయన్నారు. ప్రజల నడుమ వైషమ్యాలను రెచ్చగొట్టే దిశలో వారి మాటలున్నాయని పేర్ని నాని ఆరోపించారు.ఈ వ్యాఖ్యలుపై కచ్చితంగా అయ్యన్న.బుద్ధా వెంకన్నలపై కేసులు నమోదు చేయాలని నాని కోరారు.నాని ఫిర్యాదు మేరకు ఆత్కూరు పోలీసులు అయ్యన్నపాత్రుడు, మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్నపై వేర్వేరుగా వివిధ క్రిమినల్ సెక్షన్లలపై కేసులు నమోదు చేసారు.ఆత్కూరు పోలీసులు ఈ కేసులో అభియోగాలు ఎదుర్కొంటున్న అయ్యన్నపాత్రుడు,బుద్ధా వెంకన్నకు 41సీఆర్పీసీ కింద నోటీసులు జారీ చేసే అవకాశం ఉంది.లోకేష్ యువగళం సభలో సీఎం, మంత్రి రోజాపై వ్యాఖ్యలు తీవ్ర వివాదస్పదంగా మారాయి.

# మణిపూర్‌పై కేంద్రం స్పందించాలంటూ 11 రోజులుగా 'నేటి గాంధీ' దీక్ష



మణిపూర్ ఘటనపై దీక్ష కొనసాగింపుకు అనుమతిని కోరుతూ పోలీసుస్టేషన్‌కు పాదయాత్రగా వెళ్తున్న నేటి గాంధీ

**విజయవాడ,ఆగస్టు25,ప్రభాతవార్తప్రతినిధి:** మణిపూర్‌లో చోటు చేసుకున్న విద్రోహక చర్యలు, స్త్రీలపై అమానవీయదాడులకు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, ప్రధాని మోడీ,ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి రాజీనామా చేయాలంటూ ఆర్ఆర్‌గాంధీ నాగరాజన్ (నేటిగాంధీ) 11 రోజులుగా విజయవాడ భవాని పురంలో నిరసన దీక్ష చేస్తున్నారు.ఆయన తన దీక్షను విరమించుకోవాలని పోలీసులు కోరడంతో శుక్రవారం తన ఆశ్రమం నుంచి పాదయాత్రగా పోలీసుస్టేషన్‌కు వెళ్ళి తాను గాంధేయ మార్గంలో తన ఆశ్రమంలో చేస్తున్న దీక్షను భగ్నం చేయడానికి ప్రయత్నం చేస్తే నగరం నడిబొడ్డులో ఆందోళన చేస్తానంటూ వివరించి చెప్పి తిరిగి వచ్చారు.నటరాజన్ గాంధీ విజయవాడలో గాంధీ దేశం సోషల్ వేల్ఫేర్ ట్రస్టు పేరిట సామాజిక సేవా కార్యక్రమాలను చేస్తున్నారు.ఆయన మతసామరస్యం, వేర్పాటు వాదాన్ని వ్యతిరేకిస్తున్నారు.ఆయా సందర్భాల్లో ఆయన నిరహారదీక్షలు, పాదయాత్రలు చేస్తున్నారు.విజయవాడ నగరంలో వీధి బాలలు,ఆర్థికంగా స్థోమత లేని విద్యార్థులకు అండగా ఉంటున్నారు.

ఈ క్రమంలో ఆయన ప్రభుత్వానికి తెలియచేసి, మణిపూర్ ఘటనపై స్పందించాలంటూ ఆందోళన చేస్తున్నారు.అక్కడి పరిస్థితులను మతపరంగా ప్రభుత్వమే చిత్రీకరించడాన్ని ఆయన ఖండిస్తున్నారు.ఇది లౌకిక ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానించ డమని ఆయన వ్యాఖ్యానిస్తున్నారు.

# ఎన్నికల రోజే రాజకీయం: మిగిలిన రోజుల్లో పుణ్యక్షేత్రం అభివృద్ధి అజెండాగా పని చేద్దాం

## ఒకే వేదికపై అన్ని రాజకీయ పక్షాలు

## శాంతారాంజె పవార్ జయంతోత్సవాల్లో నాయకులు

**శ్రీకాళహస్తి,ఆగస్టు 25 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి మున్సిపాలిటికి సంబంధించిన విజన్ గల నాయకుడు, తమ సొంత ఆస్తులను ప్రజలకు ధారాదత్తం చేసి,వేలాది మందికి ఉపాధి కల్పించిన పవార్ కుటుంబానికి చెందిన శాంతారాంజెపవార్ సేవలు ఎన్నటికి మరువరానిదని వక్తలు అభివర్ణించారు. మున్సిపల్ చైర్మెన్‌గా రెండు సార్లు,శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్ల మండలి చైర్మెన్‌గా మూడు సార్లు పదవులు అనుభవించిన శాంతారాజెపవార్ జయంతోత్సవాల సభలకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఒకే వేదిక మీదకు రావటం ఆయనసేవలను కొనియాడటం పవార్ కుటుంబం జవాబుదారి తనానికి నిదర్శనంగా నిలించింది. శ్రీకాళహస్తి మాజీ మున్సిపల్,శ్రీకాళహస్తీశ్వరాలయల ధర్మకర్తల మండలి చైర్మెన్, ద స్కూల్ కరస్పాండెంట్ శాంతారాంజెపవార్ జయంతోత్సవాలను శుక్రవారం భారీ ఎత్తున ఏర్పాటు చేసారు. ఆయన కాంస్యవిగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆవిష్కరించారు.ఈ సభలను శాంతారాంజెపవార్ కుమార్తె డాక్టర్ అర్చనా కిషోర్‌లు సారధ్యంలో ఏర్పాటు చేసారు.ప్రస్తుత ద స్కూల్ కరస్పాండెంట్ జనార్ధన్‌రావు పవార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమాలకు ముఖ్యఅతిధిగా స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, మాజీ శాసనసభ్యుడు ఎస్‌సివి నాయుడు, ఎంఎల్‌సి డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం,శ్రీకాళహస్తి తెలుగుదేశం ఇన్‌చార్జి బొజ్జల సుధీర్‌రెడ్డి,శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, శ్రీకాళహస్తి బిజెపి నియోజకవర్గ ఇన్‌చార్జి కోలా ఆనంద్‌కుమార్,బుల్లితెర మాంత్రికుడు పల్లమాల సుధాకర్,తొట్టంబేడు మండల నాయకుడు ఉన్నంవాసుదేవనాయుడులు ముఖ్యఅతిధిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు మాజీ కౌన్సిలర్ ఓ మాలతి వ్యాఖ్యాతగా వ్యవహరించారు.నాయకులు, పట్టణ ప్రముఖులు, అధికారులు హాజరు కాగా కాంస్యవిగ్రహాన్ని ఆవిష్కరించి పూజలు జరిపారు. ఈ సభలో శాసనసభ్యుడు బియ్యపు మదుసూదనరెడ్డి మాట్లాడుతూ తాము రాజకీయంగా అభివృద్ధి చేయవచ్చు, అభివృద్ధి చెందవచ్చు.కానీ పవార్ కుటుంబం 60 సంవత్సరాల పాటు శ్రీకాళహస్తి మున్సిపాలిటిని అభివృద్ధి పథంలో నడపటమే కాకుండా వేలాది మందికి బీడీ పరిశ్రమ ద్వారా ఉపాధి



విగ్రహావిష్కరణ అనంతరం మాట్లాడుతున్న శాసనసభ్యుడు బియ్యపు మధుసూధన్‌రెడ్డి, వేదికపై హాజరైన ప్రముఖులు

కల్పించారన్నారు. అంతేకాక మున్సిపాలిటి ఆస్తులను కల్పించటమే కాకుండా తమ సొంత ఆస్తులను కూడా అప్పగించిన పవార్ కుటుంబం అంటే' వైట్ హౌస్'అని దేశం మొత్తం మీద తెలుసునన్నారు. నీతి నిజాయితిగా పరిపాలిం చిన శాంతారాంజెపవార్ సేవలను ఎంత పొగిడినా తక్కువే అన్నారు. తెలుగు దేశం నాయకుడు బొజ్జల సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ శాంతారాంజెపవార్ విజన్‌గల నాయకుడని అభివర్ణించారు.ఆయన ముందుచూపుతో నేడు మున్సిపాలిటి, శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఎన్నోఅభివృద్ధి సేవాకార్యక్రమాలు అందించారన్నారు.

# వేళల మార్పులతో మచిలీపట్నం-మంత్రాలయం ప్రత్యేక రైళ్లు సెప్టెంబర్ వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 25 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రజల సౌకర్యార్థం, ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే ప్రస్తుతం మచిలీపట్నం–మంత్రాలయాల మధ్య నడుపుతున్న ప్రత్యేక త్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసుల వేళలను మార్పులు, చేర్పులతో సెప్టెంబర్ ఆఖరు వరకు పొడిగంచినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. మచిలీపట్నం నుంచి మంత్రాలయంకు బయల్దేరే నెంబర్ 07067 త్రై వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 31 నుంచి సెప్టెంబర్ 30 వరకు పొడిగింఆచరు. అలాగే మంత్రాలయం నుంచి మచిలీపట్నం వెళ్లే నెంబర్ 07068త్రై వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను సెప్టెంబర్ 01 నుంచి అక్టోబర్ 01 వరకు పొడిగించారు. మచిలీపట్నం నుంచిమంత్రాలయం వెళ్లే నెంబర్ 07067 ప్రత్యేక త్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రతి శని, మంగళ, గురువారాల్లో మచిలీపట్నం నుంచి రాత్రి 8:00 గంటలకు బయల్దేరి, గుడివాడ 08:45/47, విజయవాడ 09:45/55, గుంటూరు 10:40/45, నర్సారావుపేట 11:39/40, దొనకొండ అర్ధరాత్రి 12:44/45, మార్కాపురం 01:14/15, కంభం 01:34/35, గిద్దలూరు 02:09/10, నంద్యాల 03:20/25, డోన్ తెల్లవారుజామున 05:45/55, కర్నూలు సిటీ 07:20/30, గద్వాల 08:30/40, రాయచూరు 09:55/10:00, మంత్రాలయంకు ఉదయం 11:00 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో మంత్రాలయం నుంచి మచిలీపట్నం వెళ్లే నెంబర్ 07068 ప్రత్యేక త్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రతి ఆది, బుధ, శుక్ర వారాల్లో మంత్రాలయం నుంచి మధ్యాహ్నం 3:30 గంటలకు బయల్దేరి, రాయచూరు 03:50/55, గద్వాల సాయంత్రం 5:00/05:10, కర్నూలు సిటీ 06:35/45, డోన్ రాత్రి 08:45/55, నంద్యాల 10:20/25, గిద్దలూరు 11:29/30, కంభం అర్ధరాత్రి 12:04/05, మార్కాపురం 12:21/22, దొనకొండ 12:39/40, నరసరావుపేట 1:39/40, గుంటూరు తెల్లవారుజామున 03:35/40, విజయవాడ 04:50/05:00, గుడివాడ 05:48/50, మచిలీపట్నంకు ఉదయం 07:05గంటలకు చేరుకుంటుంది.

# గోవిందుని దర్శించుకున్న తమిళనటుడు వసంతరవి



**తిరుమల,ఆగస్టు 25ప్రభాత వార్తప్రతినిధి:** ఏడు కొండల వేంకటేశ్వరుని తమిళనటుడు వసంతరవి దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం తిరుమలకు వచ్చిన ఆయన విఐపి బ్రేక్ దర్శనంలో ఆలయంలోనికి చేరుకుని స్వామివారి సేవలో పాల్గొన్నారు. టిటిడి అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.

# వెంకన్న ఆశీస్సులతో అందరికీ మంచిజరగాలి

## జానపదగాయకురాలు మంగ్లీ

**తిరుమల,ఆగస్టు 25ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో



ప్రజలందరికీ మంచి జరగాలని స్వామివారిని ప్రార్థించినట్లు సినీ గాయకురాలు మంగ్లీ తెలిపారు. స్వామివారే విశ్వమానవాళిని కాపాడుతున్నారని విశ్వాసం వ్యక్తం చేశారు.

# ఎస్వీయూలో హోదాను మార్పు చేయాలని వినూత్న నిరసన




**తిరుపతి (క్రీడ), ఆగస్టు 25 ప్రభాతవార్త :** ఎస్వీయూలో ఒప్పంద అధ్యాపకులుగా పని చేస్తున్న అకాడమిక్ కన్సల్టెంట్ హోదాను మార్పుచేస్తూ అసిస్టెంట్ ప్రొఫెసర్ కాంటాక్ట్ అని ఇవ్వాలని కోరుతూ శ్రీనివాస ఆడిటోరియం నుంచి పరిపాలన భవనం మీదుగా ర్యాలీగా వెళ్లి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చారు. అనంతరం పరిపాలన భవనంలోని ఎదుట నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్ష కార్యదర్శులు కల్లూరు కిషోర్ రెడ్డి, కిషోర్, ఆనంద అమృత రాజ్‌లు మాట్లాడుతూ గత నాలుగు రోజుల క్రితం ఉన్నత విద్యా మండలి కార్యాలయాన్ని ముట్టడి సందర్భంగా ఆచార్య హేమచంద్ర రెడ్డి 110 జీవో అమలు బాధ్యత వర్సిటీ ఉపకులపతులపై ఉందని స్పష్టంగా చెప్పడం జరిగిందన్నారు. రాష్ట్రంలో దాదాపుగా అన్ని విశ్వ విద్యాలయాలు 110 జీవో అమలు చేస్తుండగా ఎస్వీ యూనివర్సిటీలో మాత్రం కనీసం అకడమిక్ కన్సల్టెంట్ హోదాను అసిస్టెంట్ ప్రొఫెసర్ కాంటాక్ట్‌గా మార్చి అమలు చేసేందుకు అధికారులు సానుకూలంగా స్పందించకపోవడం బాధాకరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వర్సిటీలో అన్నీ విధాలుగా అకడమిక్ కన్సల్టెంట్‌లు వర్సిటీ అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. నాక్ కమిటీ వర్సిటీ సందర్శించినప్పుడు కూడా అన్నీ రకాల పనులను అకడమిక్ కన్సల్టెంట్‌లతో చేపించుకోవడం జరిగిందన్నారు. నాక్ కమిటీలోఉన్నత ర్యాంకు రాగానే మీకు 110 జీవో అమలు చేస్తామని అధికారుల హామీల గుప్పించి ఇప్పుడు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటి వరకు వారు ఇచ్చిన మాట డిసిగ్నేషన్ మార్పు చేయకపోవడం తీరం మనోవేదనకు గురవుతున్నామన్నారు. అంతే కాదు 110 డిసిగ్నేషన్ అమలు చేయమని వారం రోజుల క్రితం అడిగితే ఐదు రోజుల కాలవ్యవధి ఇవ్వమన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు మేల్కొని తమకు 110 జివో అమలు చేస్తూ అకడమిక్ కన్సల్టెంట్ అని పదాన్ని మారుస్తూ హోదాను అసిస్టెంట్ ప్రొఫెసర్ కాంటాక్ట్‌గా మార్చులని డిమాండ్ చేశారు. లేని పక్షంలోఉద్యమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా తీసుకెళ్ళి ఉన్నత విద్యా మండలి దగ్గరే ముట్టడికి కూడా వెనకాడబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హరిప్రసాద్ రెడ్డి, అంజన్ సింగ్, ముఖరాజు కూమార్ రాజు, శివశంకర్ రాయల్, దాము యాదవ్, శివప్రసాద్, మల్లీశ్వరి, సునీత, గడ్డం రమణ, స్వప్న, శ్రీలత, జగదీశ్వరి, బాలు, రాఘవేంద్ర, రేణుక, గౌతమి, సుధేష్ణ, వీరారెడ్డి, సాదు రంగనాథ్, ప్రతాప్ నాయుడు, ఒప్పంద అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఓటమి భయంతో టిడిపి నాయకులు మానసిక ఉన్మాదులుగా మారుతున్నారు

## – మంత్రి జోగిరమేష్

**విజయవాడ,ఆగస్టు25, ప్రభాతవార్తప్రతినిధి:** టీడీపీ నాయకులు ఓటమి భయంతో మానసిక ఉన్మాదులుగా మారుతున్నారని ఏపీ గృహనిర్మాణశాఖా మంత్రి జోగి రమేష్ వ్యాఖ్యానించారు. చంద్రబాబు,లోకేష్‌లతో సహ టీడీపీ నాయకులు ఓర్పు,సహనం లేని సంధిస్థితి ఏర్పడిందన్నారు.అందుకే ఏం మాట్లాడుతున్నారో, వాగుతున్నారో,మెరుగుతున్నారో తెలియన పరిస్థితిలో ఉన్నారు.ఆయన శుక్రవారం స్థానిక మీడియాతో మాట్లాడుతూ జనం లేక గన్నవరం ప్రాంతంలో పాదయాత్రను రద్దు చేసుకున్న నారా లోకేష్ సాయంత్రం నిర్వహించిన బహిరంగ సభలో గుంటూరు.కృష్ణా జిల్లాలో యువగళం ప్లాప్ అయిందన్న ప్రస్టేషన్‌లో నోటికి వచ్చింది మాట్లాడాడన్నారు.బూతులు తిట్టడానికన్నట్లు గన్నవరం సభలో టీడీపీ నాయకులు మాట్లాడారన్నారు.కొందరు నాయకులు మద్యం సేవించినట్లు ఊగిపోతూ పిచ్చిపట్టినట్లు వాగారన్నారు.వారంతా ఒక ఎత్తయితే లోకేష్ సీఎం జగన్‌పై అనుచిత విమర్శలు చేసాడన్నారు.ఇందుకు తగిన మూల్యం ఆయన చెల్లించుకుంటారన్నారు.సీఎం జగన్‌ను తిట్టడం. ప్రభుత్వంపై నిందలు వేయడం కోసమే యాత్ర చేస్తున్నాడన్నారు.గత ప్రభుత్వం ఏమీ జరిగిందో, తమ ప్రభుత్వంలో ఏమీ జరిగిందో చెతనైతే తనతో ముఖాముః చర్చకు రావాలన్నారు.తాను గతంలో మీ ఇంటికి వచ్చా.మీ నాన్న పారిపోయాడన్నారు,మీ నాన్ననే ఉరికించాం, నెవ్వెంత,టైమ్,ప్లేస్ చెబితే నీ దగ్గరికి వస్తా,పాదయాత్ర అంటే బౌన్సరును తిట్టడంవ, ప్రభుత్వంపై నిందలు వేయడం లోకేష్ పాదయాత్ర చేస్తున్నాడని ఆయన ధ్వజమెత్తారు. మీరు పాదయాత్రలు చేసినా,వారాహి యాత్రలు చేసినా అధికారంలోకి రారు.దమ్ముంటే పవన్ కల్యాణ్ భీమవరంలో, చంద్రబాబు కుప్పంలో ఒంటరిగా పోటీ చేయాలని జోగి రమేష్ ఛాలెంజ్ చేసారు.

# తిరుచానూరు ఆస్థానమండపంలో శాస్త్రోక్తంగా వరలక్ష్మీవ్రతం



**తిరుమల,ఆగస్టు 25 ప్రభాతవార్తప్రతినిధి:** శ్రావణమాసం రెండవ శుక్రవారం పురస్కరించుకుని శుక్ర వారం ఉదయం తిరుమలతిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలోని తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయంలో శాస్త్రోక్తంగా వర లక్ష్మీవ్రతం జరిగింది. అమ్మ వారి ఆస్థాన మండపంలో ఉత్సవమూర్తిని వేంచేపుచేసి పద్మపీఠంపై ఆశీనులు చేశారు. అక్కడ ఆలయ అర్చకులు పాంచరాత్ర ఆగమోక్తంగా విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనం, కలశస్థాపన, అమ్మవారి ఆరాధన, అంగపూజ, లక్ష్మీసహస్రనామార్చన, అష్టోత్తర శతనామావళి నిర్వహించారు. అమ్మవారిని రోజా, సంపంగి, తులసి,పన్నీరు ఆకు, మరువము, తామరపూలు,వృక్షి వంటి పుష్పాలతో అమ్మవారిని వేదమంత్రోచ్చరణలతో ఆరాధించారు. 9గ్రంధులతో (నూలుపోగు)అలంకరించారు. ఒక్కోగ్రంధిని ఒక్కో దేవతకు గుర్తుగా ఆరాధించారు. అనంతరం 12రకాల నైవేద్యాలను అమ్మవారికి నివేదించారు. మహామంగళహారతితో వరలక్ష్మీవ్రతం ముగిసింది. టిటిడి ఉద్యానవనవిభాగం ఆధ్వర్యంలో వ్రతమండపం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. 2టన్నుల సంప్రదాయ పుష్పాలు, 20వేల కట్‌ఫ్లవర్స్‌తో అమ్మవారి ఆలయం, ఆస్థానమండపం,వ్రతమండపాన్ని సుందరంగా అలంకరించారు. తమలపాకులు, ఆపిల్,ద్రాక్ష, డ్రాగన్‌ఫ్రూట్, మొక్కజొన్న, పైనాపిల్ వంటి ఫండ్లు, వివిదసంప్రదాయ పుష్పాలతో ముస్తాబుచేశారు. సాయంత్రం అమ్మవారు స్వర్ణరథంపై నాలుగుమాఢవీధుల్లో విహరించి భక్తులకు కనువిందుచేశారు.



# తిరుపతి గంగమ్మ ఆలయంలో

## వేడుకగా వరలక్ష్మీవ్రతం

### అమ్మవారికి గాజులతో అలంకరణ

**తిరుపతి,ఆగస్టు 25ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతినగరగ్రామదేవతగా పూజలందుకుంటున్న తాతయ్యగుంటగంగమ్మ ఆలయంలో శ్రావణమాసం శుక్రవారం రోజు వరలక్ష్మీవ్రతం వేడుకగా జరిపించారు. ఉదయం అమ్మవారికి విశేష అభిషేకాదులు నిర్వహించి గాజులతో అలంకరణ చేశారు. అనంతరం భక్తులకు ఆలయ వర్గాలు గంగమ్మ దర్శనం కల్పించారు. సామూహిక వరలక్ష్మీవ్రతం నిర్వహించారు. ఈ సందర్భంగా జానపదగాయకురాలు మంగ్లీ గంగమ్మ ఆలయంకు విచ్చేసి అమ్మవారి పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ ఛైర్మన్ గోపీయాదవ్, ఆలయ ఇఒ ఎం.మునికృష్ణ ,ఆలయ అర్చకులు అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

వార్త

ఎలా పొందాలో తెలుసుకుంటే,
అనంతమైన శక్తి మనిషికి
అందుబాటులో ఉంది.
-ఆడమ్స్ బెక్

# విస్తరిస్తున్న ఆర్థిక నేరాలు!


దొరతనంబు నందు, దొంగతనంబు నందు భాగ్యవంతునికి ఏదైనా బాధ లేదు అన్నారు పెద్దలు. ఏ సందర్భంలో, ఏ అనుభవంతో, ఎవరిని ఉద్దేశించి ఈ లోకోక్తి పుట్టిందో కానీ ప్రస్తుత పరిస్థితులను పరిశీలిస్తే వారు చెప్పింది నిజమేమోనని అనిపిస్తుంది. మన రాజ్యాంగ నిర్మాతలు ఇవేమీ దృష్టిలో పెట్టుకోకుండా కుల,మత, వర్గ బేధాలు లేకుండా అందరికి సమానంగా వర్తించే విధంగా శాసనాలతో రాజ్యాంగాన్ని రూపొందించారు. అవి నిష్పక్షపాతంగా అమలు చేస్తారని ఆశించారు. కానీ అమలు చేయాల్సిన కొందరు అధికారులు రాజకీయ ఒత్తిడిలకు లొంగో లేదా దక్షిణలకు ప్రలోభపడో చట్టాన్ని తమకు అనుకూలంగా మల్చుకుంటారని నాటి రాజ్యాంగనిర్మాతలు ఊహించలేకపోయారేమో. ఫలితంగా వందలాది కరుడు గట్టిన నేరస్తులు ప్రజలను దగా చేసి కోట్లాది రూపాయలు దోచుకుంటున్న వైట్‌కాలర్ నేరస్తులు తప్పించుకోగలుగుతున్నారు. సమర్థవంతంగా దర్యాప్తు చేసి, పటిష్టంగా రికార్డులు తయారు చేసి, అవసరమైన సాక్ష్యాలను కోర్టు ముందు ఉంచి నేరాన్ని రుజువు చేయడంలో విఫలమవుతున్నారు. కొన్నిసార్లు పరిస్థితుల ప్రభావం వల్ల దర్యాప్తు సక్రమంగా ముందుకు నడవకపోతే మరికొన్ని సందర్భాల్లో అధికారులే కేసులు వీగిపోయే విధంగా రికార్డులు తయారు చేస్తున్నారు. మరికొన్ని సందర్భాల్లో అధికారులు సకల అవస్థలుపడి కోర్టుల ముందు రుజువుకు సర్వం సిద్ధం చేసినప్పుడు పాలకపెద్దలే కొందరు ఏకంగా ఒక్క కలం పోటుతో కేసును ఉపసంహరిస్తున్నారు. అలాంటి ప్రభుత్వ చర్య సమర్థవంతంగా దర్యాప్తు చేసే అధికారుల్లో నిరాశా నిస్పృహలను పెంచుతుంది. దీనికితోడు ఆనాటి పరిస్థితు లకు అనుగుణంగా తయారు చేసిన సిఆర్‌పిసి, ఐపిసి నిబంధనలను కాలానుగుణంగా సవరించాలనే పోలీసు అధికారుల వాదన కూడా సమంజసమే. ఇప్పుడుతాజాగా కేంద్రప్రభుత్వం ఐపిసి, సిఆర్‌పిసిలో సమగ్ర మార్పులు, సవరణలకు నడుం కట్టింది. ఈ మేరకు పార్లమెంటులో చర్చకు ప్రవేశపెట్టేందుకు సంసిద్ధమైంది. చర్చోపచర్చలు జరిగిన తర్వాత అన్ని కోణాల్లో పరిశీలించిన పిదప వచ్చే సమావేశాల్లో మార్పులకు నాంది పలకవచ్చునని ఊహిస్తున్నారు. కానీ ఉన్న నిబంధనలను చట్టాలనుఏమేరకు నిష్పక్షపాతంగా అమలు చేస్తున్నారన్నదే ప్రశ్న. ధనిక,పేద తేడాలు లేకుండా ఎంతవరకు చిత్తశుద్ధితో వ్యవహరించగలుగుతున్నారన్నదే ముఖ్యం. ఏ అండలేని నిరుపేదలు పోలీసు స్టేషన్‌కు వస్తే ఎలా వ్యవహరిస్తున్నారో ప్రత్యేకంగా చర్చించాల్సిన పనిలేదు. ఇక దేశవ్యాప్తంగా అనేక బోగస్ ఫైనాన్స్ కంపెనీలు పెట్టి లక్షలాది మంది అమాయకుల కష్టార్జితాన్ని కోట్లల్లో కొల్లగొట్టి బోర్డులు తిప్పేస్తే జీవితకాలంపాటు సంపాదించుకున్న డబ్బు పోగొట్టుకొని న్యాయం చేసేవారు లేక బాధితుల వేదన అరణ్యరోదనగా మారి కొందరు ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలు కూడా ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లోనే గత పదేళ్లలో కనీసం పది వేనువేల కోట్లకుపైగా ఫైనాన్స్ కంపెనీలు, చిన్నచిన్న చిట్ ఫండ్ కంపెనీలు ప్రజలను మోసం చేసి దోచుకున్నట్లు అనధికార లెక్కలు చెబుతూనే ఉన్నాయి.ఇరవైఐదు లక్షల రూపాయలు మొదలుకొని రెండువందల యాభైకోట్లవరకు మోసం చేసిన ఫైనాన్స్ కంపెనీల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవడంలో పోలీసులు సమర్థవంతంగా వ్యవహరించలేకపోతున్నారు. ఇవేకాదు రకరకాల మోసాలు పెరిగిపోతున్నాయి. ఒకే ప్లాట్‌ను ఇద్దరి,ముగ్గురికి అమ్ముతూ కొన్నిసార్లు అయితే లేని ప్లాట్లను విక్రయించడం ఇలా ఇళ్లస్థలాల అమ్మకాల్లో ఘరానా మోసం చేసిన పెద్దలెందరో నిర్భయంగా తిరుగుతున్నారు. ఇక నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ లక్షలాది రూపాయలు వసూలు చేసుకుంటూ దగా చేస్తున్న దళారుల సంఖ్య అంతకంతకు పెరిగిపోతున్నది. ఏదోరకంగా డబ్బు సంపాదించగలిగితే తమను ఎవరూ ఏమీ చేయలేరనే భావన రోజురోజుకు విస్తరిస్తున్నది. అందుకే ఒకరిని చూసి ఒకరు పోటీపడి ప్రజలను మోసం చేసి కోటీశ్వర్లు అయిపోతున్నారు. ఈ విషయాల్లో బాధితులు కొందరు పోలీసు స్టేషన్‌కు వెళ్లితే న్యాయం సంగతి ఎలావున్నా అసలు కేసు నమోదు చేసుకోవడానికి కూడా కొందరు అధికారులు ఇష్టపడడం లేదు. మమ్మల్ని అడిగి ఇచ్చావా?లాభం వస్తే మావద్దకు వచ్చేవాడివా? అంటూ రకరకాల ప్రశ్నలవర్షం కురిపించి బాధితులు మళ్లీస్టేషన్‌కు రాకుండా చేసిపంపుతున్నారు. అంతేకాదు ఇది పూర్తిగా సివిల్ తగాదా అని జోక్యంచేసుకోవడానికి వీల్లేదని, కోర్టుకువెళ్లి కేసుపెట్టి వసూలు చేసుకోమని సలహాలు ఇస్తున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. కొన్ని సందర్భాల్లో రాజకీయ ఒత్తిడో లేక మరే రకమైన కారణా లతో కేసు నమోదు చేసి చర్యలు చేపడుతున్నారు. అయితే ఇలాంటి ఫిర్యాదులన్నీ నమోదు చేస్తే పోలీసులు వేరే పనిచేయలేరనే వాదన కూడా తోసిపుచ్చలేం.పెరిగిన నేరాలతోపాటు పోలీసులకు కూడా బాధ్యతలు పెరిగిపోయా యనడంలో సందేహం లేదు. ముఖ్యంగా వివిపి బందో బస్తులోనే ఎక్కువ సమయం గడపాల్సి వస్తున్నది.ఆయా ప్రాంతాల్లో దోపిడీలు జరుగుతున్నా, అరాచకశక్తులు విజృంభించడంతో శాంతిభద్రతలు క్షీణించినా పర్వాలేదు కానీ వివిపి పర్యటనలో ఏమాత్రం పొరపాటు జరిగినా తమ ఉద్యోగానికి ముప్పుతప్పదన్న భావనతోనేప్రజా సమస్యలను విస్మరించి నేతలసేవవైపు మొగ్గుచూపుతున్నారు. అందుకే సాధ్యమైనంతవరకు ఇలాంటి ఫిర్యాదు లన్నింటిని నమోదు చేసుకోవడానికి ఇష్టపడడం లేదు. ఫలితంగా నేరాలు పెరిగిపోతున్నాయి. అమాయకులు అన్నివిధాలుగా నష్టపోతున్నారు. ఇప్పటికైనా పాలకులు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధతీసుకొని ఈ మోసాలకు అడ్డుకట్టవేసేందుకు అవసరమైనా చర్యలు తీసుకోవాలి.

మనుషులకు వారి అవసరాలు గుర్తుంటాయేకాని, సామర్థ్యాలు గుర్తుండవు.



నెపోలియన్

ప్రతి మనిషీ కావలసినవాడే. కాకపోతే ఏ మనిషీ ఎక్కువగా కావలసినవాడు కాదు.



ఎమర్సన్

## ప్రజావాక్కు

### ఉపాధ్యాయులకు గుర్తింపు కార్డులేవి?

తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే అసలైన ఉపాధ్యాయు లకు బదులు నకిలీ ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని ప్రభుత్వ ఉపాధ్యాయులందరికీ గుర్తింపు కార్డులు ఇస్తామని విద్యాశాఖాధికారులు చెప్పిన విషయం ఇంకా వాస్తవ రూపం దాల్చటం లేదు. రెండేళ్ల క్రితమే ఉపాధ్యాయుల ఫొటో, ఇతర వివరాలు అన్నీ సేకరించి ఇంటర్నెట్‌లో నిక్షిప్తం చేసుకున్నారు. ఐడెంటిటీ కార్డులతయారీకి ఒప్పందం కుదుర్చుకుని ఒక ప్రైవేట్ సంస్థకు అప్పచెప్పమంటున్నారు.కాని విద్యాశాఖాధికారుల మాటలు నమ్మకం కలిగించేవిగా లేవు. ఇకనైనా రాష్ట్రంలోని నకిలీ ఉపాధ్యాయులను ఏరివేసే కార్యక్రమంలో భాగంగా అసలైన ఉపాధ్యాయులకుగుర్తింపు కార్డులువెంటనే జారీచేయాలి.

-జి.అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

### సబ్సిడీ తగ్గింపు

పోషక విలువలు గల ఎరువులపై ఇస్తున్న సబ్సిడీని తగ్గించాలని కేంద్రం నిర్ణయించడం రైతుల పాలిట అశనిపాతం. రుతుపవనాల రాక ఆలస్యమవుతుందన్న వార్తలు రైతుల్లో గుబులు పుట్టిస్తున్న తరుణంలో ఇటువంటి నిర్ణయం వెంటనే ఉపసంహరించుకోవాలి. ప్రభుత్వ నిర్ణయం వలన ఎరువుల ధరలు పెరుగుతాయి. రైతులు ప్రకృతి వైపరీత్యాల వల్ల విపరీతంగా నష్టపోతున్నారు. ముఖ్యంగా అకాల వర్షాలు, వర్షాభావ పరిస్థితులు వలన రైతులకు పెట్టుబడి వ్యయం కూడా లభించడం లేదు. ఎరువుల వాడకం అధికం కావడం వల్ల రైతుల పెట్టుబడి వ్యయం బాగా పెరిగిపోయింది. నీటి సౌకర్యాలు పెరిగినా ఆ మేరకు ఎరువులు, క్రిమిసంహారక మందుల వ్యయం తడిసి మోపెడు కావడం వల్ల రైతులకు వ్యవసాయం గిట్టుబాటుకావడం లేదు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### గుత్తేదారునిదే బాధ్యత?

పోలవరం ప్రాజెక్టునిర్మాణంలో జరిగినలోపాలకు, జాప్యానికి గుత్తేదారుడే బాధ్యుడు! రాష్ట్రానిదే బాధ్యత అని కేంద్రం స్పష్టం చేసిన నేపథ్యంలో రివర్స్ టెండర్ ద్వారా నిర్మాణ బాధ్యతలు తీసుకున్న గుత్తేదారు జరిగిన జాప్యానికి, నాణ్యతా ప్రమాణాలు పాటించనందువలన జరిగిన నష్టానికి పూర్తి బాధ్యత గుత్తేదారునిదే. రాష్ట్ర పాలకులు ఈ విషయంలో రాజీ పడకూడదు. పాలకుల తప్పుడు నిర్ణయాలకు, ప్రజలపై భారం పడకూడదు.

-జి. రామకృష్ణ, నల్గొండ జిల్లా

### విద్యాసంస్థల్లో కుల వివక్ష?

రాష్ట్రంలోని కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థల్లో కుల వివక్షత రోజు రోజుకు ఎక్కువ అవుతుంది. గత కొన్నిసంవత్సరాల క్రితం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కాలంలో జరిగినట్లుగా దళిల విద్యార్థులను క్లాస్‌రూమ్‌లలో వారు ప్రయాణించే స్కూల్ బస్సులలో నిలబెట్టి ప్రయాణించడం అది ఏమిటని ప్రశ్నిస్తే దళిత విద్యార్థులనుస్కూల్ బస్సు ఎక్కనీయకపోవడం జరుగుతుంది. పాఠశాలలో మంచినీళ్లు ఇవ్వడం లేదు. హామీ పత్రం ఇచ్చే విధంగా తెలంగాణ రాష్ట్రవిద్యాశాఖ కృషిచేయాలి. కుల వివక్షత చూపిన యజమానికి ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టంకింద కేసు నమోదు చేయాలని ఎస్సీ,ఎస్టీ పేరెంట్స్ విద్యాశాఖకువిపన్నం చేస్తున్నది.

-రాపాక వీరందర్, జనగాం

### ధరలను అదుపులో ఉంచాలి

దేశంలో ఆర్థికపరిస్థితి బాగుపడాలంటే రూపాయి విలువ సరైన స్థితిలో నిలబడాలి. అలా జరగాలంటే ఆహారధాన్యాల ఉత్పత్తి ఎక్కువగా జరిగి, స్థిరమైన తక్కువ ధరలలో ఉంచాలి. ధర తక్కువైనప్పటికీ రూపాయి విలువ నిలకడగా ఉంటే, ప్రజల ఆర్థిక వ్యవస్థగాని, ప్రభుత్వ ఆర్థిక స్థితిగాని దెబ్బతినదు. అలా కాకుండా నిత్యావసర వస్తువులధరలు రోజురోజుకీ పెరిగిపోతుంటే రైతులకు గాని,వ్యాపారస్తులకు గాని, ఉద్యోగులకు కాని ఎంత రాబడి ఉన్నా, సుఖజీవితం ఉండదు. అంచేత ధరలను అదుపులో పెట్టడం చాలా అవసరం. అయితే ధరలను అదుపు పెట్టే చర్యలు దేశమంతటా ఒకేలా అమలు జరగాలి. రైతుల పెట్టుబడికీ, కృషికి తగిన ఫలితం చేకూరేలా ప్రభుత్వం ధరలను నిర్ణయించాలి. అప్పుడే నిత్యావసర వస్తువుల ధరలు అదుపులో ఉంటాయి.

-కె.నాగేంద్ర, హైదరాబాద్

### పోలీసు వ్యవస్థ తీరు మారాలి!

గతనాలుగు సంవత్సరాలుగా రాష్ట్రంలో పోలీసుల అక్రమాలు, దుర్వినియోగం, మోసాలు, న్యాయస్థానం ఆదేశాలు బేఖాతరు చేయడం పెరిగిపోతున్నాయి. తాజాగా విశాఖలో ఓ పోలీసు అధికారిణి నోట్ల మార్పిడి మోసం కేసుల్లో పట్టుబడడం వాస్తవ పరిస్థితికి అద్దంపడుతున్నది. రాజకీయనాయకుల పైరవీలతో ఈ అక్రమాలకు అంతులేకుండాపోతున్నది. ఏ అధికారి కూడా నిజాయితీగా విధులు నిర్వహించే పరిస్థితి లేదు. గంజాయి అక్రమ రవాణాలో భూ కుంభకోణాల్లో హత్యల్లో అత్యాచారాల్లో పోలీసుల పాత్ర శృతి మించిపోయింది. ఈ దుస్థితికి పాలకులే బాధ్యత వహించాలి.

-కె. కోటేశ్వరరావు, విశాఖపట్నం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఎన్నాళ్లీ చిలుక జోస్యం?

**అమెరికా లాంటి దేశాలు ఉపయోగిస్తున్న నేషనల్ సెంటర్స్ ఫర్ ప్రిడక్షన్ కొంతమేరకైనా వాస్తవాలకు దగ్గరగా ఉండే సమాచారాన్ని అందిస్తున్నది. త్రిడి మోడల్‌గా ఉన్న ఎన్‌సిఇపి చాలా క్లిష్టమైన వాతావరణం, సముద్రాల్లో వచ్చే మార్పును నిశితంగా పరిశీలించి పసిగట్టగలుగుతుంది. అలాంటి అభివృద్ధిచెందిన సాంకేతిక పరికరాలు, పరిజ్ఞానంతో ఎప్పటికప్పుడు కచ్చితమైన సమాచారాన్ని అందిస్తూ ప్రజావిశ్వాసాన్ని పెంచుకుంటూ ఆయా దేశాలు పురోగమిస్తుంటే మనదేశంలో కాలం చెల్లిన పరికరాలతో కాలం గడుపుతున్నారు. ఎవరెన్ని చెప్పినా రైతుల్లో మాత్రం వాతావరణ శాస్త్రజ్ఞుల మాటలపై రానురాను నమ్మకాలు సన్నగిల్లుతున్నాయి.**

దామెర్ల సాయిబాబ

విశ్వాసం వ్యక్తికి అద్భుతమైన ఉత్తేజాన్ని ఇస్తుంది. కార్యోన్ముఖున్ని చేస్తుంది. ఎన్ని అడ్డంకులు వచ్చినా ఎదుర్కొంటాడు. అదే వ్యక్తికి విశ్వాసం సన్నగిల్లితే ఏ చిన్న ఎదురుదెబ్బ తగిలినా తట్టుకోలేడు. తనకుతాను సమిధైపోతాడు. అందుకే విశ్వాసం అన్నది మానవ జీవన పోరాటంలో ఎంతో ముఖ్యమైంది. ఆ విశ్వాసం దెబ్బతినే దేశంలో లక్షలాది మంది రైతులు తమను ఆదుకునేవారు ఎవరూ లేరనే నిరాశానిస్పృహలతో తమలో తాము కృంగికృశించిపోతున్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టినా, మరెన్నో కార్యక్రమాలు చేపట్టినా రైతులు అంతగా విశ్వసించలేకపోతున్నారు. యేడాదియేడాదికి వ్యవసాయరంగం అంతకంతకు నష్టాల ఊబిలో దిగబడిపోతున్నది. ఐదేళ్లలో వ్యవసాయ ఆదాయం రెట్టింపు చేస్తామని కేంద్రపెద్దలు చెప్పిన మాటలు నీటి మూటలుగానే మిగిలిపోయాయి. రెట్టింపు సంగతి దేవుడెరుగు పెరిగిన పెట్టుబడులతో నష్టాలు మూడింతలుగా పెరిగిపోయాయి.అసలు వ్యవసాయమే గిట్టుబాటు కాకుండాపోతున్నది. ఇందుకు తోటి మనుషులు చేస్తున్న మాయాజాలం ఒక ఎత్తుఅయితే ప్రకృతి అన్నదాతపై పగబట్టి వ్యవహరిస్తున్నదేమోననిపిస్తున్నది. భారతదేశంలో రైతులు అధికశాతం వర్షాధారంపైనే ఆధారపడి సాగు చేస్తున్న విషయం తెలియందికాదు. అయితే ఈ వర్షాలు ఎప్పుడు వస్తాయో, ఏ మేరకు ఎక్కడ కురుస్తాయో అంచనాలు వేసి రైతులకు సరైన సమాచారం అందించడంలో అధికారయంత్రాంగం విఫలమవుతున్నది. కోట్లాది రైతుకుటుంబాల జీవనోపాధికి సంబంధించిన సమాచారం అందించాల్సిన వాతావరణ పరిశోధన విభాగం సమర్థవంతంగా వ్యవహరించలేకపోతున్నదనే విమర్శలు ఏనాటి నుంచో ఎదుర్కొంటున్నది. అయితే కోట్లాది మంది రైతులను తప్పుతోవ పట్టించడానికే కావాలని తప్పుడు సమాచారం ఇస్తున్నారని చెప్పడం లేదు. కారణాలు ఏమైనా, కారకులు ఎవరైనా రైతులకు మాత్రం సరైన సమాచారం ఇవ్వడంలో విఫలమవుతున్నారనే మాట వాస్తవం. ప్రజల్లో వాతావరణ శాఖ అంచనాల పట్ల రానురాను నమ్మకం సన్నగిల్లుతున్నది. ఎంతో మంది అనుభవజ్ఞులైన నిపుణులు, సాంకేతిక పరిజ్ఞానం ఉందని చెప్పుకుంటూ ఎందుకు సరైన సమాచారం ఇవ్వలేకపోతున్నారనేది సామాన్యులను వేధిస్తున్న ప్రశ్న. రుతుపవనాల గమనం వర్షపాత విషయంలో భారత వాతావరణశాఖ కచ్చితమైన అంచనాలు వేయలేకపోతున్నది. కేంద్ర మంత్రులు కూడా సాక్ష్యాత్తు పార్లమెంటులోనే ఈ విషయాన్ని అంగీకరించారు. వారు చెప్పే మాటలకు వేసే అంచనాలకు, జరుగుతున్న దానికి పొంతనలేకుండాపోతున్నది. ఈ యేడాది తీసుకున్నా తెలుగు రాష్ట్రాల్లో సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురుస్తాయని సెలవిచ్చారు. కానీ వారి అంచనాలు కొంతవరకు నిజమని భావించినా కురిస్తే కుంభవృష్టి లేకుంటే అనావృష్టిగా అన్నట్లుగా ఉంది. తెలుగు రాష్ట్రాల్లోనే కొన్ని ప్రాంతాల్లో రాష్ట్ర చరిత్రలో లేనివిధంగా ఒక్కసారిగా అంచనాలకు మించి కుంభవృష్టి కురవడం, వరదలు పెరగడంతో ఆయా ప్రాంతాల్లోని ప్రజలు అతలాకుతలం అయ్యారు. భారీగా నష్టం జరిగింది. ఆ తర్వాత వాతావరణశాఖ మరో మూడు రోజులు వర్షాలని ఎప్పటికప్పుడు చెబుతున్నా గత రెండుమూడు వారాలుగా వర్షాల జాడ లేకపోయింది. తలతాకట్టుపెట్టి అప్పులు తెచ్చి లక్షలాది ఎకరాల్లో విత్తిన విత్తనాలు మాడుముఖం పట్టాయి. మబ్బులు చూసి ముంతలో నీరు పారబోసుకున్నట్లు అయిందని రైతులు వాపోతున్నారు. కొన్ని ప్రాంతాల్లో వరుణదేవుడికోసం పూజలు, పునస్కారాలు, జపాలు కూడా చేస్తున్నారు. వందలాది కోట్లు వెచ్చించి నిర్వహిస్తున్న వాతావరణ పరిశీలన కేంద్రాలు ఎందుకు సరైన సమాచారాన్ని ఇవ్వలేకపోతున్నాయి? రకరకాల లెక్కలు చెబుతున్నారు. ముప్పైఏళ్లను ఒక శకంగా అంచనా కడతారు. 1901 నుంచి తీసుకుంటే 1930 ఒక శకం. 1930 నుంచి 1960 వరకు మరొక శకం. 1960 నుంచి 1990 వరకు మరొక శకం.1990 నుంచి 2020వరకు ఇంకొక శకం. 2020-2050 వరకు మరొక శకంగా అభివర్ణిస్తారు. రెండు శకాల్లో వర్షాలు బాగాపడ్డాయి. మూడో శకంలో తిరిగి వర్షాభావం ఏర్పడిందని, నాలుగో శకంలో వర్షాలు కురిశాయి. ఐదో శకంలో

## ఒక్క మాట

వర్షాభావం ఉండవచ్చునని దీనికి శాస్త్రీయ కారణాలు కూడాఉన్నాయని అంటున్నారు.సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందామని చెప్పుకుంటున్న దశలో వర్షాలుసృష్టించి కురిపించలేకపోతే పోయారు. కానీ ఎప్పుడు వస్తాయో అంచనా వేయలేని పరిస్థితులు ఉన్నట్లు ఎన్నోసార్లు రుజువైంది. గత ఇరవై ఏళ్లలో వాతావరణ శాఖ వర్షపాత అంచనాలను పరిగణనలోకి తీసుకుంటే సగం శాతం కూడా సరైన సమాచారం ఇవ్వలేకపోయింది. అంచనాలు తప్పుతున్నాయనే విషయం కాదనలేం. ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం మూడురకాల వాతావరణ పద్ధతులను అనుసరిస్తున్నారు. సంగ్రహా, సంఖ్యాత్మక, గణక విధానాల్లో జోస్యాలు చెబుతున్నారు. సంగ్రహా విధానం 1950 నాటిది.వాతావరణ కేంద్రాల నుంచి పాత రికార్డులను సేకరించి, విశ్లేషణ సేకరించి క్రోడీకరించి వాతావరణాన్ని అంచనా వేసే పద్ధతిఇది. గణితశాస్త్ర ఆధారంగా ప్రస్తుత వాతావరణాన్ని బట్టి భవిష్యత్ వాతావరణాన్ని అంచనా వేసేది సంఖ్యాత్మక పద్ధతి. దీనిని 1940 నుండి అనుసరిస్తున్నారు. అయితే ఈ విధానాన్ని అనుసరించడానికి ఎన్నో ఇబ్బందులున్నాయి. ఏ చిన్న పొరపాటు జరిగినా ఫలితాలు పూర్తిగా తారుమారవుతాయి. గణాంక పద్ధతులను సంఖ్యాత్మక పద్ధతితో అనుసంధానించి ఉపయోగించడం ద్వారా దీర్ఘకాలిక వాతావరణ పరిస్థితులను అంచనా వేయడంలో మంచి ఫలితాలు వస్తాయనేది నిపుణుల వాదన. ఈ పద్ధతిని అనుసరించి అభివృద్ధి చెందిన సాంకేతిక పరికరాలతో అమెరికా లాంటి దేశాలు చాలావరకు కచ్చితమైన అంచనాలు అందించడంలో ముందుకు తీసుకువెళ్తుంటే భారత్ మాత్రం కాలంచెల్లిన పరికరాలతో రైతులకు సరైన సమాచారం అందించడంలో విఫలమవుతున్నదనే విమర్శను కొట్టివేయలేం.ఆ దేశాలు వాస్తవానికి అత్యంత చేరువుగా వాతావరణాన్ని అంచనా వేయగలుగుతున్నాయి. ప్రపంచ ప్రఖ్యాతగాంచిన వింబుల్డన్ టెన్నీస్ క్రీడల గురించి అక్కడ వర్షాలు ఎప్పుడు కురుస్తాయో ఎంతో ముందుగా అంతో ఇంతో కచ్చితమైన వివరాలు ఇవ్వగలుగుతున్నారు.భారతదేశంలో మాత్రంఎందుకు ఈ అధ్వాన్న పరిస్థితి దాపురిస్తుందో సామాన్యులకు అర్థంకాదు. భారత వాతావరణ పరిశోధనకు సుదీర్ఘమైన చరిత్ర ఉంది. కోల్‌కత్తా నగరాన్ని వరదలు ముంచెత్తి తీవ్రనష్టం కలగడంతో ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం ఆందోళన చెందింది. అల్పపీడనాలు,వాయుగుండాలు, తుఫాన్లు ఎండలు, రుతుపవనాలు, వర్షపాతాలువంటి సమాచారాన్ని ముందుగా సేకరించి ఇటు ప్రభుత్వాన్ని, అటు ప్రజలను హెచ్చరించడానికి 1875లో కోల్‌కతా కేంద్రంగా వాతావరణ పరిశీలన కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఆ తర్వాత అంచలంచెలుగా అభివృద్ధిచెంది దేశవ్యాప్తంగా శాఖోపశాఖలుగా విస్తరించింది. ఇందుకోసం వేలాది కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నారు.అయితే అందుకు కావాల్సిన, అవసరమైన అభివృద్ధిచెందిన సాంకేతిక పరిజ్ఞానం, పరికరాలు సమకూర్చడంలో పాలకులు శ్రద్ధ చూపడం లేదు.మనం ఉపయోగిస్తున్న రిగ్రేషన్ మోడల్ కొన్ని పరిమితుల్లో పనిచేస్తుందని దీర్ఘకాల అంచనాలకు కొంతమేరకు ఉపయోగపడినా స్వల్పకాలిక అంచనాలకు ఉపయోగపడదని నిపుణుల అభిప్రాయం. రిగ్రేషన్ మోడల్‌తోపాటు ఆర్టిఫిషియల్, న్యూరల్ నెట్‌వర్క్ వంటి పద్ధతులు ఉపయోగిస్తున్నా అంత కచ్చితమైన ఫలితాలు ఇవ్వడం లేదు. అమెరికాలాంటి దేశాలు ఉపయోగిస్తున్న నేషనల్ సెంటర్స్ ఫర్ ప్రిడక్షన్ కొంతమేరకైనా వాస్తవాలకు దగ్గరగా ఉండే సమాచారాన్ని అందిస్తున్నది. త్రిడిమోడల్‌గా ఉన్న ఎన్‌సిఇపి చాలా క్లిష్టమైన వాతావరణం, సముద్రాల్లో వచ్చే మార్పును నిశితంగా పరిశీలించి పసిగట్టగలుగుతుంది. అలాంటి అభివృద్ధిచెందిన సాంకేతిక పరికరాలు, పరిజ్ఞానంతో ఎప్పటికప్పుడు కచ్చితమైన సమాచారాన్ని అందిస్తూ ప్రజావిశ్వాసాన్ని పెంచుకుంటూ ఆయా దేశాలు పురోగమిస్తుంటే మనదేశంలో కాలం చెల్లిన పరికరాలతో కాలం గడుపుతున్నారు. ఎవరెన్ని చెప్పినా రైతుల్లో మాత్రం వాతావరణ శాస్త్రజ్ఞుల మాటలపై రాను రాను నమ్మకాలు సన్నగిల్లుతున్నాయి. ఏదో కాకిలెక్కలు చెబుతున్నారనే అపవాదు మూటకట్టుకుంటున్నారు. చివరకు సినిమాల్లో వాతావరణ పరిశోధన కేంద్రాలపై జోకులు వేసే పరిస్థితి దాపురించింది. వ్యవసాయానికి మూలాధారమైన ఈ వాతావరణ పరి శోధన, పరిశీలనపై ఇప్పటికైనా పాలకులు దృష్టిపెట్టాలి. రుతు పవనాల గమనాన్ని వర్షపాతాలను కచ్చితంగా అంచనా వేయగల సాంకేతిక పరిజ్ఞానాన్ని, పరికరాలను శాస్త్రజ్ఞులకు అందుబాటులోకి రావాలి. కాకిలెక్కలతో రైతుల జీవితాలతో ఆడుకోవడం ఏరకంగా సమంజసంకాదు. ●

# చదువు విద్యార్థుల్లో వివేకాన్ని పెంపొందించాలి

గడీల సుధాకర్‌రెడ్డి

ప్రపంచీకరణ, సరళీకరణ, ప్రైవేటీకరణ సంస్కరణలు తెచ్చిన అత్యంత దుర్మార్గం విద్యతోపాటు అనేక సేవా రంగాలను ప్రైవేటీకరించడం ధనార్జనకు విచ్చలవిడిగా సరళీకరించడం వ్యాపారీకరించడం మానవ జాతి మస్తిష్కాలను మొత్తం 'ధనమేరా జీవితం' అనే విధంగా ఉసిగొల్పింది. స్వేచ్ఛగా ఆనందంగా హాయిగా అభ్యసించాల్సిన విద్యను నిర్బంధ ఒత్తిడి విధానంగా కుక్కడం కక్కడంగా మార్చడం వల్ల పాఠశాల స్థాయి నుండి విశ్వవిద్యాలయ స్థాయి వరకు విద్యార్థులు అనేక మంది ఆత్మహత్యలకు బలవన్మరణాలకు గురి కావడం నిత్యకృత్యంగా మారింది. పేద మధ్యతరగతి విద్యార్థులే కాదు ఉన్నత వర్గాల విద్యార్థులు ఒత్తిడి చదువుల సుడిగుండానికి సమిధలై పోతున్నారు. అయినా విద్యావ్యాపారస్తుల మనసు మారడం లేదు. ప్రభుత్వాల తీరు అంతకంటే మారడం లేదు. విద్యావ్యాపార సంస్థలు గల్లీ నుండి ఢిల్లీ వరకు చెలరేగిపోతూనేఉన్న అత్యంత దయనీయ విషాద పరిస్థితి దేశవ్యాప్తంగా నెలకొంది. విద్య విద్యార్థుల జీవితంలో ఏ రంగంలో అయినా రాణించగలం అనే ఆత్మస్థైర్యం, వివేకం కల్పించకుండా విద్య కేవలం ఉద్యోగం ఉపాధి కొరకే అన్న విష గుళికలు తల్లిదండ్రులు విద్యార్థుల శరీరంలోని అణువణువునా జీర్ణించుకపోయి, వందల ఉద్యోగాల కొరకు లక్షల మంది పోటీపడడం, పోటీలో నెగ్గని సున్నిత మనస్కులు బలవన్మరణాలకు ఆత్మహత్యలకు గురవుతున్నారు. పరోక్షంగా ఇవి వ్యాపార విద్య సృష్టించిన ప్రభుత్వాల విద్యావ్యాపారుల హత్యలే అని గమనించాలి. తల్లిదండ్రుల తీరు మారాలి. తమ పిల్లలపై ర్యాంక్‌ల ఒత్తిడి నుంచి పూర్తిగా దూరం చేస్తూ, విద్య మొత్తానికి మొత్తం ప్రభుత్వ రంగంలోనే పాఠశాల స్థాయి నుండి కళాశాల స్థాయి వరకు ఉండేలా ప్రభుత్వాలపై ఒత్తిడి తేవాలి. కామన్ స్కూల్ విధానం కొరకు గ్రామస్థాయి నుండి పట్టణ నగర స్థాయిలో దేశవ్యాప్త ఉద్యమం చేపట్టాల్సిన అవసరం మెండుగా ఉంది. వ్యవసాయ రంగం బలోపేతం అయితేనే అందరికీ ఉపాధిహామీ లభించినట్లు అవుతుంది. తద్వారా దేశ ప్రజలందరికీ మంచి ఆహారం



అవసరం కావున సేంద్రీయ వ్యవసాయంపై దృష్టి పెట్టడం ప్రథమకర్తవ్యంగా తల్లిదండ్రులు స్వీకరించాలి. ఎన్ని చదువులు చదివినా పొట్టకూటికోసం అనేది నగ్నసత్యం. అసమంజస చదువులు చదవడం కంటే చదవకపోవడమే మేలు. విద్యపరమార్థం మనిషిని మనిషిగా తయారు చేయడం, తద్వారా జాతి బలోపేతం అనే భావనను విద్యావ్యాపారం పూర్తిగా పక్కతోవ పట్టించినది. ధనమేరా జీవిత సర్వస్వం అనే అసంబద్ధమైన మూర్ఖ భావన ప్రజల మస్తిష్కంలో పేరుకుపోవడం శోచనీయం. విద్య అంటే యువతను జీవితాంతం జ్ఞాన సంపాదనకు సమాయత్తం చేయడం. ఎలా నేర్చుకోవాలో తెలుపడం. పిల్లల్లో నిగూఢంగా ఉన్న శక్తియుక్తులను బహిర్గతపర్చడం, జీవితానాందానికి సోపానమని, తల్లిగర్భం నుంచి సమాధి వరకు నేర్చుకునే ప్రక్రియ అని, సమాజ వ్యవస్థను సవ్యదిశగా సమూలంగా మార్చే ప్రక్రియ అని ప్రతి విషయాన్ని ప్రశ్నించే గుణాన్ని పెంపొందించడానికని, నూతన ప్రపంచానికి తాళం చెవి లాంటిదని, ప్రకృతి సిద్ధమైన జీవనం గడపడానికి ఉపకరించే మౌలిక అంశాలతో కూడుకున్నది. ఇంకెన్నో ఉదాత్త భావనల మిళితం సమ్మేళనమే విద్య. సారాంశంగా చెప్పాలంటే విద్య మానవ సమాజాలను ఉన్నత స్థాయి నుండి ఉన్నతీకరిస్తూ పరిమళ భరితమైన జీవితాలకు తోడ్పడేది. సకలశాస్త్రాల సారం విశ్వమానవ కళ్యాణానికే అనే నగ్న సత్యాన్ని ఆకళింపు చేసుకోవడానికే. హింస దౌర్జన్యాలు దుర్మార్గాలు అరాచకాలు అవినీతి లేని సమాజాల ద్వారా ఇతర ప్రాణుల కంటే మెరుగ్గా బతకడానికే, జీవించడానికే అనే విషయాన్ని మానవ మస్తిష్కంలో జొప్పించడం విద్య విస్తృత కర్తవ్యం. అసలైన విద్య పనిమీద అభిమానం, తోటి వాళ్లను ప్రేమించడం, ప్రతి వాళ్లను బాధ్యతను నిర్వర్తించేలా ప్రోత్సహిస్తుంది. ప్రతి మనిషి నిజాయితీతో వ్యవహరించడానికి విద్య ప్రేరణనివ్వాలి. మనిషిని స్వార్థరహితునిగా మార్చడానికే విద్య ఉపకరించాలి. మానవ సంబంధాలలో ముఖ్యమైన స్వతంత్ర్యం, గౌరవం, నిజాయితీ లక్షణాలను పెంపొందించేదే అసలు సిసలైన విద్య. ఆధునిక పరిపాలకులకు ఆధునిక తాత్విక చింతనలోని పాత పద్ధతిని అనుసరిస్తున్నారు. ఇతరుల కంటే నీతివంతుల మనిపించుకునే అన్వేషణతో స్వార్థపరులవుతున్నారు. ఇది విద్యాలక్ష్యానికి బద్ధ విరుద్ధం. ●

# ఆసియాపై అమెరికా దృష్టి పెడుతుందా?

బి. లలితానంద ప్రసాద్

ఒక దేశ విదేశీ వాణిజ్య విధానానికి అనుగుణంగానే వారి వాణిజ్య ఆర్థిక సంబంధాలు ఇతర దేశాలతో నెలకొంటాయి. అది వారి విదేశీవాణిజ్య మిగులు లేక తగులుకు కారకాలు అవుతాయి. అవి జిడిపిపై ప్రత్యక్ష ప్రభావం చూపుతాయి. ఆయా దేశాల పౌరుల వినిమయంపైన అంశాలతో ముడిపడి ఉంటున్నాయి. సైద్ధాంతిక విబేధాలు ఎప్పటి నుంచో ఉన్నప్పటికీ ఈ రీత్యా సంపన్న రాజ్యాలైన అమెరికా, చైనాలు రెండు ఎప్పటికప్పుడు వ్యూహాలకు పదును పెడుతుంటాయి. భాగస్వాముల పేరు చెప్పి పబ్బం గడుపుతూనే ఉంటాయి.వీటి వలయాల్లో బందీలుకాకుండా బడుగు దేశాలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండి తమను తాము రక్షించుకోవడానికి తగు జాగ్రత్తలు తీసుకుంటూ ఉండాలి.అమెరికా దేశపు చైనాలో పెట్టుబడుల నిషేధంపై కొత్తగా ఇచ్చిన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ను కొందరి సునిశిత వ్యాఖ్యఇది. సాధారణంగా అమెరికాలో ప్రభుత్వాలు వ్యాపారస్తులు ఏమి చేయాలో, ఏమి చేయకూడదు నిర్దేశించరు. దీనికి కొన్ని మినహాయింపులు ఉంటాయి. అవి గ్రీన్ ఎనర్జీకి ఇచ్చే రాయితీలు. కొన్నింటికి ఆంక్షలు లాంటివి. ఈ చర్య తప్పనిసరిగా ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలకు కారణమవుతుంది. అయినా బిడెన్ అన్నీ తెలిసి ఈమార్గాన్ని ఎంచుకున్నారు. ఈ ఆర్డర్స్ ద్వారా అమెరికా చైనాలో పెట్టుబడులపై అడ్వాన్స్, సెమికండక్టర్స్, క్వాంటం కంప్యూటర్స్ లాంటి వాటికి కావలసిన పెట్టుబడుల మీద ఆంక్షలతోపాటు కృత్రిమ మేధ, ఇతర సెమీ కండక్టర్లను చేర్చింది. బైడెన్‌ప్రభుత్వ లక్ష్యం ఉభయ దేశాల ఆర్థికసంబంధాలు విచ్ఛిన్నంకాదు. వారి దేశ భద్రతకు సంబంధించిన కీలకరంగాలని రక్షించుకోవడం అసలు లక్ష్యం. అయితే శ్వేత సౌధం విధానప్రక్రియలో ముఖ్యులు దీన్ని, వాస్తవాలను ప్రతిబింబించడం లేదు.పైగా ఉపయోగకరం కాదనిభావించడం గమనార్హం. కాలచక్రాన్ని వెనక్కి తిప్పలేం. అక్కడ చైనాలో వాటిని తమ దేశంలో ఉత్పత్తి చేయలేం అంటున్నారు. ఈ తాజా ప్రభుత్వ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్స్‌లో ఏముంది అనే దానికన్నా ఏమీ లేదన్నదే ప్రధానం. అసలు సమస్య బైడెన్ను వైట్‌హౌస్ ధోరణి పరస్పర సంబంధం బీజింగ్‌పై కేంద్రీకృతమైంది. అంతకన్నా ఎక్కువ కాకుండా కనీసం సమానమైంది మరొకటి. అదే చైనా మినహా ఇతర ఆసియా దేశాలతో సంబంధాలు మెరుగుదల మౌలికమైనదిగా కొందరు భావిస్తున్నారు. అమెరికా సెక్యూరిటీ, ఆర్థికం కూడా దీనిపై ఆధారపడి ఉన్నాయి. దీని అర్థం ఇప్పటికే దీర్ఘకాల బలమైన సంబంధాలు గల జపాన్,దక్షిణకొరియాలతో బంధం పెంచుకోవడం ఒక్కటే కాదు. అదే విధంగా ఆగ్నేయాసియాలో కూడా ఉండాలి. ఇందుకు స్పష్టమైన రీతిలో చేయాల్సింది ఒక ఆసియా వాణిజ్య ఒప్పందం. గతంలో బైడెన్ ప్రభుత్వం ఇండోపసిఫిక్ ఎకనామిక్ ఫ్రేమ్ వర్క్ ఫర్ ప్రాస్పెరటి పేరుతో 13 దేశాలతో అట్టహాసంగా ప్రారంభమైన ఒప్పందంపై చేసిన సంతకం, ప్రకటనలు అనంతరం ఇంతవరకు ఎలాంటి ముందడుగు లేదు. పైగా ఇది పలువిధాల అందునా సుంకాల తగ్గింపులలో, మార్కెట్ విస్తరణ అవకాశాలను అందిపుచ్చుకోవడంలో బహురూపాల విమర్శల పాలయింది. ఇదేరీతిలో బైడెన్ వైఖరి కొనసాగితే అది చైనా ప్రభావం ఈ ప్రాంతంలో పెరుగుదలకు ఉపకరిస్తుంది. అవును చరిత్ర అదే తెలుపుతుంది. గతంలో ఒబామా 12 దేశాల ట్రాన్స్‌పసిఫిక్ పార్టనర్షిప్, అతిపెద్ద స్వేచ్ఛ వాణిజ్య భాగస్వామ్యం సత్ఫలితాలు సాధించడంలో అంతిమంగా విఫలమయ్యారు. ఇక ట్రంప్ అయితే తన అధికార ఆసనంలో మూడో రోజే దీని నుండి వైదొలిగారు. అంతమాత్రాన ఇది అసాధ్యమేమీకాదు. పైగా మరింత తక్కువ స్థాయిలో అన్వేషణ అన్నివిధాల శ్రేయస్కరం. దీనిలో అత్యంత నిశితంగా గమనించాల్సింది, ఎదుర్కోవల్సినది కార్మిక ప్రయోజనాలు,వాతావరణ రక్షణ నియంత్రణలకు సంబంధించినవి. అమెరికా వాణిజ్య ప్రతినిధి కత్రినాతాయ్ వీటిలో నిపుణులు. సుంకాల తగ్గింపు రక్షితమార్గాల పటిష్టత కొరకు, వీటికి సంబంధించిన చక్కటి నమూనా అమెరికా, మెక్సికో, కెనడాలతో ఒప్పందం. మూడు సంవత్సరాలుగా అమలులో ఉంది. సాంకేతికంగా మెరుగుపరుచుకుంటూనే శ్రామికశక్తితో స్నేహంగా వాణిజ్య ఒప్పందాలు చేసుకోవచ్చని నిరూపించింది. మెక్సికో ఇప్పుడు అమెరికాకి అతిపెద్ద వాణిజ్య భాగస్వామి. ఈ దిశగా థాయిలాండ్ వియత్నాం లాంటివి త్వరితంగా అడుగులు వేస్తున్నాయి. కానీ ఈ దేశాలకు చైనాతోనూ బలమైన సంబంధాలున్నాయి. ఇప్పటికే కొన్ని చైనా ఉత్పత్తులు సోలార్ ప్యానల్స్ లాంటివి ఈ దేశాల ద్వారా అమెరికాకి చేరుతున్నాయి.దీనిని నిరోధించాలన్నా,ఆయా దేశాల్లో చైనా ఆధిక్యత తగ్గించాలన్నా అమెరికా విస్తృత వాణిజ్య ఒప్పందాలు ఆగ్నేయాసియా దేశాలతో ఏర్పర్చుకోవాలి. తద్వారా ఆయా దేశాలలో తయారీ రంగం అన్నివిధాల వృద్ధిచెంది వారి దేశీయ అవసరాలతోపాటు ప్రపంచ అవసరాలు తీరుస్తుంది.పెద్దపెద్ద వాణిజ్య ఒప్పందాలన్నీ దీర్ఘకాల పరస్పర అనుసంధానానికి, అనుబంధానికి సూచికలు. అవి ఏదో ఒక అధ్యక్షుని లేక ప్రధాని కాలానికి పరిమితం కాదు. బిడెన్ ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని అన్ని విధాల ఆసియాను అభివృద్ధిపరచడంలోనే దేశీయంగాను అభివృద్ధిని, భద్రతను తనదేశానికి అందివ్వగలరు. చరిత్రలో సుస్థిరస్థానం పొందగలరు. అందుకు వ్యవధి తక్కువ అనేది మరువరాదు. ఈ దిశగా ఎంతవేగంగా అడుగులు వేయగలిగితే అంత మంచిది. అది రాబోవు ఎన్నికల భవితకు ప్రాతిపదిక అవుతుంది.సంపన్న దేశాలతోపాటు ఏ రెండు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందాలైనా లేక ప్రాంతీయ,భౌగోళిక,రాజకీయ ఒప్పందాలైనా ఆయాపరస్పర దేశాల ప్రజల మధ్య సుహృద్భావసంబంధాల నెలకొల్పేలా ఉండాలి. ●

# జి20 సదస్సు కోసం ఢిల్లీలో ట్రాఫిక్ ఆంక్షలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** భారత్‌లో వచ్చేనెలలో జరిగే జి20 శిఖరాగ్రసదస్సు కోసం ఇప్పటికే విస్తృత ఏర్పాట్లుజరుగుతున్నాయి. ఇందుకు సంబంధించి ఢిల్లీపోలీస్ యంత్రాంగం కూడా సమగ్ర ప్రణాళికను విడుదలచేసింది. వచ్చేనెల ఎనిమిదవ తేదీనుంచి పదోతేదీవరకూ జరిగే సదస్సుకోసం ప్రత్యేకట్రాఫిక్ మార్గాలు ఏర్పాటుచేసినట్లు ట్రాఫిక్ స్పెషల్ సిపి ఎస్ఎస్‌యాదవ్ వెల్లడించారు. న్యూఢిల్లీప్రాంతంలో పూర్తి ఆంక్షలుఉంటాయని అన్నారు. సదస్సుకు కొత్తగా నిర్మించిన భారత్ మండపం కన్వెన్షన్ సెంటర్లో నిర్వహిస్తారు. ఢిల్లీలోని ప్రగతిమైదాన్‌లోనిర్మించిన ఈ కన్వెన్షన్ సెంటర్‌లోనే భారత్ అధ్యక్షతన జి20 సదస్సు జరుగుతుంది. వచ్చేనెల ఏడవ తేదీనుంచి పదవ తేదీ వరకు సదస్సు ముగిసేంతవరకూ ఈ ఆంక్షలు ఉంటాయని ఎస్ఎస్ యాదవ్ తెలిపారు. ఢిల్లీ ప్రాంతంలోనివసించేవారు మాత్రం స్వేచ్ఛగా తిరగవచ్చు. ఇతర జిల్లాలనుంచిఢిల్లీకి వచ్చే వారు, లేదా పర్యాటకులు ఆప్రాంతానికి వెళ్లాలంటే అధికృత హోటల్ బుకింగ్స్‌ను చూపించాల్సి ఉంటుంది. వచ్చేనెల 8,9,10 తేదీల్లో మార్కెట్లకు వెళ్లవద్దని కూడి




పోలీసులు హెచ్చరికలుజారీచేసారు. కార్గోట్రక్కులను ఢిల్లీకి బయటనే మూడురోజులపాటు నిలిపివేస్తామని యాదవ్ చెప్పారు. తూర్పు,పశ్చిమ సరిహద్దు ఎక్స్‌ప్రెస్‌వేలపైకి మళ్లిస్తామని చెప్పారు. అత్యంత ముఖ్యమైనకార్గోను మాత్రం ప్రత్యేకఅనుమతులకింద వదిలిపెడతామన్నారు. అంతర్రాష్ట్ర బస్సు సర్వీసులను కూడా ఢిల్లీలోప్రవేశించవవ్వు.అయితే అత్యవసరసర్వీసులకు నియమించిన వాహనాలపై ఎలాంటి ఆంక్షలు ఉండవు. అంబులెన్స్‌లకు ఆంక్షలు లేవు. మథురారోడ్, భైరాన్ మార్గ్, పురానాలా రోడ్లు పూర్తిగాట్రాఫిక్ నిలిపివేస్తారు. కేవలం అంబులెన్స్‌లు మాత్రమే అనుమతిస్తారు. వాటితోపాటు డిటిసి బస్సులు కూడా రాకపోకలు సాగిస్తాయి. ఈమూడు రోజులపాటు ఢిల్లీలోమార్కెట్లు,మాల్స్ అన్నీ మూతపడతాయి. ఎయిర్ పోర్టు, రైల్వేస్టేషన్లకువెళ్లేవారు ముందుగానే బయలుదేరాల్సి ఉంటుందని, ఎనిమిది, పదితేదీల్లో సమస్యలు ఎదురవుతాయని సూచించారు.

ప్రయాణీకులు ఢిల్లీమెట్రోనే ఉపయోగించుకోవడం మేలని, ఢిల్లీ మెట్రో పూర్తి స్థాయిలో పనిచేస్తుం దన్నారు. న్యూఢిల్లీ ఏరియా సుప్రీం కోర్టు, ఖాన్‌మార్కెట్, మండి హౌస్, సెంట్రల్ సెక్రటేరియట్ వంటివాటిలో మాత్రంమూడు రోజులపాటు నిలిపివేస్తారు. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, కెనడాప్రధాని జస్టిన్‌ట్రుడావ్, ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్‌లు కూడా జి20 సద స్సులో పాల్గొంటున్నారు. భారత్‌కు తొమ్మిదవ తేదీ వస్తారు. వారి గౌరవార్థం ఘనంగా విందు ఏర్పాట్లు చేసారు. సెప్టెంబరు పదవ తేదీ మొత్తం అతిథులందరూ కూడా రాజ్‌ఘాట్‌ను సందర్శి స్తారు.

## న్యూజిలాండ్ మాజీ ప్రధానికి సుప్రీం ఝలక్

### 3.9 మిలియన్ డాలర్లు వడ్డీతో చెల్లించాలని తీర్పు



**వెల్లింగ్టన్, ఆగస్టు 25:** న్యూజిలాండ్ మాజీ ప్రధానమంత్రి జెన్నీ షిప్లీ తక్షణమే 3.9 మిలియన్ అమెరికా డాలర్ల పరిహారంతోపాటు వడ్డీని కూడా కలిపి చెల్లించాలని దేశ అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. ఒక నిర్మాణ సంస్థ కూలిన సంఘటనలో ఆమె పాత్రపై దేశ అత్యున్నత న్యాయస్థానం ఈ పరి హారం మొత్తం మాజీ ప్రధాని చెల్లించాలని శుక్రవారం తీర్పును వెలువరించారు. 1997నుంచి 1999వరకూ న్యూజిలాండ్ మొట్టమొదటి మహిళాప్రధానిగా షిప్లే పనిచేసారు. నిర్మాణసంస్థ మెయిన్‌జీల్ కంపెనీకి డైరెక్టర్‌గా ఉన్నారు. 2013లో కంపెనీ దివా లాప్రకటించింది. అంతకు ముందు కొన్నేళ్లనుంచిఆర్థిక సంక్షోభం ఎదుర్కొంటున్న కంపెనీ దివాలా ప్రక్రియను ప్రకటించింది. అయితే కంపెనీ లిక్విడేటర్లు షిప్లే ఇతర డైరెక్టర్లు రిచర్డ్ యాన్, క్లైవ్ టిట్లీ, పీటర్ గ్రామ్‌లపై అభియోగాలునమోదుచేసారు. కంపెనీ రుణదాతలకు భారీ నష్టం కలిగించిందని,కంపెనీని నష్టదిశలో నడిపించేదని అభియోగాలు నమోదుచేసింది. అలాగే రుణాలు కూడా సక్రమంగా చెల్లిం పలేదని తేల్చారు. ఈ అభియోగాలపై సుప్రీంకోర్టువిశేషించింది. నలుగురు డైరెక్టర్లు మెయిన్‌జీల్ రుణదా తలకు 39.8 న్యూజిలాండ్ డాలర్ల వడ్డీతో సహ చెల్లించాలని ఆదేశించింది. డైరెక్టర్లలో ఒకరయిన యాన్ ఒక్కరే ఇందుకు బాధ్యులని మొత్తం పరిహారం ఆయనే మాజీ ప్రధానితోకలిసి చెల్లించాలని టిట్లీ, గ్రామ్ రుణాలు కేవలం 6.6 మిలియన్ న్యూజిలాండ్ డాలర్లు మాత్రమేనని అన్నారు. లిక్విడేటర్లలో ఒకరయిన ఆండ్రూ మెక్కేమాట్లాడుతూ సుప్రీంనిర్ణయాన్ని స్వాగతి స్తున్నట్లు చెప్పారు. డైరెక్టర్లు వారి బాధ్యతలను ఉల్లంఘించారని అందువల్లనే కోర్టు మందలించిందన్నారు.

## ఎన్‌సిపిలో చీలికే లేదు..పవార్ ఆసక్తికర వ్యాఖ్యలు



**ముంబై, ఆగస్టు 25:** ఎన్‌సిపిలో చీలిక వ్యవహారం ఇటీవల మహారాష్ట్ర రాజకీయాలను కుదిపేసింది. తన బాబాయ్, ఎన్‌సిపి అధినేత శరద్ పవార్‌పై అసమ్మతి వ్యక్తం చేసిన అజిత్ పవార్, తన వర్గం నేతలతో కలిసి బిజెపి ప్రభుత్వంలో చేరారు. ఈ పరిణామాల నేపథ్యంలో తాజాగా శరద్ పవార్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎన్‌సిపిలో చీలిక వార్తలను తోసిపుచ్చారు. 'మెజార్టీ సభ్యులేమీ బయటకు వెళ్లిపోలేదుగా. కొందరు వ్యక్తులు భిన్నమైన వైఖరి తీసుకున్నారు. ప్రజాస్వామ్యంలో అందుకు వీలుంది. ఇదేం చీలిక కాదు' అని శరద్ పవార్ వ్యాఖ్యా నించారు. పార్టీ మొత్తం కలిసే ఉందని, బిజెపితో ఎలాంటి పొత్తు ఉండదంటూ పవార్ కుమార్తె సుప్రియా సూలే స్పందించారు. 'మా అధ్యక్షుడు శరద్ పవార్. జయంత్ పాటిల్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు. దీనికే మేం కట్టుబటి ఉన్నాం. ఆయన భిన్నమైన వైఖరి తీసుకున్నారు. అది పార్టీ నిబంధనలకు వ్యతిరేకం. దీనిపై మేం అసెంబ్లీ స్పీకర్‌కు ఫిర్యాదు చేశాం. స్పీకర్ స్పందన కోసం ఎదురుచూస్తున్నాం' అని అన్నారు. అజిత్ బిజెపి ప్రభుత్వంలో చేరినప్పటికీ, ఆయన తన బాబాయ్‌తో వరుసగా సమావేశం అవుతున్నారు. దీంతో మహారాష్ట్ర రాజకీయాల్లో అనేక ఊహా గానాలు వ్యక్తం అవుతున్నాయి. శరద్‌పవార్ బిజెపితో జట్టు కడతారనే వార్తలు కూడా వినిపి స్తున్నాయి. వాటిని శరద్ పవార్ ఎప్పటికప్పుడు తోసిపుచ్చుతున్నారు.

# తొమ్మిదేళ్ల సంస్కరణలతో శరవేగంగా భారత్ అభివృద్ధి

### ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** గతంలోప్రభుత్వాలు చేపట్టిన సంస్కరణలు తప్పుల తడకలతో ఉన్నాయని, గడచిన తొమ్మిదేళ్లకాలంలో సవ్యదిశలో సంస్కరణలు జరుగుతున్నందువల్లనే భారత్ శరవేగంగా అభివృద్ధిచెందుతున్న దేశంగా ప్రపంచదేశాలను ఆకర్షిస్తోందన్నారు. కనీసం కొవిడ్ మహమ్మారి కాలంలో కూడా ప్రభుత్వం సంస్కరణలను నిలిపివేయలేదని బి20 సదస్సులో పాల్గొనిప్రసంగిస్తూ చెప్పారు. దేశీయంగా పెట్టుబడులు గరిష్టంగా ఉన్నాయని, తొలిత్రైమాసికంలో డిడిపి గణాంకాలు త్వరలోనే విడుదలవుతాయన్నారు. ఎవ్వరికీ లీక్ ఉండదని, అయితే తొలిత్రైమాసికగణాంకాలు మంచిస్థాయిలోనే ఉంటాయని సీతారామన్ చెప్పారు. గతంలోకూడా సంస్కరణలు వచ్చాయని, వాటి ఫలితాలు లోపభూయిష్టంగా ఉన్నాయని అన్నారు. సంస్కరణలను తెచ్చి అమలుచేయడం అవకాశంగా కాకుండా సవాల్‌గా స్వీకరించి అమలుచేసామని నిర్మలా సీతారామన్




చెప్పారు. కొవిడ్ మహమ్మారి మొత్తంప్రపంచాన్నే దెబ్బతీసిన అంశాన్ని గుర్తుచేసారు. భారత్‌మాత్రం పెట్టుబడులు, ఆరోగ్యం, విద్యారంగాలపైనే ప్రాధాన్యతనిచ్చి పనిచేసిందన్నారు. ఎప్పటికీ ఈ మూడురంగాలపైనే తమ ప్రభుత్వం కీలకంగాపనిచేస్తుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య వ్యవస్థలు దెబ్బతింటున్నాయని, అగ్రరాజ్యాల్లో పెట్టిన పెట్టుబడులకు రిటర్నులు లేవని అన్నారు. ద్రవ్యోల్బణం కట్టడికి ప్రభుత్వ రాబడులు పెంచామని స్థిరమైన విధానాలవల్లనే పెట్టుబడులు మరింతపెరిగాయన్నారు. పన్నుల పెంపుద్వారా రాబడులు పెంచాలన్న ఆలోచన తమకు లేదన్నారు. రేట్లపెంపు అనేది ద్రవ్యోల్బణం కట్టడికి మాత్రమే ఉపకరిస్తుందని, సరఫరాచెయిన్‌ఉ విఘాతం కలుగుతుందన్నారు. అందువల్ల ద్రవ్యోల్బణం పరిష్కారానికి పూర్తి పరిష్కారం ఇవ్వలేమని అయితే కట్టడిచేయగలమన్నారు. భారతీయ రిజర్వుబ్యాంకు ఆరుపర్యాయాలు రేట్లను పెంచిందని, సుమారుగా 250 బేసిస్‌పాయింట్లు పెంచిందని అన్నారు. గత ఏడాది మేనెలనుంచి ఈఏడాది ఏప్రిల్‌వరకూ రేట్లుపెంచిందని, తుదివిడతగా యధాతథ స్థితిని ప్రకటించిందని గుర్తుచేసారు. మూడురోజుల బి20 సదస్సు శుక్రవారం ప్రారంభం అయింది. బిజినెస్ 20 లేదా బి20 అనేది జి20 దేశాల్లో ఒక వేదికగా పనిచేస్తోంది. 2010లోనే ఈబి20ని ఏర్పాటుచేసారు. వచ్చేనెలలోనే జి20 సదస్సు జరగబోతోంది.

# బ్యాడ్మింటన్ ఆడుతుంటే బెయిల్ ఎందుకు?


### లాలూకు బెయిల్‌పై సుప్రీంలో సిబిఐ

**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** దాణా కుంభకోణం కేసులో ఆర్జేడీ అధ్యక్షుడు బీహార్‌మాజీ ముఖ్యమంత్రి లాలూప్రసాద్‌యాదవ్‌కు మంజూరయిన బెయిల్‌ను సవాల్‌చేస్తూ కేంద్ర దర్యాప్తుసంస్థ సిబిఐ దాఖలుచేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణచేపట్టింది. లాలూ తరపు న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. ఆయన ఇటీవలే కిడ్నీ మార్పిడి చేయించుకున్నారని అనారోగ్యంతో ఉన్న వ్యక్తిని తిరిగి జైల్లోకి పంపేందుకు సిబిఐ కుట్రచేస్తోందని వాదించారు. దీనిపై సిబిఐ తరపు న్యాయవాదిస్పందిస్తూ ఇటీవల లాలూ బ్యాడ్మింటన్ ఆడిన విడియోలు వైరల్ అయ్యాయని, ఒకవేళ ఆయన అనారోగ్యంతో ఉంటే బ్యాడ్మింటన్ ఎలా ఆడతారని ప్రశ్నించారు. అంతేకాకుండా పలు రాజకీయ కార్యక్రమాలకు కూడా ఆయన హాజరైన అంశాన్ని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. లాలూప్రసాద్‌యాదవ్ జైలుశిక్షనుంచి తప్పించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన బెయిల్‌ను రద్దుచేయాలని సుప్రీంకోర్టుకు విన్నవించారు. వాదనలు విన్న ధర్మాసనం దీనిపై కౌంటర్ దాఖలుచేయాల్సిందిగా లాలూ తరపు న్యాయవాదినిఆదేశించింది. తదుపరి విచారణను అక్టోబరు 17కి వాయిదావేసింది. దాణా కుంభకోణానికి సంబంధించిన పలు కేసుల్లో జైలుశిక్షపడిన లాలూ ప్రస్తుతం బెయిల్‌పై బయటే ఉన్న అంశం తెలిసిందే.అనారోగ్యకారణాల రీత్యా జార్ఖండ్ హైకోర్టుఆయనకు బెయిల్‌మంజూరు చేసింది జైలునుంచి విడుదలయిన లాలూ గత ఏడాది డిసెంబరులో సింగపూర్‌లో కిడ్నీమార్పిడి శస్త్రచికిత్స చేయించుకున్నారు. ఆయన కుమార్తె రోహిణి తండ్రికి కిడ్నీ దానంచేసారు. ఆ ఆపరేషన్ తర్వాత లాలూ కోలుకున్నారు. ఇటీవల విపక్షాల ఉమ్మడి కూటమి సమావేశంలోకూడా పాల్గొన్నారు. ఈక్రమంలోనే ఆయనకు బెయిల్‌ను సవాల్‌చేస్తూ సిబిఐ సుప్రీంను ఆశ్రయించింది. 1996లో బీహార్‌లో దాణా కుంభకోణం వెలుగులోకి వచ్చింది. మొత్తం 950 కోట్లకు సంబంధించిన ఈ వ్యవహారంలో అప్పు డు ముఖ్యమంత్రిగా ఉన్న లాలూ ప్రసాద్‌యాదవ్ దుమ్కా, దేవ్‌గడ్, చాయ్ బాసా ట్రెజరీలనుంచి అక్ర మంగా నగదు ఉపసంహారించారనే ఆరోపణలు వచ్చాయి. 1991 నుంచి 1996 వరకూ పలు దఫాల్లో విత్‌డ్రా చేసినట్లు అభియోగాలురావడంతో ఆయనపై మొత్తం ఐదుకేసులునమోదయ్యాయి. ఈ ఐదు కేసుల్లోను ఆయన దోషిగా తేలారు.



తొలినాలుగు కేసుల్లో మొత్తంగా 14 ఏళ్ల జైలుశిక్షపడగా నకిలీబిల్లులు చూపించి దోరండా ట్రెజరీనుంచి 139.50కోట్లు విత్‌డ్రాచేసారన్న చివ రికేసులో సిబిఐ న్యాయస్థానం ఐదేళ్లజైలుఏశిక్ష వేసింది. ఈకేసుల్లో మూడేళ్లకుపైగా జైలుఏశిక్ష అనుభవించిన లాలూ అనారోగ్యకా రణాలతో బెయిల్‌పై విడుదలయ్యారు.


## అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అరెస్టు, విడుదల



**వాషింగ్టన్, ఆగస్టు 25:** అగ్రరాజ్యం అమెరికాలో సంచలన ఘటన చోటు చేసు కుంది. అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అరెస్టు అయ్యారు. 2020 నాటి అమెరికా అధ్యక్ష ఎన్నికలకు సంబంధించి ఎన్నికల్లో రిగ్గింగ్, కుట్ర అభియోగాలపై ట్రంప్‌ను అరెస్టు చేశారు. భారీ భద్రత మధ్య ట్రంప్ అట్లాంటా ఫుల్టన్ కౌంటీ జైలు వద్ద లొంగిపోయారు. వివరాల్లో వెళితే, అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 2020లో జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో జోక్యం, కుట్ర తదితర కేసులు ఆయనపై నమోదయ్యాయి. దక్షిణాది రాష్ట్రంలో ప్రయత్నించారని ఆరోపణలు న్నాయి. కాగా ట్రంప్‌పై 13 రకాల అభియోగాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో పోలీసులకు లొంగిపోవాల్సి ఉంది. ఈ క్రమంలో గురువారం అంటే భారత కాలమా నం ప్రకారం శుక్రవారం జార్జియా జైల్ వద్ద పోలీసుల ఎదుట లొంగిపోయారు. అయితే ఇప్పటికే ఆయన స్వయంగా ఫుల్టన్ కౌంటీ జైలుకు వెళ్లి లొంగిపోయి రెండు లక్షల డాలర్ల విలువైన బాండ్‌ను సమర్పించి బెయిల్ తీసుకొనేందుకు అట్లాంటా ఫుల్టన్ కౌంటీ డిస్ట్రిక్టు అటార్ని ఫాని విల్లీస్ అనుమతించారు. దీంతో ఆ ప్రక్రియను పూర్తి చేసేందుకు ట్రంప్ జైలుకు వెళ్లారు. కాగా ట్రంప్‌పై నమోదైన నాలుగు క్రిమినల్ కేసుల్లో ఇదొకటి. ట్రంప్ జైలులో 20 నిమిషాలు గడిపారు. అనంతరం బెయిల్‌పై బయటకొచ్చారు. ఇదిలాఉండగా, ఇలాంటి కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొం టున్న వ్యక్తులు తమంతట తాముగా పోలీసుల ఎదుట లొంగిపోయినా దాన్ని అరెస్టు కిందే పరిగణిస్తారు. కొన్ని రోజుల కిందట కూడా 2020 ఎన్నికలకు సంబం ధించిన కేసులోనే ట్రంప్ అరెస్టయ్యారు. అయితే ఈ ఆరోపణలన్నీ అవాస్తవాలని, తాను ఏ తప్పు చేయలేదని ట్రంప్ వెల్లడించారు. బెయిల్ పొందిన అనంతరం ట్రంప్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఇది నిజంగా అమెరికాకు విచారకరమైన రోజు, ఇది ఎప్పటికీ జరగకూడదు అంటూ కామెంట్స్ చేశారు.

## మోడీ-జిన్‌పింగ్ సంభాషణపై చైనా రాజకీయం


**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** దక్షిణాఫ్రికాలో జరిగిన బ్రిక్స్ సమావేశాల సందర్భంగా భారత ప్రధాని నరేంద్రమోడీ చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ కొంతసేపు మాట్లాడుకున్నారు. వాస్తవానికి వీరిద్దరి మధ్య ద్వైపాక్షిక భేటీ జరిగే అవకాశాలున్నట్లు వార్తలు వచ్చినా అది జరగలేదు. ఈ క్రమంలోనే చర్చల విషయంలో భారత్‌పై చైనా నోరుపారేసు కుంది. ఢిల్లీ అభ్యర్థన మేరకే బ్రిక్స్ సదస్సులో మోడీ-జిన్‌పింగ్ సంభాషించు కున్నట్లు ఆరోపించింది. అయితే చైనా వ్యాఖ్యలను భారత్ తీవ్రంగా ఖండించింది. మోడీ-జిన్‌పింగ్ సంభాషణపై చైనా విదేశాంగ శాఖ శుక్రవారం మాట్లాడుతూ, 'భారత్ అభ్యర్థన మేరకే బ్రిక్స్ సమా వేశాల సందర్భంగా అధ్యక్షుడు జిన్‌పింగ్ మోడీతో ద్వైపాక్షిక అంశాలపై మాట్లాడారు' అని తెలిపారు. కాగా చైనా ఆరోపణలపై భారత్ ఆగ్రహం వ్యక్తంచేసింది. 'భారత్‌తో ద్వైపాక్షిక సమావేశం కోసం చైనానే కోరింది. ఆ అభ్యర్థన పెండింగ్‌లో ఉంది. అయితే బ్రిక్స్ దేశాల అధినేతల సంయుక్త మీడియా సమావేశం అనంతరం మోడీ, జిన్‌పింగ్ అనధికారికంగా మాట్లాడుకున్నారు' అని కేంద్ర ప్రభుత్వవర్గాలు శుక్రవారం వెల్లడించాయి. గురు వారం బ్రిక్స్ సదస్సు వేదిక వద్దకు వెళ్లేటప్పుడూ మోడీ, జిన్‌పింగ్ మాట్లాడుకున్నారు. మీడి యా సమావేశం పూర్తయిన తర్వాత కూడా వీరిద్దరూ కొంతసేపు క్లుప్తంగా సంభాషించుకున్నారు. సరిహద్దుల్లో శాంతిని నెలకొల్పుదామని, తూర్పు లఢఖ్‌లో వాస్తవాధీన రేఖ వెంట ఉన్న సమస్యలను పరిష్కరించుకుందామని, అప్పుడే రెండు దేశాల మధ్య సాధారణ పరిస్థితులు నెలకొంటాయని చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌కు ప్రధాని నరేంద్రమోడీ స్పష్టం చేశారు. గతేడాది నవంబరులో జీ-20 సదస్సు తర్వాత వారిద్దరు మాట్లాడుకోవడం మళ్లీ ఇప్పుడే. ఇదిలా ఉండగా, గల్వాన్ లోయలో ఘర్షణలు, తూర్పు లఢఖ్‌లో ప్రతిష్టంభనతో ఇరు దేశాల సంబం ధాలు దెబ్బతిన్నాయి. ఈ క్రమంలోనే సరిహద్దు వివాదాన్ని పరిష్కరించుకునేందుకు ఇటీవల రెండు దేశాల మధ్య 19వ సారి కార్ప్స్ కమాండ్ స్థాయి చర్చలు జరిగాయి. ఈ భేటీలో అనేక అంశాలపై ఇరు దేశాల అధి కారులు సుదీర్ఘంగా చర్చించారని, ఇరు వైపుల సానుకూలవాతావరణం కనిపిం చిందని భారత విదేశాంగశాఖ వెల్లడించింది.



## ర్యాగింగ్ నియంత్రణకు సాయం చేయండి


### ఇస్రోకు పశ్చిమ బెంగాల్ గవర్నర్ విజ్ఞప్తి

**కోల్‌కతా, ఆగస్టు 25:** విద్యాసంస్థల్లో ర్యాగింగ్‌పై నిషేధం ఉన్నప్పటికీ కొన్ని చోట్ల ఇది కొనసాగుతూనే ఉంది. యేటా ఎంతో మంది విద్యార్థులు ర్యాగింగ్ రక్కసికి బలైపోతున్నారు. దీనిపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నప్పటికీ పెద్దగా ప్రయోజనం ఉండడం లేదు. ఈ క్రమంలోనే ర్యాగింగ్‌కు అడ్డుకట్ట వేసేందుకు అవసరమైన సాంకేతికతను గుర్తించేందుకు సాయం చేయాలని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో)కు పశ్చిమ బెంగాల్ గవర్నర్ సివి ఆనంద్ బోస్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఇస్రోకు ఆయన లేఖ రాసినట్లు రాజ్‌భవన్ ఒక ప్రకటనలో తెలిపింది. కొద్దిరోజుల క్రితం పశ్చిమబెంగాల్‌లోని జాదవ్‌పూర్ విశ్వవిద్యాలయంలో స్వప్నదీప్ అనే డిగ్రీ విద్యార్థి అనుమానాస్పద రీతిలో మృతి చెందాడు. దీనిపై విచారణ జరిపిన పోలీసులు స్వప్నదీప్ మృతికి సీనియర్ల వేధింపులే కారణమని తేల్చారు. ఈ మృతిపై యూనివ ర్సిటీ ఛా న్స లర్ ఆ నంద్ బోస్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే ర్యాగింగ్‌ను అడ్డుకునేందుకు సాం కేతిక సాయం అందించాలని ఇస్రోను కోరారు. మరోవైపు ర్యాగింగ్‌ను అడ్డుకునేందుకు హైదరాబాద్‌కు చెందిన సంస్థతో గవర్నర్ సంప్రదింపులు జరుపుతున్నట్లు రాజ్‌భవన్ తెలిపింది. ఈ సంస్థ సాయంతో విడియో అనలిటిక్స్, ఇమేజ్ మ్యాచింగ్, ఆటోమేటిక్ టార్గెట్ రికగ్నిషన్, రిమోట్ సెన్సింగ్ క్యాపబిలిటీ ఫీచర్లతో సాంకేతికతను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపింది. ఇవి ర్యాగింగ్ నియంత్రణకు దోహద పడతాయని భావిస్తున్నారు.




## క్రిమియాలోకి అడుగుపెట్టిన ఉక్రెయిన్ దళాలు!

**కివ్, ఆగస్టు 25:** రష్యాతో జరుగుతున్న యుద్ధంలో ఉక్రెయిన్ దళాలు ఇటీవల క్రిమియా తీరంలోకి అడుగుపెట్టాయి. అక్కడ ఉన్న ముఖ్యమైన రష్యా స్థావరాలపై దాడులుచేశాయి. ఈ విషయాన్ని ఓ పత్రిక వద్ద ఉక్రెయిన్ అధికారులు అంగీకరించారు. క్రిమియా పశ్చిమ తీరంలోని ఒలెన్విక, మయాక్ ప్రాంతాల్లో తమ దేశ నౌకాదళంతో కలిసి ప్రత్యేక దళాలు దాడులు చేశాయని చెప్పారు.'ఆపరేషన్ పూర్తి చేసే క్రమంలో మా ఉక్రెయిన్ దళాలు ఆక్రమణదారులతో పోరాడాయి. ఈ క్రమంలో ప్రత్యర్థులు భారీగా పరికరాలు, దళాలను కోల్పోయారు' అని ఉక్రెయిన్ డిఫెన్స్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ పేర్కొంది. అంతేకాకుండా తమ దళాలు అక్కడ ఉక్రెయిన్ పతాకాన్ని ఎగురవేశాయని వివరించింది. రష్యాపై ఎదురుదాడులు మొదలుపెట్టిన నాటి నుంచి తాజాగా చేపట్టిన ఆపరేషనే అత్యంత కఠినమైందని నిపుణులు చెబుతున్నారు. క్రిమియా పశ్చిమ ప్రాంతంలోని కేప్ తర్ఖాన్‌కుట్ వద్ద గగనతలం ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలతో అత్యంత కఠినంగా ఉంటుంది. ఇటీవల అక్కడే ఉక్రెయిన్ ఒక ఎస్-400 గగనతల రక్షణ వ్యవస్థను ధ్వంసం చేసింది. అంతేకాకుండా మయాక్ ప్రాంతంలో రష్యాకు చెందిన రేడియో ఇంజినీరింగ్ రెజిమెంట్ వద్ద కూడా దాడి జరిగినట్లు తెలుస్తోంది. ఇక్కడ అత్యంత శక్తిమంతమైన రాడార్ కేంద్రం ఉంది. ప్రత్యక్ష సాక్షుల ప్రకారం రబ్బర్ బోట్లలో వచ్చిన 10 మంది వ్యక్తులు, క్యాంప్ సైట్‌పై భారీగా కాల్పులు జరిపినట్లు తెలుస్తోంది. తాజాగా రష్యా మిలటరీ బ్లాగ్ కూడా కేప్ తర్ఖాన్‌కుట్ తీరంలోకి ఉక్రెయిన్‌కు చెందిన సాబోటాజ్ అండ్ రికానసెన్స్ బృందం వచ్చిందని పేర్కొంది. ఇక్కడ ఆపరేషన్ తర్వాత ఆ బృందం ఒడెస్సా దిశగా వెళ్లిపోయిందని తెలిపింది. మరోవైపు డొనెట్స్క్ పీపుల్స్ రిపబ్లిక్‌కు చెందిన మిలిషియా బృందం కూడా ఈ దాడిని ధ్రువీకరించింది. రష్యా దళాలు వీటిని తిప్పికొట్టాయని, దాదాపు 20 మంది వరకు మరణించారని పేర్కొంది. ఉక్రెయిన్ ఇంటెలిజెన్స్ ఈ దాడులకు సంబంధించిన చాలా విడియోలను ఇప్పటికే విడుదల చేసింది. వీటిల్లో కొందరు ఉక్రెయిన్ సైనికులు బోట్లలో వెళుతూ రష్యా జెట్‌పై యాంటీ ఎయిర్‌క్రాఫ్ట్ క్షిపణిని ప్రయోగిస్తున్నట్లు ఇందులో కనిపిస్తోంది.



## జి 20 సదస్సుకు పుతిన్ దూరం : భారత్‌కు రావడం లేదన్న రష్యా



**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** వచ్చే నెలలో జరగబోయే జి20 దేశాధినేత సదస్సుకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ వ్యక్తిగతంగా హాజరుకావడంలేదు. ఈ విషయాన్ని ఆ దేశ అధ్యక్ష భవనం క్రెమ్లిన్ అధికార ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ శుక్రవారం ధృవీకరించారు. జి20 సదస్సు కోసం అధ్యక్షుడు భారత్‌లో పర్యటించేందుకు ఎలాంటి ప్రణాళికలు లేవు. ప్రస్తుతం మా దృష్టంతా ప్రత్యేక సైనిక చర్య పైనే అని దిమిత్రి వెల్లడించారు. ఈ యేడాది జి20 బృందానికి భారత్ అధ్యక్షత వహిస్తున్న విషయం తెలిసిందే. సెప్టెంబరు 9,10 తేదీల్లో ఢిల్లీ వేదికగా జి 20 దేశాధినేతల సదస్సు జరగనుంది. ఈ సమావేశానికి పుతిన్ వ్యక్తిగతంగా హాజరయ్యే అవకాశాలున్నాయని గతంలో వార్తలు వచ్చాయి. తాజాగా దీనిపై రష్యా స్పష్టతనిచ్చింది. అయితే ఈ సదస్సులో ఆయన వర్చువల్‌గా పాల్గొంటారా? లేదా? అన్నదానిపై తర్వాత నిర్ణయం తీసుకుంటామని పెస్కోవ్ తెలిపారు. ఇటీవల దక్షిణాఫ్రికాలోని జోహెన్సెస్‌బర్గ్‌లో బ్రిక్స్ సదస్సుకు కూడా పుతిన్ హాజరు కాలేదు. ఆయన తరఫున రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్‌బ్రిక్స్ సమావేశాల్లో పాల్గొన్నారు. గత యేడా దికి పైగా ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్యను సాగిస్తున్న నేపథ్యంలో పుతిన్‌పై అనేక కేసులు నమోదయ్యాయి. ఉక్రెయిన్‌లోని పిల్లలను రష్యా అపహరించుకుపోయిందన్న ఆరోపణలపై ఈ యేడాది మార్చిలో అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు పుతిన్‌పై అరెస్టు వారెంట్ జారీ చేసింది. దీంతో ఆయన విదేశాలకు వెళితే అరెస్టయ్యే ముప్పు ఉంది. ఐసిసి సభ్యదేశంగా ఉన్న దక్షిణాఫ్రికా ఒకవేళ పుతిన్ తమ దేశానికి వస్తే ఆయనను అరెస్టు చేయాల్సి ఉంటుంది. ఈ కారణం వల్లనే ఆయన బ్రిక్స్ సదస్సుకు హాజరు కాలేదు. కాగా గతేడాది ఇండోనేషియాలో జరిగిన జి20 సదస్సుకు కూడా పుతిన్ గైర్హాజరయ్యారు.

## మణిపూర్ సిబిఐ కేసులు ఇక అసోంలో విచారణ

**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** మణిపూర్ హింసాత్మక ఘటనలకు సంబంధించి సిబిఐ దర్యాప్తు చేస్తోన్న కేసులను భారత సర్వోన్నత న్యాయస్థానం అసోంకు బదిలీ చేసింది. ఇక నుంచి ఈ కేసుల విచారణ అసోంలోనే కొనసాగనుందని తెలిపింది. ఇందుకోసం ఒకరు లేదా అంతకంటే ఎక్కువ న్యాయమూర్తులను ఎంపిక చేయాలని గువాహటి హైకోర్టుకు సూచించింది. మణిపూర్ హింసపై నమోదైన కేసులను స్థానికంగా కాకుండా పొరుగురాష్ట్రంలో విచారించాలని కేంద్ర ప్రభుత్వం చేసిన విజ్ఞప్తి మేరకు సుప్రీంకోర్టు ఈ నిర్ణం తీసుకుంది. మణిపూర్‌కు సంబంధించిన పిటిషన్లపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివైచంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం తాజాగా మరోసారి విచారణ చేపట్టింది. సిబిఐ దర్యాప్తు క్రమంలో నిందితులను కోర్టుముందు హాజరు పరచడం, రిమాండు, జ్యుడీషియల్ కస్టడీ వంటివి ఇక నుంచి గువాహటిలో కేటాయించిన కోర్టు నుంచి ఆన్‌లైన్‌లోనే జరుగుతాయని పేర్కొంది. ఒకవేళ జ్యుడీషియల్ కస్టడీ విధిస్తే మాత్రం రవాణా ఇబ్బందుల దృష్ట్యా దాన్ని మణిపుర్‌లోనే జరిగేలా చేస్తామని తెలిపింది. ఈ కేసులతో సంబంధమున్న బాధి తులు, సాక్షులతోపాటు ఇతరులు ఎవరైనా ఆన్‌లైన్‌లో ఇష్టం లేకుంటే నేరుగా గువాహటిలోని కోర్టు ముందు హాజరు కావచ్చని తెలిపింది. సిబిఐ కేసుల విచారణ సజావుగా సాగేందుకు వీలుగా ఇంటర్నెట్ సేవలను సమ కూర్చాలని మణిపూర్ ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది.

## మెహబూబాముఫ్తీ తనయ ఇల్తిజా ముఫ్తీకి పదేళ్ల రెగ్యులర్ పాస్‌పోర్టు

**శ్రీనగర్, ఆగస్టు 25:** జమ్మూకాశ్మీర్ పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ (పిడిపి) అధ్యక్షురాలు మెహబూబా ముఫ్తీ కూతురు ఇల్తిజాముఫ్తీకి పదేళ్లపాటు చెల్లుబాటయ్యేలా రెగ్యులర్ పాస్‌పోర్టు మంజూరయ్యింది. ఈ మేరకు సంబంధిత అధికారులు శుక్రవారం శ్రీనగర్‌లో తెలిపారు. అయితే జమ్మూకాశ్మీర్ హైకోర్టును తాజా పిటిషన్‌తో ఇల్తిజాముఫ్తీ ఆశ్రయించిన నెల రోజులకుపైగా గడిచిన తర్వాతనే ఆమెకు రెగ్యులర్ పాస్‌పోర్టు జారీ అయ్యింది. తాను ఏ దేశంలోనైనా పర్యటించేందుకు వీలుగా ఎలాంటి అడ్డంకులు లేకుండా తన పాస్‌పోర్టు వ్యవధిని పొడిగించడంలో జోక్యం చేసుకోవాల్సిందిగా కోరుతూ ఇల్తిజాముఫ్తీ జమ్మూకాశ్మీర్ హైకోర్టులో తాజాగా పిటిషన్ దాఖలు చేశారు. దాంతో ఇల్తిజా ముఫ్తీని తమ కార్యాలయానికి ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారి పిలిపించి ఆమెకు పదేళ్లపాటు చెల్లుబాటయ్యేలా రెగ్యులర్ పాస్ పోర్టును అందజేశారని సదరు కార్యాలయ అధికారి తెలిపారు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్ (యుఎఇ)లో ఉన్నత చదువుల నిమిత్తం ఇల్తిజాముఫ్తీ(35)కి ఇంతకుముందు మూడేళ్ల కాలవ్య వధితో కూడిన పాస్ పోర్టు జారీ అయింది. అదికూడా తాను ఉన్నత చదువుల నిమిత్తం వెళ్తున్న యుఎఇకి మాత్రమే చెల్లు బాటు అయ్యే 2023 ఏప్రిల్ 5నుంచి 2025 ఏప్రిల్ 4వరకు పాస్‌పోర్టు జారీ అయ్యింది. తొలుత తాను ప్రయాణ పత్రాల కోసం దాఖలుచేసిన దరఖా స్తును తొలుత ఆమోదించకపోవడంతో పాస్‌పోర్టు కోసం ఇల్తిజాముఫ్తీ గత ఫిబ్రవరి నెలలోనే హైకోర్టును ఆశ్రయించారు. తన పాస్‌పోర్టు గడువు జనవరి 2కు మాత్రమే వుండడంతో తాజా పాస్‌పోర్టు కోసం గత యేడాది జూన్ 8న చాలా ముందుగానే ఆమె దరఖాస్తు చేసుకున్నారు. ఇల్తిజాముఫ్తీ తల్లి పిడిపి అధ్యక్షురాలు మెహబూబాముఫ్తీ జమ్మూకాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రిగా సేవలందించిన విషయం విదితమే.



## దేశంలోనే తొలిసారి అల్పాహార పథకం: వడ్డించిన సిఎం స్టాలిన్

**నాగపట్టణం, ఆగస్టు 25:** తమిళనాడులోని ప్రభుత్వ పాఠశాలల్లో 'ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని' సిఎం స్టాలిన్ శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా అందుబాటులోకి తీసుకొచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు చదువుతున్న బాలబాలికలకు మధ్యాహ్న భోజనంతో పాటు ఉదయం అల్పాహారం కూడా అందించే విధంగా ఈ పథకాన్ని తీసుకొచ్చారు. దేశంలోనే విద్యార్థులకు పాఠశాలల్లో అల్పాహారం అందిస్తున్న తొలి రాష్ట్రం తమిళనాడే కావడం విశేషం. నాగపట్టణం జిల్లాలోని తిరుక్కువళై ప్రాథమిక పాఠశాలలో ఈ స్కీం రెండో విడతను ప్రారంభించిన సిఎం స్టాలిన్, చిన్నారులకు అందించే అల్పాహారాన్ని దగ్గరుండి పరిశీలించారు. అనంతరం పిల్లలకు స్వయంగా బ్రేక్‌ఫాస్ట్ వడ్డించిన ముఖ్యమంత్రి తాను కూడా చిన్నారులతో కలిసి అల్పాహారం తిన్నారు. చెన్నైలో స్టాలిన్ కుమారుడు, రాష్ట్రమంత్రి ఉదయనిధి ఈ పథకాన్ని ప్రారంభించారు. వాస్తవానికి ఈ పథకాన్ని గతేడాది సెప్టెంబరులోనే ప్రకటించిన స్టాలిన్ సర్కారు, ప్రయోగాత్మకంగా 1545 పాఠశాలల్లో ఇప్పటికే అందుబాటులోకి తీసుకొచ్చింది. ఆకలి బాధలు లేకుండా పిల్లలు పాఠశా లలకు హాజరయ్యేలా చూడడంతో పాటు, వారిలో తీవ్ర ప్రభావం చూపుతున్న రక్తహీనతను బాగా తగ్గించడం, పోషకాహార స్థితిని మెరుగుపర్చడం, పాఠశాలల్లో విద్యా ర్థుల హాజరు పెంచడం వంటి లక్ష్యాలతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు. ప్రయోగాత్మకంగా చేపట్టిన ఈ పథకం విజయవం తమవడంతో ఇప్పుడు శుక్రవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా 31,008 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు దీన్ని విస్తరించారు. ఈ స్కూళ్లలో మొత్తం 15,75,900 మంది పిల్లలు విద్యనభ్య సిస్తున్నారు. వీరందరికీ ఇప్పుడు ఈ అల్పాహార పథకం అందు బాటులోకి వచ్చింది.



## తొలి చర్చతోనే మార్మోగిన వివేక్ పేరు..




**వాషింగ్టన్, ఆగస్టు 25:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిత్వం కోసం పోటీ పడుతున్న నేతల మధ్య తొలి బహిరంగ చర్చ వాడీవేడీగా జరిగిన విషయం విదితమే. రిపబ్లికన్ పార్టీ తరపున మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సహా మొత్తం 8మంది అభ్యర్థులు పోటీ పడుతుండగా, ఆరుగురు బుధవారం జరగిన ప్రాథమిక బహిరంగ చర్చలో పాల్గొన్నారు. ఆ ఆరుగురిలో ఇద్దరు భారత సంతతి నేతలు ఉన్నారు. ఒకరు నిక్కీ హేలీ కాగా, మరొకరు వివేక్ రామస్వామి. ఈ చర్చ అనంతరం వివేక్ పేరు మారుమోగింది. అలాగే ఆయనకు అందే విరాళాల మొత్తం లోనూ పెరుగుదల నమోదైందని కూడా కథనాలు వెల్లడించాయి. తొలి బహిరంగ చర్చ తర్వాత వివేక్‌కు పెరిగిన ప్రజాదరణ విరాళాల రూపంలో కనిపించింది. వివేక్ రామస్వామి ప్రచార బృందం వెల్లడించిన వివరాల ప్రకారం, చర్చ ముగిసిన గంటలోనే ఆయన 4.5 లక్షల డాలర్ల అంటే భారత్ రూపాయల్లో 3.7 కోట్లను విరాళాలుగా అందుకున్నారని చెప్పారు. అమెరికా మాజీ అధ్యక్షుడు, మరో అభ్యర్థి ట్రంప్ గైర్హాజరీలో రిపబ్లిక్ చర్చలో వివేక్ కీలకంగా నిలిచారని కూడా వెల్లడించింది. చర్చ అనంతరం జరిగిన సర్వేలో 28శాతం మంది ఆయన ప్రదర్శన బెస్ట్ అన్నారు. 27శాతం మంది ఫ్లోరిడా గవర్నర్ రాన్ డిసాంటిస్‌కు మద్దతుగా నిలవగా, మాజీ ఉపాధ్యక్షుడు మైక్‌పెన్స్‌కు 13శాతం మంది, నిక్కీ హేలీకి 7శాతం మంది అనుకూలంగా ఓటేశారు. అలాగే గూగుల్‌లో ఎక్కువగా వెతికిన నేతల్లో వివేక్ ముందు వరుసలో ఉండగా, ఆయన తర్వాతి స్థానంలో హేలీ ఉన్నారు. ఆయన అందరి దృష్టిని ఆకర్షించారని కూడా ఒక నివేదిక వెల్లడించింది. అలాగే చర్చ అనంతరం మీడియాతో మాట్లాడుతూ వివేక్ ఎంత ధీమాగా కనిపించారు. అభ్యర్థిత్వ రేసులో ట్రంప్, తాను మాత్రమే మిగులుతామని జోస్యం చెప్పారు. అలాగే చర్చావేదికపై ట్రంప్‌ను కొనియాడారు.



# శాకాంబరీ దేవిగా కుంకుళ్ళమ్మవారు

ద్వారకా తిరుమల ప్రభాతవార్త : కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారమై శాకంబరీదేవి గా క్షేత్ర దేవత కుంకుళ్ళమ్మ వారు శుక్రవారం ఉదయం భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు.శ్రావణ మాసంలో రెండవ శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని పురస్కరించుకుని అమ్మవారు ఈ విశేష అలంకారంలో భక్తులను కటాక్షించారు.వివిధ రకాల పండ్లు కూరగాయలు ఆపిల్, దానిమ్మ,ద్రాక్ష, నిమ్మ,బత్తాయి, పైనాపిల్, డ్రాగన్ పండ్లు, వంటి ఫలాలతో పాటు క్యారెట్, బంగాళాదుంప, బెండ, దొండ, వంకాయ,క్యాప్సికం, పొట్లకాయ బీరకాయి, ఆనపగాయి, వంటి కూరగాయలతో అమ్మవారిని శోభాయమానంగా అలంకరించారు. అలాగే ఆలయాన్ని సైతం సుందరంగా తీర్చిదిద్దారు.ఫలాలు, కూరగాయలతో శాకాంబరీ అలంకారంలో ఉన్న కుంకుళ్ళమ్మ అమ్మ వారికి అర్చకులు పుసులూరి భైరవ స్వామి విశేష పూజలు జరిపి హారతులు సమర్పించారు.శాకాంబరిగా ఉన్న అమ్మవారిని దర్శిస్తే సకల సౌభాగ్యాలు కలుగుతాయని ఆయన అన్నారు.చల్లని దీవెనలు అందించే తల్లిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించి తీర్థప్రసాదాలను స్వీకరించారు.తెల్లవారుజాము నుంచి సాయంత్రం వరకు ఆలయం మహిళా భక్తులతో సందడిగా మారింది.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త



# లోకేష్ పాదయాత్రకు ప్రజలు బ్రహ్మారథం







- అడుగడుగునా హారతులు, నీరాజనాలు
- పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం
- తరలివచ్చిన వేలాది మంది కార్యకర్తలు







**చాట్రాయి/నూజివీడు, ఆగస్టు25, ప్రభాతవార్త** : యువగళం పేరుతో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేస్తున్న పాదయాత్ర నూజివీడు నియోజకవర్గంలో 194 రోజున అడుగుపెట్టడంతో ప్రజలు బ్రహ్మరథం పట్టారు. శుక్రవారం ఉదయం మీర్జాపురం వద్ద పాదయాత్ర ప్రారంభం కాగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు కార్యకర్తలు నాయకులు అభిమానులు భారీ ఎత్తున హాజరయ్యారు. ముఖ్యంగా మహిళలు అడుగడుగునా నీరాజనాలు పలుకుతూ హారతులు ఇచ్చారు. ప్రజా సమస్యలు తెలుసుకుంటూనే లోకేష్ యాత్రకొనసాగింది. విధులు భారీ ఎత్తున పాల్గొనడం తెలుగుదేశం పార్టీలో నూతన ఉత్సాహం కనపడింది. నూజివీడు నియోజకవర్గంలో పలు ప్రాంతాల నుండి తెలుగుదేశం అభిమానులు భారీ ఎత్తున తరలివచ్చారు. పాదయాత్రలో ప్రజలు తమ సమస్యలను వినతిపత్రం రూపంలో లోకేష్ కు వివరిస్తూ ఉండటంతో సమస్యలను శ్రద్ధగా తెలుసుకుని పరిష్కార మార్గాన్ని చూపుతామని హామీ ఇస్తున్నారు. తుక్కులూరు చెక్ పోస్ట్ వద్ద ప్రజలను ఉద్దేశించాయని మాట్లాడుతూ మరో ఎనిమిది మాసాలలో సైకో ప్రభుత్వానికి స్వస్తి పలుకుదామని ప్రజా సంక్షేమ పాలన రాబోతుందని ఆయన చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో దోపిడీ రాజ్యం చదువుతోందని ఈ వైసీపీ రౌడీలకు బుద్ధి చెప్పే రోజు దగ్గర పడిందని ఈ 8 మోసాలు ఓపిక పట్టాలని చెప్పారు. ప్రజా సంక్షేమం విస్మరించి దౌర్జన్యంతో పాలన సాగిస్తూ తిరిగి అధికారం రావాలని ఆలోచనతో ఉన్నారని వారి ఆటలకు చెక్ పెట్టాలని పిలుపునిచ్చారు. పాదయాత్రలో రోడ్లు చూస్తుంటే అభివృద్ధి ఏ విధంగా ఉందని తెలుస్తోందని రోడ్లు మరమ్మతులు చేయనివారు అభివృద్ధి ఏమి చేశారో చెప్పాలని నిలతీశారు.తెలుగుదేశం పార్టీచేయబోయే అభివృద్ధిని సంక్షేమాన్ని ఇప్పటికే ప్రకటించిందని ప్రజలు అర్థం చేసుకుని ఓటు వేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఇసుక దందా, మద్యం మాఫియా విచ్చలవిడిగా రాష్ట్రంలో నడుస్తుందని దీని ద్వారా వైసిపి నేతలు వేల కోట్లు గడించారని ఆయన ఆరోపించారు.

## వైసిపి ,టిడిపి ఒకరిపై మరొకరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు

**నూజివీడు యువగళం లో పోలీస్ కేసులు - టిడిపి ఫిర్యాదు స్వీకరించలేదని రోడ్డుపై ధర్నా**

నూజివీడు, ఆగస్టు 25 ప్రభాతవార్త: నూజివీడు మండలం తుక్కుల్లూరు వద్ద యువగళం పాదయాత్రలో వైసీపీ,టిడిపి కార్యక్తల మధ్య ఘర్షణ టిడిపి నాయకుల దాడిని ఖండిస్తూ రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వడానికి వైకాపా నాయకులు కార్యకర్తలు వెళ్లారు. అది తెలుసుకున్న టిడిపి నాయకులు కార్యకర్తలు తమకు జరిగిన అన్యాయంపై కూడా ఫిర్యాదు స్వీకరించి కేసు నమోదు చేయాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అయితే పోలీసులు వైకాపా ఫిర్యాదు మాత్రమే తీసుకొని, టిడిపి ఫిర్యాదు తీసుకోలేదు. దీంతో అసంతృప్తికి గురైన తెలుగు తమ్ముళ్లు నూజివీడు టిడిపి ఇంచార్జ్ ముద్రబోయిన వెంకటేశ్వరరావు, జిల్లా టిడిపి నాయకులు గన్ని వీరాంజనేయులు ఆధ్వర్యంలో రూరల్ పోలీస్ స్టేషన్ ఎదుట బైఠాయించి ధర్నా చేశారు. టిడిపి నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో నియోజకవర్గం టిడిపి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.






## పట్టణంలో జిల్లా కలెక్టర్ విస్తృత పర్యటన...

భీమవరం ఆగష్టు 25 ప్రభాతవార్త : భీమవరం పట్టణంలో చేపట్టిన పలు మున్సిపల్ పనులను, ఓటర్ల జాబితా స్వచ్ఛకరణ పరిశీలనను శుక్రవారం జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత జెపి రోడ్డు అయ్యప్ప స్వామి టెంపుల్ 34వ వార్డు ప్రాంతంలోని రోడ్డు మార్జిన్ లోని డ్రైన్ ను పరిశీలించారు. డ్రైన్ నిర్మాణం కారణంగా దెబ్బతిన్న రోడ్లకు మరమ్మత్తులు చేయించాలని సూచించారు. అనంతరం 20వ వార్డ్ లోని ఎడ్వర్డ్ ట్యాంక్ వద్ద డ్రైన్ ను పరిశీలించారు. డ్రైన్ పనులను త్వరితగతిన చేపట్టాలని, ఎడ్వర్డ్ ట్యాంక్ చుట్టుపక్కల మొక్కలు నాటించడం, వాకింగ్ పాత్ ఏర్పాటు, తదితర పనులను సూచించారు. అనంతరం బీసీ కాలనీలో అమృత్ 2.0 నిధులు రూ.2.14 కోట్ల వ్యయంతో నిర్మించిన 10 లక్షల లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంకును సందర్శించారు. త్వరగా పైపులైను పనులను పూర్తిచేసి తాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వాటర్ ట్యాంక్ ముందు భాగంలో ఖాళీగా ఉన్న ప్రాంతంలో మొక్కలు నాటించాలని సూచించారు. వాటర్ ట్యాంక్ మార్గంలో రోడ్డు ఏర్పాటుకు ప్రతిపాదనలను తయారు చేయాలన్నారు. ఒకటో వార్డు సిపిఎం కార్యాలయం నుండి బైపాస్ రోడ్డు వరకు రోడ్డు విస్తరణ పనులను, వంతెన ప్రాంతాన్ని సందర్శించారు. వంతెన మర్జిన్ లో నీరు నిలవకుండా ఉండేలా పనులను చేపట్టాలన్నారు. చివరిగా శ్రీ అడబాల వెంకట చంద్రావు మున్సిపల్ స్పెషల్ ప్రాథమిక పాఠశాల వద్ద ఓటర్ల సర్వే పై బి.ఎల్.ఓ లతో మాట్లాడారు. కొత్త ఓట్లకు ఎన్ని దరఖాస్తులు అందాయి, ఎన్ని ఎన్రోల్ చేశారు, డెత్ కేసులు, షిఫ్టెడ్ కేసులు, 100 సంవత్సరాలు వయసు పైబడి ఉన్నవారు ఎంతమంది అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారి వద్ద నుండి నిర్ణీత ఫామ్స్ ను



సేకరించారా, ఓట్ల తొలగింపులో ప్రొసీజర్ ను పాటిస్తున్నారా లేదా అని పరిశీలించారు. సందర్భంలో మున్సిపల్ ఇంజనీర్ త్రినాధరావు, ఇన్చార్జి మున్సిపల్ డి. ఈ మరియు పబ్లిక్ హెల్త్ ఇ.ఇ విజయ్, ఏ ఈ నవ్య, ఇతర మున్సిపల్ అధికారులు, సిబ్బంది వున్నారు.

## రోడ్ ప్రమాదంలో యువకుడు మృతి



తణుకు అత్తిలి –ఆగష్టు 25( ప్రభాత వార్త ):తణుకు జాతీయ రహదారిపై శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. పైడిపర్రుకు చెందిన పడాల రాజు(30) బైక్ పై వెళుతుండగా డివైడర్ ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. 108 సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మృతి చెందడంతో మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.తణుకు రురల్ సీఐ సీహెచ్ ఆంజనేయులు ఆధ్వర్యంలో కేసు దర్యాప్తు చేస్తున్నారు .

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం సమీపంలోని బాట గంగానమ్మ లే అవుట్ కాలనీ సమీపంలోని జీడిమామిడితోటలో శుక్రవారం పేకాట స్థావరంపై జంగారెడ్డిగూడెం సీఐ రాజేష్ ఆధ్వర్యంలో పోలీసులు ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఆరుగురిని అరెస్టు చేసి, 11 వాహనాలను, మూడు సెల్ఫోన్లు, రూ.73వేలు నగదును స్వాధీనపర్చుకున్నారు. వాహనాల్లో డీజిల్ అయిపోవడంతో పేకాటరాయుళ్లను కాలినడకన పోలీస్ స్టేషన్ వరకు నడిపించారు. జంగారెడ్డిగూడెం సర్కిల్ పరిధిలో అవాంఛనీయ సంఘటనలకు ఎవరైనా పాల్పడితే చర్యలు తప్పవని సీఐ రాజేష్ హెచ్చరించారు. జీడిమామిడితోటలోని మారుమూల ప్రాంతాల్లో పేకాటలు, కోడిపందాలు నిర్వహిస్తే పాములు, విష కీటకాలు బారిన పడితే ఎవరు బాధ్యులని ఆయన తెలిపారు. ప్రతీ ఒక్కరూ కష్టపడి సంపాదపించుకోవాలి గాని అడ్డదారుల్లో నడవొద్దని ఆయన హెచ్చరించారు. ప్రజలకు ఏమైనా సమస్యలు వస్తే నేరుగా పోలీసులను సంప్రదించి న్యాయం పొందాలని సీఐ రాజేష్ హితవు పలికారు. ఈ దాడుల్లో ఎస్సై సాగర్బాబు, ఏఎస్సై సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు గోనె సంచులపై దృష్టి సారించండి

**-జిల్లాస్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశంలో కలెక్టర్ వెంకటేష్**




**ప్రభాతవార్త–ఏలూరు** : ధాన్యం కొనుగోలుకు సంబంధించి తమిళనాడు, కేరళా రాష్ట్రాల మాదిరిగా వన్ టైం యూజ్ గోనెసంచులను కొనుగోలు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ఆదేశించారు. శుక్రవారం ఏలూరు జిల్లాస్థాయి వ్యవసాయ సలహామండలి సమావేశం స్థానిక కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంకటేష్ మాట్లాడుతూ పిఎసిఎస్ లకు సుమారు రూ.30 కోట్ల జమచేయబడిన కమీషన్ మొత్తాన్ని ఉపయోగించి గోనె సంచులు కొనుగోలు చేయాలన్నారు. వచ్చే మంగళవారం 29వ తేదీన జిల్లాలో టాప్ 10 ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీలతో సమావేశం ఏర్పాటు చేయాలని పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజరు మంజూ భార్గవిని కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా గౌనెసంచుల కొనుగోలుకు సంబంధించి ఎక్కువ ధాన్యం కొనుగోలు ప్రాంతాలకు చెందిన దెందులూరు, ఉంగుటూరు నియోజకవర్గాల శాసన సభ్యులతో మాట్లాడాలని జిల్లా రైస్ మిల్లర్ల అసోషియేషన్ అధ్యక్షుడు ఆళ్ల సతీష్ చౌదరికి కలెక్టర్ సూచించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్ పర్సన్ వెజ్జు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నాన్ ఆక్వా జోన్ లో వ్యవసాయ భూమిని ఆక్వా జోన్ గా మార్చాలని, మిగిలిన ఆక్వా రైతులకు విద్యుత్ పై రాయితీ ఇవ్వాలని కోరగా ఏప్రిల్ నుంచి మత్స్యశాఖ ద్వారా రైతుల నుంచి ధరఖాస్తులు స్వీకరించడం లేదని సంబంధిత అధికారులు తెలియజేశారు. జిల్లా మత్స్యశాఖ అధికారి జివివి.సత్యనారాయణ మాట్లాడుతూ మత్స్యశాఖ కమీషనరు సూచనలు మేరకు రాష్ట్రంలో విద్యుత్ సబ్సిడీల సమస్యల పరిష్కారం కోసం ఈ–మత్యకార్ పోర్టల్ లో ఈ–ఫిష్ లో సర్వే దిద్దుబాట్లను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ నేపద్యంలో ఏలూరు జిల్లాకు చెందిన విలేజ్ ఫిషరీస్ అసిస్టెంట్లు ఇ–మత్స్యకార్ పోర్టల్ లో ఇ–ఫిష్ సర్వే దిద్దుబాట్లను అప్ లోడ్ చేశారన్నారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు వైఆర్కెపిఆర్.బాబ్జి, యలమర్తి నాగవెంకట సత్యనారాయణ, పల్లె రవీంద్రరెడ్డి, జిల్లా వ్యవసాయశాఖ అధికారి వై.రామకృష్ణ, ఉద్యానశాఖ డిడి ఎస్.రామ్మోహన్, ఇరిగేషన్ ఎస్ఇ కె.శ్రీనివాసరావు, ఎపిఎంఐపి పిడి పివిఎస్ రవికుమార్, ఎల్ డిఎం డి. నీలాద్రి, మార్క్ ఫెడ్ డియం సిహెచ్ ప్రసాద్ గుప్త, నాబార్డు డిడియం టి. అనిల్ కాంత్, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజరు కె. మంజూ భార్గవి, డిఎస్ఓ ఆర్ఎస్ఎస్ఎస్.రాజు, మార్కెటింగ్ ఎడి వి. మహేంద్రనాథ్, ఎపిసీడ్స్ టి.సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరులో ప్రారంభమైన ఎస్సై అభ్యర్థుల దేహదారుఢ్య పరీక్షలు



**ప్రభాతవార్త-ఏలూరు :** ఎట్టకేలకు సివిల్ పురుష మరియు స్త్రీల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ మరియు ఏపిఎస్పీ అర్ఎస్ఐ పురుష ఉద్యోగాలకు సంబంధించి దేహదారుఢ్య పరీక్షలు శుక్రవారం ఏలూరులోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో ప్రారంభమయ్యాయి. ఏలూరు రేంజ్ పరిధిలోని ఆరు జిల్లాలకు చెందిన అభ్యర్థులకు ఈనెల 25వ తేదీ నుండి సెప్టెంబర్ 9వ తేదీ వరకు ఏలూరులో నిర్వహించే ఈ దేహదారుఢ్య పరీక్షల్లో మొత్తం 9689 మంది అభ్యర్థులు పాల్గొననున్నారు. ఈ పరీక్షల్లో ఎటువంటి అంతరాయం లేకుండా ఉండేందుకు ఏలూరు రేంజ్ డీఐజీ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఏలూరు జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ ఎస్ శ్రీధర్ ల పర్యవేక్షణలో డిఎస్పీలు, సిఐలు, సబ్ ఇన్స్పెక్టర్ లతో పాటు సిబ్బంది పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేశారు. వర్షాకాలం కావడంతో ఈవెంట్ల నిర్వహణకు ఎటువంటి అడ్డంకులు తలెత్తకుండా ఉండేందుకు పోలీస్ శాఖ అవసరమైన రక్షణ చర్యలు సైతం తీసుకుంది. అదేవిధంగా ఈవెంట్ల నిర్వహణలో ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా ఉండేందుకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నారు. ఈవెంట్లు నిర్వహణలో భాగంగా మొదటి రోజైన శుక్రవారం ఎస్సై పరీక్షలకు హాజరైన అభ్యర్థులకు 100 మీటర్లు, 1600 మీటర్లు, ఎత్తు, ఛాతి మరియు బరువు విభాగాలలో పోటీలు నిర్వహించారు. ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎంజెవి.భాస్కర రావు, డిఎస్పీ నున్న మురళీకృష్ణ, డిటిసి డిఎస్పీ కె.ప్రభాకర రావు, విజయ్ పాల్, ఏలూరు రేంజ్ కార్యాలయం మేనేజర్ నాగ రాజు, పిఏ సాయిరాం, కార్యాలయ సిబ్బంది సతీష్, రత్నానంద్, శ్రీనివాస్ రెడ్డి, ఏఅర్ అర్ఐ పవన్ కుమార్, కృష్ణంరాజు, శ్రీకాంత్, ఇన్స్పెక్టర్ బి. అది ప్రసాద్, ఇన్స్పెక్టర్ రాంబాబు, ఎస్బి ఇన్స్పెక్టర్ ఎం సుబ్బారావు, ఏలూరు 3 టౌన్ ఇన్స్పెక్టర్ కోమాకుల శివాజీ, అర్ఎస్ఐ భాస్కర రావు, నాగేంద్ర, వెంకటేష్, సీఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నూజివీడు యువగళం పాదయాత్ర లో ఉద్రిక్తత

### పాదయాత్ర లో ప్రవేశించి వైసీపీకి వ్యతిరేకంగా నినాదాలు చేయవద్దన్న వైసీపీ కార్యకర్త వైసిపి కార్యకర్తకు దేహశుద్ధి చేసిన టిడిపి కార్యకర్తలు







నూజివీడు ఆగస్టు 25 ప్రభాతవార్త: నూజివీడు మండలం తుక్కులూరు గ్రామం వద్ద యువగళం పాదయాత్రలో శుక్రవారం ఉద్రిక్తత చోటు చేసుకుంది. టిడిపి కార్యకర్తలు పాదయాత్ర నిర్వహిస్తూ తుక్కులూరు నుంచి నూజివీడు వైపు వస్తూ ఉండగా వారికి ఎదురుగా వచ్చి సైకో పోవాలి అంటూ డిజే ఆపాలంటూ వైసీపీ నేతలు అంటూ వైసీపీ జండా ఊపి ఒక కార్యకర్త వారి మధ్యలోనికి వచ్చాడు. వెంటనే టిడిపి కార్యకర్తలు వైసీపీ కార్యకర్తను చితకబాది వైఎస్సార్సీపీ నాయకుడు పాలడుగు.విజయ్ కుమార్ ఇంటి పై రాళ్ళు విసిరారు. వైకాపా నాయకుల ప్రోత్బలంతోనే ఆ కార్యకర్త తమ పాదయాత్రకు అడ్డుగా వచ్చాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కారణంగానే ఆ నాయకుని ఇంటిపై కార్యకర్తలు దాడికి పాల్పడ్డారు. ఒకానొక దశలో రెండు వర్గాల వారు బాహాబాహీ గా తలపడ్డారు. పోలీసులు కలిసికట్టుగా కలసి దాడి జరగకుండా అడ్డుకున్నారు. వైసిపి, టిడిపి వర్గాల వారు ఒకరిపై మరొకరు దాడులు చేసుకోకుండా పోలీసులు వారిని చెదరగొట్టారు. రెండు బైక్ లు పాక్షికంగా ధ్వంసం కాగా పరిస్థితి ఉద్రుత్తం గా మారింది. ఒకానొక దశలో ఎవరు ఏం చేస్తున్నారో కూడా తెలియని పరిస్థితి నెలకొంది. పోలీసులు జోక్యం చేసుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. వైసిపి నాయకుడి ఇంటి భవన అద్దాలు పాక్షికంగా ధ్వంసం కాగా ఆ దృశ్యాలను మీడియా చిత్రీకరిస్తుండగా యువ గళం సిబ్బంది,మీడియా ఫోన్లు ను లాక్కున్నారు . పోలీసులు వారితో గొడవపడి ఫోన్లు తెచ్చి నూజివీడు సిఐ అంకబాబు మీడియా వారికి అందజేశారు. ఆ తర్వాత పోలీసులు ఇరువర్గాలని చదరగొట్టి పరిస్థితి అదుపులోకి తెచ్చారు. ఆ తర్వాత పాదయాత్ర ప్రశాంతంగా కొనసాగింది.

## నీల్ ఆర్మ్ స్ట్రాంగ్ వర్ధంతి



భీమవరం ఆగష్టు 25 ప్రభాతవార్త : శ్రీవిజ్ఞానవేదిక అధ్వర్యంలో వెంకట్రామ థియేటర్ కన్వెరెన్స్ హాల్లో ప్రపంచంలో మొట్టమొదటి సారిగా చంద్ర మండలం పై అడుగుపెట్టి చరిత్ర సృష్టించిన నీల్ ఆర్మ్స్ట్రాంగ్ వర్ధంతి నిర్వహించారు. తొలుతఆమ్స్ట్రాగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు గంటా సుందర్ కుమార్, న్యాయవాది ఉండపల్లి రమేష్ నాయుడు మాట్లాడుతూ ఆయన చంద్రుడిపై కాలుమోపి రెండున్నర గంటల సమయం సంచరించారని, ఆ సమయంలో మైకేల్ కాలిన్స్ కమాండ్ మాడ్యూల్ నందే ఉండి కక్ష్యలో పరిభ్రమించసాగరని, ఆర్మ్స్ట్రాంగ్ కు అంతరిక్ష యాత్రల గౌరవ పతాకం ప్రసాదింపబడిందని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ అపోలో-11 నింగికెగిసిన తరువాత ఆర్మ్స్ట్రాంగ్ గుండె లయ నిముషానికి 109 చొప్పున విపరీతంగా పెరిగిందని, అంతరిక్షంలో 8 రోజుల 14 గంటల 12 నిముషాలపాటు గడిపారని అన్నారు. కార్యక్రమంలో పర్వతరోహణకులు భట్టిప్రోలు శ్రీనివాసరావు, పులపర్తి శ్రీనివాస్, శ్రీను, రాము తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీర్ టిడ్కో గృహాల్లో నరకయాతన



పాలకొల్లు - ప్రభాతవార్త : చంద్రయాన్-3 సూపర్ సక్సస్. చంద్రుడిపై అడుగుపెట్టి ప్రపంచ దేశాలను అబ్బురపరిచింది. కానీ ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో చాలా ప్రాంతాల్లో అట్టడుగున ఉన్నామంటూ ప్రజాస్వామ్య వాదులు పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. ఇందుకు చక్కటి ఉదాహరణ పాలకొల్లు టిడ్కోగృహాలు వేలకు వేలు కట్టి ప్రభుత్వం విద్యుత్ మంచినీరు వసతి కల్పిస్తామని నమ్మించడంతో టిడ్కో గృహాలకు వచ్చినవారు ఇప్పుడు నరకయాతన పడుతున్నారు. వాడకపునీరు తాగునీళ్లను రెండూమూడు అంతస్తుల్లోకి బిందెలతో మోసుకువెళ్లడానికి పడుతున్న అవస్థలు అన్నీఇన్నీకావు.ఇటీవల దీపాల సమస్యను తీర్చినా మెయిన్రోడ్డులో ఇంకా కటికచీకటే తాండవిస్తోంది. ట్యాంకర్ రావడం లేటైతే కాలకృత్యాలు తీర్చుకోవడం కూడా కష్టమౌతోంది. వరలక్ష్మీవ్రతం సందర్భంగా వేళకు పూజ కూడా చేసుకోలేకపోయారు. దీంతో మహిళలు ఎమ్మెల్యే వద్ద తీవ్ర ఆవేదన వ్యక్తంచేసారు. జగన్ ప్రభుత్వం కనీసం టిడ్కో ఇళ్లకు నీటి సదుపాయాన్ని కూడా అందించలేని దుస్థితిలోవుందని ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు విమర్శించారు. ట్యాంకర్ నీళ్లతో ఎంతకాలం గడుపుతారని ప్రశ్నించారు. విద్యుత్శాఖ చుట్టూ తిరిగితే చివరకు దీపాలు వెలిగాయని మెయిన్రోడ్డుకు మాత్రం ఇంకా మోక్షం రాలేదన్నారు. టిడ్కో గృహాలకు అన్ని మౌలిక వసతులు కల్పించి ప్రభుత్వం నిజాయితీని చాటుకోవాలని కోరారు.

## నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే తలారి



ద్వారకా తిరుమల ప్రభాతవార్త : గ్రామంలోని పోలీస్ స్టేషన్ నుండి గుండుగోలనుకుంటా వెళ్లే రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం ఉదయం స్థానిక ఎమ్మెల్యే తలారి వెంకట్రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యత ప్రణామాలు పాటిస్తూ త్వరగా రహదారి నిర్మాణ పనులు పూర్తి చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ చిగురుపల్లి శామ్యూల్,ఇమ్మడి నాగబాబు,వైస్సార్సీపీ యువనేత బొండాడ వెంకన్న బాబు,ద్వారకాతిరుమల సొసైటీ అధ్యక్షులు గుర్రాల లక్ష్మణ్,మానుకొండ సుబ్బారావు, షేక్ అన్సారీ బాషా,తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ధ్యేయం



పోడూరు (పాలకొల్లు ), ఆగస్టు 25, ప్రభాత వార్త : బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్ఆర్సిపి ప్రభుత్వమని పాలకొల్లు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ గుడాల గోపి అన్నారు.శుక్రవారం మండలంలోని టిడ్కో ఇళ్లను ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా గుడాల గోపి మాట్లాడుతూ నివాసం ఉంటున్నా ప్రజలను తమ సమస్యలు అడిగి తెలుసుకుని, త్వరితగతిన పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ , గుణ్ణం నాగబాబు, పాలకొల్లు పట్టణ అధ్యక్షుడు చందక సత్తిబాబు, ఇంచార్జిలు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## చిన్న తిరుపతి ఆలయ ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ గా శ్రీనివాసరావు



ద్వారకా తిరుమల ప్రభాతవార్త :వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్గా తాడేపల్లిగూడెం పట్టణానికి చెందిన గౌడ సంఘం నాయకుడు శ్రీనివాసరావు నియమితులయ్యారు. శుక్రవారం ఉదయం ఆయన డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ ను క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి దుష్యాలువాతో సత్కరించారు. తనపై ఎంతో నమ్మకముతో ఈ పదవి ఇచ్చిన డిప్యూటీ సీఎం కు కృతజ్ఞతలు తెలుపుతూ దేవస్థానం బోర్డ్ అభివృద్ధికి కృషి చేస్తానని శ్రీనివాసరావు తెలిపారు.

## ప్రభుత్వ భవనాలు సెప్టెంబర్ 30 కల్లా పూర్తి చెయ్యండి ఎంపీపీ బొండాడ మోహిని వెంకన్న బాబు



ద్వారకా తిరుమల ప్రభాతవార్త : మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు పంచాయతీ రాజ్ శాఖ ఉన్నత అధికారులతో కలసి మండల పరిధి లో నిర్మిస్తున్న ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణాలు,జగనన్న పాల వెల్లువ,గృహ నిర్మాణం,ఓ టి ఎస్, గురించి చర్చించారు.ఈ సందర్భంగా ఎంపీపీ బొండాడ మోహిని వెంకన్నబాబు మాట్లాడుతూ సచివాలయ పరిధిలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న గ్రామ సచివాలయ భవనాలు,రైతు భరోషా కేంద్రాలు,విలేజ్ హెల్త్ క్లినిక్ లు,డిజిటల్ లైబ్రరీలు భవనాలు సెప్టెంబర్ 30 నాటి పూర్తి చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశించారని తెలియజేశారు.అలాగే గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేయడం తోపాటు గ్రామ సచివాలయాలు,రైతు భరోసా కేంద్రాలు,వైయస్సార్ హెల్త్ క్లినిక్ ల నిర్మా ణానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని,ఈ భవనాలనువేగవంతంగా పనులను పూర్తి చేయాలని అన్నారు.బిల్లులకు సంబంధించి ఎట్టి పరిస్థితుల్లోనూ పెండింగ్ లో లేకుండ అప్లోడ్ చేయాలనన్నారు. మండలం లో ప్రస్తుతం వివిధ దశలలో భవనాలు నిర్మాణా పనులు జరుగుతున్నాయని,వీటిని వెంటనే వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.జగనన్న పాలవెల్లుకు సంబంధించి వీఆర్వోలు, గ్రామ వాలంటీర్లు సమన్వయం తో రిజిస్ట్రేషన్ లు పూర్తి చేయాలని ఆదేశించారు. నవరత్నాలు పెదలందరికి ఇళ్ల పథకం ద్వారా ఇళ్లకు అర్హులైన పెదలందరికి ఇళ్ల మంజూరు చేయడం జరిగిందని, లబ్ధిదారులు గృహాలు నిర్మించు కొనేల గృహ నిర్మాణం సంస్థ అధికారులు,సచివాలయ సిబ్బంది అందురు సమన్వయం చేసుకొని పని చేసి ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని, అదేవిదంగా ఓ టి ఎస్ పెండింగ్ లో ఉన్న వాటిని కూడా పూర్తి చేయాలని సంబందితా అధికారులని ఆదేశించారు.త్వరలోనే మండల వ్యాప్తంగా పూర్తయిన నూతన భవనాలను స్థానిక శాసనసభ్యులు వారు దృష్టికి తీసుకువెళ్లి జిల్లాలోని మంత్రులు ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి పెద్ద ఎత్తున ప్రారంభోత్సవాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు.

## వార్డు సభ్యులు కప్పల ను అభినందించిన రంగనాథ రాజు



మార్టేరుఆగస్టు 25, ప్రభాత వార్త : మండలంలోని మార్టేరు గ్రామ పంచాయితీ ఉప ఎన్నికల్లో 14వ వార్డు కు అత్యధిక మెజారిటీతో గెలుపొందిన వైస్సార్సీపీ పార్టీ అభ్యర్థి కప్పల అనంత లక్ష్మీ నరసింహను ఆచంట నియోజకవర్గ శాసనసభ సభ్యులు మరియు వైస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు చెరుకువాడ శ్రీ రంగనాథ రాజు తూర్పు పాలెం క్యాంప కార్యాలయంలో శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు అభివృద్ధి కి కృషి చేయాలని కోరారు. అలాగే వార్డు ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండాలని కోరారు. అలాగే ఈ విజయానికి కృషి చేసిన గ్రామ వైస్సార్సీపీ సమన్వయ కమిటిని ప్రత్యేకముగా అభినందించారు. ఇదే విధంగా ఈ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో వైస్సార్సీపీ పార్టీ అభివృద్ధి కి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ సమన్వయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎండిఓ



ఆగిరిపల్లి ఆగస్టు 25 ప్రభాతవార్త : స్థానిక కొండ కాలనీలోని అంగన్వాడీ కేంద్రాన్ని ఎండిఓ శంకర్రావు శుక్రవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అంగన్వాడి కేంద్రంలోని రికార్డులు పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వారికి రెగ్యులర్గా ఐరన్ డ్రాప్స్ ఇవ్వాలని గర్భవతులకు న్యూట్రల్ ఫుడ్ అందేలా చూడాలని అంగన్వాడీ

## కనకదుర్గ ఆలయంలో ప్రత్యేక పూజలు



ఆగిరిపల్లి ఆగస్టు 25 ప్రభాతవార్త : స్థానిక కనకదుర్గ ఆలయంలో శుక్రవారం మానవ హక్కుల అవగాహన సంఘం వ్యవస్థాపక జాతీయ చైర్మన్ కాసులకోనై జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక వ్యాగ్ర లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో కోనయ్య పుట్టినరోజు పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చైర్మన్ ప్రత్తిపాడు సురేష్ కుమార్ నూజివీడు డివిజన్ చైర్మన్ ముసునూరు సతీష్ కుమార్, పలువురు గ్రాసభ్యులు పాల్గొన్నారు.

## క్రైస్తవుల అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తా : మాజీ మంత్రి ఆళ్ల నాని



ప్రభాతవార్త-ఏలూరు : క్రైస్తవ సంఘాల అభివృద్ధికి తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని మాజీ ఉప ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సిపి ఏలూరు జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే ఆళ్ల నానిని అన్నారు. ఏలూరులోని ఆళ్ల నాని క్యాంపు కార్యాలయంలో క్రైస్తవ సంఘాల ప్రతినిధులు ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలువురు క్రైస్తవ సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ ఏలూరులో సుమారు 60 వేల మంది క్రైస్తవులు ఉన్నారని, ప్రస్తుతం నగరంలో ఉన్న క్రైస్తవ సమాధుల తోటలో దహన సంస్కారాలు చేసేందుకు స్థలం సరిపోవడం లేదని, అందువల్ల క్రైస్తవుల సమాధుల దహన సంస్కారాలకు అవసరమైన స్థలం మంజూరు చేయాల్సిందిగా ఆళ్ల నానికి వినతిపత్రం అందజేశారు. దీనిపై స్పందించిన ఆళ్ల నాని క్రైస్తవుల అభివృద్ధికి ప్రభుత్వం తరపున సహాయ సహకారాలు అందించడంతో పాటు క్రైస్తవ సమాధులతోట ఏర్పాటుకు వెంటనే భూసేకరణ కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి స్థలం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.


**పంజాబ్ నేషనల్ బ్యాంక్**
(భారత ప్రభుత్వ రంగ సంస్థ) ... విశ్వాశానికి మరో పేరు !

**CIRCLE SASTRA CENTRE : VIZAG**
డి.నెం.9-13-45/2/9/1, 8వ అంతస్తు, ఎంవిఆర్ వినాయగర్ సెంటర్, విఐపి రోడ్డు, విశాఖపట్నం-530003.
ఫోన్ : 81144 35036, E-Mail: cs8333@pnb.co.in

**స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన**

(సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్థుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ, యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, దిగువ సెక్యూర్డు క్రెడిటార్ గారికి తనఖా ఉంచిన / ఛార్జిలో ఉన్న స్థిరాస్తులను నిర్మాణాత్మకంగా / భౌతికంగా / లాంఛనాత్మకంగా బ్యాంకు అధీకృత అధికారిగారు సెక్యూర్డు క్రెడిటార్ గారు స్వాధీనత తీసుకుని వాటిని **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై"** దిగువ పట్టికలో తెలిపిన తేదీలలో బ్యాంకు / సెక్యూర్డు క్రెడిటార్ గారు సదరు ఋణగ్రహీత(లు) / హామీదారు(లు) నుండి రావలసిన బకాయిలను వసూలు నిమిత్తం ఈ నోటీసు జారీచేస్తున్నారు. ప్రతి ఆస్తికి ఎదుట దిగువ పట్టికలో రిజర్వు ధర & ధరావత్తు వివరములు తెలుపబడినవి.

**1) బ్రాంచ్ ఆఫీస్: పంజాబ్ నేషనల్ బ్యాంక్, భీమవరం : ఋణగ్రహీత పేరు/బ్యాంకుకు మొత్తం బకాయిలు: శ్రీ కోమందూరి వెంకట నరసింహాచార్యులు, తండ్రి : రామానుజాచార్యులు (అకౌంట్ నెం.4930008600000365)**, ఇంటి నెం.1-86, రాజా వీధి, పోస్ట్ ఆఫీస్ దగ్గర, గణపవరం మండలం, ముగ్గుల, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534197. **హామీదారు: శ్రీ వత్సవాయి శ్రీనివాస రాజు,** ఇంటి.నెం.27-3-85, నేతాజి వీధి, కృష్ణ ఎన్క్లేవ్, శ్రీరామ్పురం, భీమవరం-534202, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్. **డిమాండ్ నోటీసు తేది.07-04-2022, బకాయి మొత్తం: తేది.31-03-2022 నాటికి రూ.46,30,372.14 పై.** (అక్షరాల నలభై ఆరు లక్షల ముప్పై వేల మూడు వందల డెబ్బై రెండు రూపాయల పద్నాలుగు పైసలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి. (డిమాండ్ నోటీసు తరువాత ఏవైనా చెల్లింపు ఉన్న యెడల మినహాయించబడును).
**లాంఛనాత్మక స్వాధీనతా తేది : 24-06-2022**

| బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 11-09-2023, సాయంత్రం 4 గం॥ల లోపు | బిడ్ పెంపుదల మొత్తం : 50,000/- |
|---|---|

**ఇ -వేలం తేది మరియు సమయం : 12-09-2023 ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు**

| సెక్యూరిటీ / ఆస్తుల వివరాలు మరియు ఆస్తుల యజమాని / తనఖా పెట్టిన వ్యక్తి పేరు | రిజర్వు ధర | బయానా (ఇఎమ్డి) |
|---|---|---|
| **శ్రీ కోమందూరి వెంకట నరసింహాచార్యులు, తండ్రి : రామానుజాచార్యులు గారి పేరున గల ఆస్తి:** పశ్చిమ గోదావరి జిల్లా, గునుపూడి ఎస్ఆర్ఓ, పాలకోడేరు మండలం, గొల్లలకోడేరు గ్రామం, ఆర్.ఎస్.నెం.118, సవరించిన ఆర్.ఎస్.నెం.118/1 లోని ఎ.4.03 సెంట్లు, దీనిలో ఎ.1.88 సెంట్లు, దీనిలో దక్షిణం వైపు 6195.2 చ॥గ॥లు, దక్షిణం వైపు 2178 చ॥గ॥లు దీనిలో సమీప డోర్ నెం.2-19తో ఉన్న 726 చ॥గ॥ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం. **(సేల్ డీడ్ నెం.6322/2017, తేది.21-12-2017). ఆస్తినకు హద్దులు: తూర్పు:** ఈ ఆస్తి ఉమ్మడి దారి, **దక్షిణం:** వత్సవాయి సుబ్బరాజు కమల ఎడ్యుకేషనల్ సొసైటీ భీమవరం యొక్క భూమి, **పడమర:** వత్సవాయి సుబ్బరాజు కమల ఎడ్యుకేషనల్ సొసైటీ భీమవరం యొక్క భూమి, **ఉత్తరం:** కట్టా భాస్కర సౌజి యొక్క స్థలములు. | రూ. 88.10 లక్షలు | రూ. 8.81 లక్షలు |

సెక్యూర్డ్ క్రెడిటర్ వారికి తెలిసినంత వరకు ఉన్న ఎన్కంబరెన్స్ వివరములు : బ్యాంక్ రికార్డ్స్ ప్రకారం ఏవిధమైన ఎన్కంబరెన్స్ లేవు

**2) బ్రాంచ్ ఆఫీస్: భీమవరం : ఋణగ్రహీత పేరు/బ్యాంకుకు మొత్తం బకాయిలు: వెంకటపట్టాప్ రమణ, (అకౌంట్ నెం. 493000NC00000939 )**, భర్త : శ్రీ వి. పెంటయ్య, ఇ.నెం.7-32/2, కువ్వాడ పుంత, ఆంజనేయ స్వామి గుడి దగ్గర, భీమవరం - 534134, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్. **శ్రీ వెంకటపట్టాప్ వెంకటేష్,** ఇ.నెం.7-32/2, కువ్వాడ పుంత, ఆంజనేయ స్వామి గుడి దగ్గర, భీమవరం - 534134, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్. **హామీదారులు : శ్రీ మురపాక ఏసుబాబు,** 9-1-10/2, మారుతి నగర్, రజకులపేట, భీమవరం, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్ - 534201. **గుండపునేని లక్ష్మీ నరసింహారావు,** 2-2-17, ఫ్లాట్ నెం.601, ఘరొండ మల్హాత్ అపార్ట్మెంట్స్, డిడి కాలనీ, బాగ్ అంబర్పేట, హైదరాబాద్ - 500013, తెలంగాణ.
**డిమాండ్ నోటీసు తేది.15-02-2022, బకాయి మొత్తం: తేది.31-03-2021 నాటికి రూ.21,76,878.77 పై** (అక్షరాల ఇరవై ఒక్క లక్షల డెబ్బై ఆరు వేల ఎనిమిది వందల డెబ్బై ఎనిమిది రూపాయల డెబ్బై ఏడు పైసలు మాత్రమే) తదుపరి వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి. (డిమాండ్ నోటీసు తరువాత ఏవైనా చెల్లింపు ఉన్న యెడల మినహాయించబడును).
**లాంఛనాత్మక స్వాధీనతా తేది : 24-06-2022**

| బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 11-09-2023, సాయంత్రం 4 గం॥ల లోపు | బిడ్ పెంపుదల మొత్తం : 10,000/- |
|---|---|

**ఇ -వేలం తేది మరియు సమయం : 12-09-2023 ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు**

| సెక్యూరిటీ / ఆస్తుల వివరాలు మరియు ఆస్తుల యజమాని / తనఖా పెట్టిన వ్యక్తి పేరు | రిజర్వు ధర | బయానా (ఇఎమ్డి) |
|---|---|---|
| ఆంధ్రప్రదేశ్, పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం మండలం, కొవ్వాడ అన్నవరం గ్రామం, అసెస్మెంట్ నెం.711, ఫ్లాట్ నెం.34, అర్.ఎస్.నెం.1, 120/2 లోని డి.నెం.7-32/2తో గల ఆర్సిసి రూఫ్ క్రింది అంతస్తు నివాస భవనం. **(సేల్ డీడ్ నెం.6180/2017, తేది.17.11.2017) హద్దులు: తూర్పు :** ఫ్లాట్ నెం.35 లోని స్థలం, **పడమర :** 20 అ॥ల వెడల్పు లే అవుట్ రోడ్డు, **ఉత్తరం :** ఫ్లాట్ నెం.23 లోని స్థలం, **దక్షిణం:** దాసిక గంగాధర శాస్త్రి గారి స్థలం. | రూ. 31.37 లక్షలు | రూ. 3.13 లక్షలు |

సెక్యూర్డ్ క్రెడిటర్ వారికి తెలిసినంత వరకు ఉన్న ఎన్కంబరెన్స్ వివరములు : బ్యాంక్ రికార్డ్స్ ప్రకారం ఏవిధమైన ఎన్కంబరెన్స్ లేవు

**నియమ నిబంధనలు:**
1. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్సు 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును.
2. ఆస్తులను **'ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నవో అదే పద్ధతిపై"** విక్రయించబడతాయి.
3. అధీకృత అధికారి గారి వద్దగల పైన తెలిపిన షెడ్యూలులోని సెక్యూర్డు ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరముల మేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటలకు అధికృత అధికారి గారి సమాధానం తెలుపవలసిన అవసరం లేదు.
4. అమ్మకం ఇ-వేలం పోర్టల్ https://www.mstcecommerce.com ద్వారా ఆన్లైన్లో దిగువ సంతకందారు పైన తెలిపిన తేదీలలో ఉదయం 10.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు నిర్వహించబడును.
5. అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయజేసి www.ibapi.in, www.mstcecommerce.com, https://eprocure.gov.in/epublish/app & www.pnbindia.in వెబ్సైటులు చూడవలెను.

తేది : 24-08-2023
ప్రదేశం : విశాఖపట్నం

**SARFAESI చట్టం 2002 లోని రూలు 8(6) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన**


సం/- అధీకృత అధికారి
పంజాబ్ నేషనల్ బ్యాంక్


## యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పనే ధ్యేయంగా కృషి చేస్తున్న సీఎం జగన్ : ఎమ్మెల్యే కొటారు ఉద్ఘాటన



**ప్రభాతవార్త-ఏలూరు :** నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ధ్యేయంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నట్లు దెందులూరు శాసనసభ్యులు కొఠారి అబ్బయ్య చౌదరి తెలిపారు. శుక్రవారం వట్లూరు సర్ సిఆర్ రెడ్డి ఇంజనీరింగ్ కాలేజీ ఆవరణలో సంయుక్త ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడాప్ మరియు జిల్లా ఉపాధి కార్యాలయం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని దెందులూరు శాసనసభ్యులు కొఠారి అబ్బయ్య చౌదరి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి మాట్లాడుతూ ప్రైవేటు కంపెనీలో యువత ఉద్యోగాలు పొందడానికి, ప్రైవేటు కంపెనీలతో ప్రభుత్వం సంప్రదించి రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా జాబ్ మేళా నిర్వహించి తద్వారా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. నిరుద్యోగులకు విద్యతో పాటు నైపుణ్యాలు ఉండాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఏర్పాటు చేసి దీని ద్వారా స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రాములు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు ధైర్యంగా ఇంటర్వ్యూకి భయం లేకుండా ఆత్మవిశ్వాసంతో, ధృడ సంకల్పంతో ఇంటర్వ్యూలో పాల్గొని జాబ్ పొందాలని ఆకాంక్షించారు. అవకాశాలు ఉన్నచోటే మనం వెళ్లి అనుభవం సంబంధించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. తాను మొదట రూ. 10,000 జీతంతోనే ఉద్యోగం మొదలు పెట్టి రూ.32 లక్షలు సంపాదించే స్థాయికి చేరుకుని సేవ చేయాలనే సంకల్పంతో రాజకీయాల్లోకి వచ్చానని చెప్పారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు అనుభవం సంపాదించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఫేస్ బుక్, ఓయో రూమ్స్, రిలయన్స్ వంటి కంపెనీలు ఆ విధంగా ప్రారంభమైనవేనని అన్నారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఇ.తమ్మాజీరావు మాట్లాడుతూ ఈ జాబ్ మేళా నందుహీటరో డ్రగ్స్, గ్రీన్ టెక్ ఇండస్ట్రీస్, కియా ఇండియా మోటార్స్, ఎన్ఎస్ ఇన్స్ట్రుమెంట్స్, అరబిందో ఫార్మా, టి సి ఎల్, యాక్సిస్ బ్యాంక్, ఐసిఐసిఐ బ్యాంక్, నవత ట్రాన్స్పోర్ట్, వీల్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వంటి 34 బహుళ కంపెనీల ప్రతినిధులు మరియు 1662 మంది నిరుద్యోగ యువత హాజరు కాగా 665 మంది నేరుగా ఉపాధి పొందారని వివరించారు. ఉద్యోగ అవకాశాలు పొందిన యువతకు 10,000 నుండి 45,000 జీతం వుంటుందని చెప్పారు. జిల్లా పరిషత్ చైర్మన్ గంట పద్మశ్రీ ప్రసాద్ మాట్లాడుతూ ఇటువంటి జాబ్ మేళాలు స్థానిక యువత జీవితంలో స్థిరపడటానికి ఎంతగానో దోహదపడతాయని చెప్పారు. నైపుణ్యాభివృద్ధి మరియు శిక్షణా సంస్థ ద్వారా గ్రామీణ యువతకు నైపుణ్యత పెంపొందించడానికి మన ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలోను ఒక స్కిల్ హబ్ సెంటర్లు ఏర్పాటు చేయబోతున్నట్టు తెలిపారు. ఉద్యోగాలు పొందిన అభ్యర్దులకు అభినందనలు తెలిపి వారికి ఆఫర్ లెటర్లు చైర్మన్ పద్మశ్రీ అందించారు. ఈ కార్యక్రమంలో డిఎస్డిఓ, ఎపిఎస్ఎస్ డిసి గంట సుధాకర్, సిఆర్ రెడ్డి కాలేజీ కరస్పాండెంట్ హరికృష్ణ రాజు, ప్రిన్సిపాల్ కె.వెంకటేశ్వర రావు, జిల్లా ఉపాధి అధికారి మధుభూషణ్, సీడాప్ జేడియం పార్ధ సారధి, ఎంసిఎస్ వైపి ప్రవీణ్, సెట్ వెల్ సిఇఓ మెహ రాజా, దెందులూరు ఎంపిపి సుమలత, పెదపాడు ఎంపిపి రత్న కుమారి, పెదవేగి ఎంపిపి తాత కుమార్, దెందులూరు జెడ్పిటిసి లీల నవకాంత్, పెదవేగి జెడ్పిటిసి విజయ్ బాబు, పెదపాడు జెడ్పిటిసి రవిబాబు, ఎఎంసి చైర్మన్ అప్పన్న ప్రసాద్, పెదపాడు ఎంపిడిఓ నిర్మల జ్యోతి, పెదవేగి ఎంపిడిఓ జిఆర్.మనోజ్, నైపుణ్యాభివృద్ధి సంస్థ సిబ్బంది మరియు కళాశాల సిబ్బంది, యువకులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభోత్సవాలు..



ఉండి. ఆగస్టు25. ప్రభాత వార్త : ఈనెల 26 తేదీన మండల పరిధిలోని మహాదేవపట్నం గ్రామంలో నూతన సచివాలయ ,రైతు భరోసా కార్యాలయాలు ప్రారంభించినట్లు వైఎస్ఆర్సిపి ఉండి నియోజకవర్గ ఇన్చార్జ్ నరసింహారాజు తెలిపారు . ఈ మేరకు శుక్రవారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు.మహాదేవపట్నం గ్రామంలో కోటి 30 లక్షల వ్యయంతో నిర్మించిన సచివాలయం1, సచివాలయం 2, రైతు భరోసా 1,2, కేంద్రాలనుఉదయం 9గంటలకు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ప్రారంభించినట్లు నరసింహారాజు వెల్లడించారు .కావున సమయానికి వైసిపి కార్యకర్తలు ,నాయకులు ,ప్రజాప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు .

## మార్టేరు గ్రామదేవత కు వెండి సూత్రాలు బహుకరణ



పెనుమంట్ర, ఆగస్టు-25, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు గ్రామదేవత పోలేరమ్మకు వరలక్ష్మి వ్రతం సందర్భంగా శుక్రవారం వెండి సూత్రాలు బహుకరించినట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు వెలగల చైతన్య ప్రసాద్ రెడ్డి (చిన బాబు) తెలిపారు. ఈ వెండి సూత్రాలు దాత కొనాల వెంకట రెడ్డి రాధా మణి దంపతులు స్వయంగా అమ్మవారికి వేసారని తెలిపారు. వీరికి చిన బాబు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అలాగే వారికి అమ్మ వారి దీవెనలు ఎప్పుడు ఉంటాయని తెలిపారు. శ్రావణ శుక్రవారం సందర్భంగా మార్టేరు శివరావు పేట కనకదుర్గమ్మ ను ప్రత్యేక అలంకరణ చేశారు. పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు అమ్మవారి గాజులు, జాకెట్ ముక్కలు,ప్రసాదం పంపిణీ చేశారు. కమిటీ సభ్యులు దగ్గర నుండి ఏర్పాట్లు చూసు కున్నారు.

## సత్యవరంలో భవిష్యత్తు కు గ్యారంటీ - యువనాయకులు పితాని వెంకట్



పెనుమంట్ర, ఆగస్టు-25, ప్రభాతవార్త: పెనుమంట్ర మండలం సత్యవరం గ్రామంలో భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంపై శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మాజీ మంత్రి ,టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు పితాని సత్యనారాయణ తనయుడు యువ నాయకులు పితాని వెంకట్ మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వస్తే తల్లికి వందనం పేరిట ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంత మంది చదువుకోవడానికి ఏటా రూ.15 వేల చొప్పున అందిస్తామని హామీ ఇచ్చారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్న నేపథ్యంలో మహిళల ఆర్థిక పరిపుష్టి కోసం నెలకు రూ.1500/- అక్కౌంట్లలో వేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చిన విషయాన్ని వెంకట్ గుర్తు చేశారు. యువగళం పేరిట నిరుద్యోగ యువతకు నెలకు రూ.3.00 వేలు భృతితో పాటు రానున్న ఐదేళ్లలో 20 లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత తెలుగుదేశం ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అపోహాలు నమ్మవద్దు.....

లింగపాలెం ప్రభాతవార్త ఆగస్టు 24: చింతలపూడి నియోజకవర్గంలో ధర్మాజీ గూడెం పంచాయతీ మీదుగా చింతలపూడి మండల హెడ్ క్వాటర్ వరకు కూడా నారా లోకేష్ గారి తలపెట్టిన యువగళం మహా పాదయాత్రకు ప్రతి ఒక్కళ్ళు హాజరయ్యి పాదయాత్రతో లోకేష్ గారికి ప్రజలకు సమస్యలు తెలియజేయాలని, అలాగే చింతలపూడి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఇంకా ఖరారు కాలేదని సోషల్ మీడియాలో వస్తున్న ఏ అపోహాలు ఎవరు నమ్మవద్దని అధిష్టానమే తుది నిర్ణయమని తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఎవరికి టికెట్ ఇచ్చిన ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలని కష్టపడే ప్రతి వ్యక్తిని తెలుగుదేశం పార్టీ అధిష్టానం గుర్తిస్తుందని కష్టపడే వారిని చింతలపూడి నియోజకవర్గ అభ్యర్థిగా ప్రకటిస్తారని, సమావేశంలో తెలియజేసిన చింతలపూడి నియోజకవర్గ పరిశీలకులు కోళ్ల నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు ఘంటా మురళి రామకృష్ణ



మాజీ జెడ్పిటిసి ఉత్త సాయి సత్య వరప్రసాద్ మండల పార్టీ అధ్యక్షులు గరిమల చలపతిరావు టిడిపి నాయకులు మరియు స్థానిక సర్పంచ్ ముసునూరు రాము మాజీ ఎంపీపీ మోరంపూడి మల్లికార్జునరావు నాయకులు గారపాటి నాగ బుద్ధ వరప్రసాద్ టిడిపినాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## ఎస్.ఆర్.కె.ఆర్.కాలేజీ బోసన్ మోటార్స్ తోఎం.ఓ.యు.



భీమవరం ఆగస్టు 25 ప్రభాతవార్త : ఎలక్ట్రిక్ వాహనాల తయారీ రంగంలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన బోసన్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థతో ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ డిపార్ట్మెంట్ ఎం ఓ యు కుదుర్చుకుంది. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సాగి రామకృష్ణ నిశాంత్ వర్మ, బోసన్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ డైరెక్టర్ సూరి భూపతి రాజుతో కళాశాల మేనేజ్మెంట్ మీటింగ్ హాల్లో శుక్రవారం ఎం ఓ యు కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా భూషణ్ మోటార్స్ డైరెక్టర్ సూరి భూపతి రాజు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సాగి రామకృష్ణ నిశాంత్ వర్మ మాట్లాడుతూ ఎలక్ట్రిక్ వాహనాలు తయారీలోనూ, తేలికపాటి వాహనాల తయారు చేయడంలోనూ ఎలక్ట్రిక్ వాహనాలకు సంబంధించిన బ్యాటరీల అభివృద్ధి చేయటంలోనూ ప్రసిద్ధి చెందిన సంస్థతో ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు ఇంటెన్షిప్ , వర్క్ షాప్ లోను వివిధ విభాగాలలో విద్యార్థులకు అధ్యాపకులకు శిక్షణ అందించడం వంటి ఉపయోగకరమైన అంశాలు ఒప్పందంలో ఉన్నాయన్నారు పరిశ్రమలు విద్యాసంస్థల అనుబంధంలో ఇటువంటి ఒప్పందాలు విద్యార్థులకు ఎంతగానో దోహద పడతాయన్నారు. అమెరికాలోని ప్రముఖ స్టార్టర్ కంపెనీగా పేరుపొందిన ఈ సంస్థ భారత దేశంలో చెన్నై తిరుపతిలో కూడా ఉత్పత్తి కేంద్రాలు నడుపుతుంది అన్నారు. ఈ సందర్భంగా ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగం హెడ్ డాక్టర్ బి.ఆర్.కె వర్మ మాట్లాడుతూ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగ ఉంటుందన్నారు. కార్యక్రమంలో కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణమరాజు, ట్రిబుల్ ఈ ఈ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ పి. కాంతారావు, శ్రీనివాస్, డాక్టర్ శివరామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు మహాకవుల రచనలు యుగాంతం వరకు చిరస్మరణీయం



భీమవరం ఆగస్టు 25 ప్రభాతవార్త : తెలుగు మహాకవుల రచనలు యుగాంతం వరకు చిరస్మరణీయమని పలువురు వక్తలు అన్నారు. శ్రీ విజ్ఞాన వేదిక, కేజీఆర్ఎల్ కళాశాల తెలుగు శాఖ సంయుక్త అధ్వర్యంలో కళాశాలలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలను, భాషోద్యమ నాయకులు గిడుగు రామమూర్తి జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలుగు మహాకవుల చిత్రపటాల ప్రదర్శన నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మెంటే హరినాథ్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే శ్రీరామ చంద్రమూర్తి మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల తెలుగు శాసనాల లిపిలో తెలుగు భాష కనిపించిందని, అటువంటి తెలుగు భాషకు ప్రపంచంలోనే గుర్తింపు ఉందని, ఈ భాషను ప్రాచీన భాషగా గుర్తించాలని అన్నారు. తెలుగు పండితులు కలిగొట్ల గోపాలశర్మ మాట్లాడుతూ తెలుగు భాష అనంతమైనదని, జీవనది లాంటిదని, భావ వ్యక్తీకరణకు భాషా ముఖ్యమని, అటువంటి భాషల్లో తెలుగు భాష మధురమైనదని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ కళాశాలలో రెండో సంవత్సరం డిగ్రీ విద్యార్థులకు కవితల పోటీలు నిర్వహించామని, బిజీలి, అనిల్ ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించారని, 29న బివి రాజు పార్క్ లోని తెలుగు తల్లి విగ్రహం వద్ద ముగింపు వేడుకల్లో బహుమతులను అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో తెలుగు శాఖాధిపతి నాచు శ్రీవల్లి, కళారంజని అధ్యక్షులు జవ్వది శ్రీనివాస్, అరసవల్లి సుబ్రహ్మణ్యం, మెంటే పూర్ణచంద్రరావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కే గంగాధర్ రావు, కే చాయ, జ్యోతి విద్యార్థులు పాల్గొన్నారు.

## వైయస్సార్ సిపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా
### మన్యం సూరిబాబు జిల్లా కార్యదర్శిగా మద్దిపాటి ఫణీంద్ర





నిడదవోలు ఆగస్టు 25 (ప్రభాతవార్త) :వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కమిటీ ప్రకటించిన తూర్పుగోదావరి జిల్లా కమిటీలో జిల్లా ప్రధాన కార్యదర్శిగా నిడదవోలు మండలానికి చెందిన మాజీ ఎంపీపీ మన్యం సూరిబాబు కార్యదర్శిగా నిడదవోలు పట్టణ వైఎస్సార్సీపీ అధ్యక్షులు గా సుదీర్ఘకాలం గా సేవలందిస్తున్న మద్దిపాటి ఫణీంద్ర రాష్ట్ర నాయకత్వం నియమించడం పట్ల పలువురు వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మిత్రులు శ్రేయోభిలాషులు అభినందనలు తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన మన్యం సూరిబాబు వైఎస్సార్సీపీ నిడదవోలు మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడిగా సేవలందించి పార్టీ నిర్మాణానికి పార్టీ బలోపేతానికి విశేష సేవలు అందించారు. జిల్లా కార్యదర్శిగా నియమితులైన మద్దిపాటి ఫణీంద్ర సుదీర్ఘకాలం పట్టణ అధ్యక్షుడిగా పార్టీ నిర్మాణానికి పార్టీ బలోపేతానికి విశేష సేవలు అందించారు. వీరి నియామకం పట్ల పార్టీ శ్రేణులు అభినందనలు తెలిపారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం

కామవరపుకోట, ఆగస్టు 25, ప్రభాతవార్త. : మదర్ థెరిస్సా జయంతోత్సవంలో భాగంగా శుక్రవారం కొత్తూరు సెయింట్ మదర్ థెరిస్సా యూత్ ఆధ్వర్యంలో ఏలూరు విజన్ కంటి ఆసుపత్రి వారి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ వైద్య శిబిరాన్ని కామవరపుకోట సర్పంచ్ కర్రి పోతు అనూష భాగ్యరాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అనూష భాగ్యరాజ్ మాట్లాడుతూ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో ఇటువంటి బృహత్తర కార్యక్రమాలను చేపట్టడం సంతోషకరమన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేసి ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ సందర్భంగా వైద్య శిబిరానికి వచ్చిన రోగులకు ఉచిత కంటి పరీక్షల నిర్వహించి మందులు, కళ్ళజోళ్లను పంపిణీ చేశారు.



కార్యక్రమంలో ఫాదర్లు గోగు పీటర్ ప్రసాద్, కుచ్చుల పార్టీ ప్రతాప్, శివాలయం సెక్రటరీ బొంతు మనోజ్, యూత్ సభ్యులు సౌజయ్, సుధాకర్, వెంకటేష్, శేఖర్, బాలాజీ, సుందర్, రమేష్

## చేబ్రోలు జగనన్న కాలనీ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



నిడమర్రు, ఆగస్టు 25, ప్రభాతవార్త : ఉంగుటూరు మండలం చేబ్రోలు గ్రామంలోశ్రీని జ గనన్న కాలనీలో జరుగుతున్న అభివృద్ధి పనులను శుక్రవారం ఎమ్మెల్యే పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) పరిశీలించారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఆయన వెంట వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హై స్కూలుకు గ్రంథాలయ పుస్తకాలు విరాళం



కామవరపు కోట, ఆగస్టు 25, ప్రభాతవార్త. :రాజమహేంద్రవరం చెందిన చలంచర్ల అఖిల్ (చార్టెడ్ అకౌంటెంట్) రావికంపాడు హైస్కూల్ కు రు.15000 విలువచేసే గ్రంథాలయ పుస్తకాలను శుక్రవారం హై స్కూల్ హెచ్ఎం ఉమ్మడి భీమరాజుకు అందజేశారు. సందర్భంగా అఖిల్ ను హై స్కూల్ సిబ్బంది గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వాంద్రంలో సద్దుమణిగిన వివాదం
## ఫలించిన చర్చలు ....ఇరు వర్గాల రాజీ..ఊపిరి పీల్చుకున్న పోలీసు

ఉండి. ఆగస్టు25. ప్రభాత వార్త : వాంద్రం గ్రామంలో ఇరు వర్గాల మధ్య చెలరేగిన వివాదం చిలికి చిలికి గాలి వానగా మారింది.గత మూడు రోజులుగా గ్రామంలో హై టెన్షన్ వాతావరణం నెలకొంది .పోలీసులు 144 సెక్షన్ విధించారు .వివాదం తారస్థాయికి వెళుతుందని అందరూ అనుకున్నారు .ఉన్నత స్థాయి అధికారులు ,పోలీసులు గ్రామంలోని ఇరు వర్గాల పెద్దలు శాంతి చర్చలు జరిపారు .గ్రామంలోని ఇరువర్గాల ప్రజలు అన్నదమ్ముల కలిసి ఉండాలని సూచించినప్పటికీ ఇరువర్గాలు బేషజాలానికి పోయారు .అయితే ఉన్న స్థాయి అధికారులు, పోలీసులు,గ్రామంలోని ఇరువు వర్గాల పెద్దలు పట్టువీడని విక్రమార్కుడిలా ఇరువర్గాల మధ్య శాంతి ని నెల్కొల్పేందుకు విశేషమైన కృషి చేశారు.వారి కృషి, పట్టుదల ,ఫలించింది .ఇరువర్గాల మధ్య శుక్రవారం రాజీ కుదిరింది .గ్రామంలో వివాదం సద్దుమణిగింది .ఇరువర్గాల రాజి, వివాదం సద్దుమణిగించుటలో పోలీస్ శాఖ కీలకపాత్ర వహించింది అనటంలో ఎటువంటి అతిశక్తి లేదు .దీంతో పోలీస్ శాఖ ఊపిరి పీల్చుకుంది .ఈ నేపథ్యంలో ఇరు వర్గాల పెద్దలు సూరిబాబు స్థలంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో హరిజనవాడ పెద్దలు, ఓసి,బిసి , పెద్దలు,రెడ్డిపల్లి సత్యనారాయణ ,కోవల నరసింహమూర్తి ,యలమల రాము ,సందక శ్రీనివాసులు, బొగురోతునారాయణ ,యాలం రామకృష్ణ ,పర్వతాల నారాయణ,పచ్చ నరసింహ, కోరకూటి చంద్రయ్య ,కందుల బలరామకృష్ణ యాదవ్ ,మంద శ్రీనివాసరావు, కోణాల సంజీవరావు,ఇప్పర్తి మహేష్, కోరంకుల ఏసేబు ,పినిపేసువర్మ రాజు , డిసిల్ల వెంకటరత్నం, మంద ఏసు పాదం,మాట్లాడుతూ గ్రామంలోని ఇరువర్గాల యువకులు, ప్రజలు అన్నదమ్ముల కలిసి ఉండాలన్నారు .ఎవరు బేష జలాలకు పోవద్దని హితవు పలికారు .వాంద్రం గ్రామం వివాదరహితమైన గ్రామం అని గుర్తు చేశారు.గ్రామంలో ఇరువర్గాల యువకులు చిన్నపాటి ఘర్షణ పడ్డారని అది ఇంత వివాదానికి దారితీస్తుందని ఎవరు ఊహించలేదని పేర్కొన్నారు.ఉన్నత స్థాయి అధికారులు, పోలీసులు, గ్రామ పెద్దలు,ఇరువర్గాల మధ్య జరిపిన శాంతి చర్చలు ఫలించి వివాదం సద్దుమణిగీ శాంతియుత వాతావరణం నెలకొల్పడం ఎంతో ఆనందంగా ఉందన్నారు .గతంలో వాంద్రంలో



ప్రజలు ఏ విధంగా అన్నదమ్ముల కలిసి ఉండి ముందుకు సాగారో అదేవిధంగా మునుముందు అందరూ కలిసి ముందుకు సాగాలని విజ్ఞప్తి చేశారు .పోలీసుల సమక్షంలో ఇరు వర్గాల పెద్దలు రాజీ పత్రాలు పై సంతకాలు చేశారు.ఇరువర్గాలు రాజీ పడి గ్రామంలో వివాదం సద్దుమణిగించడంలో కీలకపాత్ర వహించిన పోలీస్ శాఖపై శభాష్ పోలీస్ అంటూ పోలీస్ శాఖ పై ప్రశంసల వర్షం గ్రామస్తులు కురిపించారు .పోలీస్ సాహసోపేతానికి ధన్యవాదాలు తెలిపారు .ఈ కార్యక్రమంలో ఆకివీడు సీఐ సత్యనారాయణ స్థానిక ఎస్సై కే. గంగాధర్ రావు ,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మావుళ్ళమ్మ ను దర్శించుకున్న కారుమూరి దంపతులు



భీమవరం ఆగస్టు 25 ప్రభాతవార్త : వరలక్ష్మి వ్రతం సందర్భంగా శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారిని పౌర సరఫరాలు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు కారుమూరి వెంకట నాగేశ్వరరావు దంపతులు శుక్రవారం దర్శించుకున్నారు. వారికీ ఆలయ ప్రధానర్చకులు మద్దిరాల మల్లికార్జున శర్మ పూజలు నిర్వహించారు. ఆలయ ఈఓ యర్రంశెట్టి భద్రాజీ, ఆలయ చైర్మన్ మానేపల్లి నాగేశ్వరరావు ధర్మకర్తలు శేషగిరి, రామాయణం సత్యనారాయణ, తాళ్లపూడి భాగ్యలక్ష్మి, గోపిశెట్టి విజయలక్ష్మి వారికీ శేషవస్త్రం ప్రసాదాలు అందచేసారు.

## నేడే డైల్ యువర్ డిఎమ్ కార్యక్రమం

తణుకు , అత్తిలి –ఆగష్టు 25( ప్రభాత వార్త ):ఈ నెల 26 న శనివారం మధ్యాహ్నం 11 గంటల నుండి 12 గంట ల వరకు డయల్ యువర్ డి. యమ్. ప్రోగ్రామ్ జరుగుతుందని తణుకు డిపో మేనేజర్ పిఎన్ వి ఎం సత్యనారాయణ మూర్తి తెలిపారు. తణుకు – తిరుపతి, తణుకు – విజయవాడ సర్వీస్ లపై తమ అభిప్రాయం లను తెలియపరచాలని , తణుకు డిపో పరిసర ప్రాంత ప్రయాణికులు, విద్యార్థులు, వ్యాపారస్తులు, ఉద్యోగులు,99592 25484 నెంబర్ కి ఫోన్ చేసి మరింత మెరుగైన సేవలు అందించే నిమిత్తం సలహాలు, సూచనలు ఇచ్చి డిపో అభివృద్ధి కి సహకరించాలని డిపో మేనేజర్ సత్యనారాయణ మూర్తి కోరారు.

## వైస్సార్ కాంగ్రెస్ జిల్లా కార్యవర్గ సభ్యులు

అత్తిలి –ఆగష్టు 25( ప్రభాత వార్త ):వైస్సార్ కాంగ్రెస్ జిల్లా కార్యవర్గ సభ్యునిగా తణుకు నియోజక వర్గానికి చెందిన మారిశెట్టి శివ శంకర్ , చోడే జోషి , వెలగల అమ్మిరెడ్డి , బొంతా యశోద నియమితులయ్యారు .వారిని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అభినందించారు

## జనసేనలోకి మహిళలు చేరిక

తణుకు , అత్తిలి –ఆగష్టు 25( ప్రభాత వార్త ):తణుకు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ విడివాడ రామచంద్ర రావు ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన 50 మంది మహిళలు పవన్ కళ్యాణ్ సేవా కార్యక్రమాలు నచ్చి జనసేన పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో తణుకు పట్టణ అధ్యక్షులు కొమ్మిరెడ్డి శ్రీనివాస్,తణుకు మండల అధ్యక్షులు చిక్కాల వేణు, ఇరగవరం మండలం పార్టీ అధ్యక్షులు ఆకేటి కాశి ,తణుకు పట్టణం యూత్ అధ్యక్షులు గర్రె తులసీరామ్ ,జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి తామరపు నరసింహరావ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## టీడీపీ కార్యాలయం వద్ద పుట్టిన రోజు వేడుకలు

అత్తిలి –ఆగష్టు 25( ప్రభాత వార్త ):తణుకు మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో అత్తిలి మండల టిడిపి కార్యాలయం వద్ద నడుస్తున్న అన్నకాంటీన్ నేటితో 346 వ రోజుకు చేరుకుంది. ఏఎంసీ మాజీ చైర్మన్ పోలిశెట్టి చంటి సహకారం తో అన్న కాంటీన్ లో పేదలకు అన్నదానం నిర్వహించారు.అత్తిలి మండల టీడీపీ అధ్యక్షుడు ఆనాల ఆధినారాయణరావు,మాజీ ఎఎంసి చైర్మన్ పోలిశెట్టి చంటి,మాజీ ఎంపిపి కేతా సత్యనారాయణ,జిల్లాబిసి సెల్ కార్యదర్శి కాసగాని హనుమంతరావు, మండల టిడిపి కార్యదర్శి ఆల్తి సత్యన్నారాయణ, నియోజకవర్గ తెలుగుయువత కార్యదర్శి కొరిపల్లి హరి,మండల బిసి సెల్ అధ్యక్షుడు వర్రే శ్రీను,బోడపాటి సూర్యచంద్రరావు, పోలిశెట్టి రంగారావు,దాసరి నాగరాజు,చేకూరి రవి, పూతినీడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### ఓటర్ల నమోదుపై అవగాహన కార్యక్రమం

తణుకు , అత్తిలి –ఆగష్టు 25( ప్రభాత వార్త ):బిజెపి తణుకు పట్టణ కార్యాలయం లో పశ్చిమగోదావరి జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నారిన్న తాతాజీ అధ్యక్షతన ఓటర్స్ నమోదుపై అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా ఓటర్స్ కమిటీ సభ్యులు తోట గంగరాజు నాయకులకు కార్యకర్తలకు ఎన్నికల కమిషన్ ఇచ్చిన నియమ నిబంధనలను కొత్త ఓటర్స్ ను ఎలా చేర్పించాలనే దానిపై అవగాహన కల్పించినారు .ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు.వెంకటేశ్వరరావు, కొండపల్లి నగేష్ , పాటె నాగేశ్వరరావు మారుతీ కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శిలు కొవ్వూరి వెంకటరెడ్డి, పేరిచర్ల సుభాష్ రాజు,జిల్లా మహిళ మోర్చ అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి, జిల్లా అసెంబ్లీ ఓటర్ల కమిటీ సభ్యులుపాల్గొన్నారు.

## చంద్రబాబు లోకేష్ పై ఫిర్యాదు



అత్తిలి –ఆగష్టు 25( ప్రభాత వార్త ): అధికార వ్యామోహంతో రగిలిపోతున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో విధ్వంసకరమైన రాజకీయాలకు తెరలేపుతుందని, చంద్రబాబు ,లోకేష్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ అత్తిలి పోలిస్టేషన్లో ఆర్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమగోదావరి జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ బుడితి సుజన్ కుమార్,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కోరుకొల్లు వెంకట్రావు, సేవదళ అధ్యక్షులు కంకటాల సత్యనారాయణ, ఎంపిటిసి అద్దంకి శ్రీనివాస్ పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సుజన్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించి ఎక్కువ పోలీసు కేసులు ఉన్న వారికి నామినేటెడ్ పదవులు ఇస్తామని లోకేష్ నిసిగ్గుగా మాట్లాడడం ప్రజాస్వామ్యాన్ని ఖూని చేయడమేనని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని నేరుగా ధైర్యంగా ఎదుర్కోలేని చంద్రబాబు, లోకేష్ లు భౌతిక దాడులకు ఉసుగొల్పుతున్నారని విమర్శించారు.

## అత్యంత వైభవంగా కోదండరాముడి పునః నిర్మాణ మహోత్సవం



ఆగస్టు 25 (ప్రభాతవార్త) ముదినేపల్లి. అల్లూరు గ్రామంలో హరిజనవాడలో వేంచేసి ఉన్న ఎన్నో సంవత్సరాల చరిత్ర కలిగినటువంటి శ్రీ కోదండ రామాలయం పునః నిర్మాణ మహోత్సవాలు అత్యంత వైభవంగా వేద పండితుల నడుమ గురువారం నుండి నిర్వహించబడుతుంది. ఈ ఆలయ పునః నిర్మాణానికి తిరుమల తిరుపతి దేవస్థానం వాణి ట్రస్ట్ మరియు గ్రామస్తుల సహకారంతో నూతన ఆలయం నిర్మించబడింది. శుక్రవారం ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా ఆలయ కమిటీ సభ్యులచే నిత్య హోమము, క్షైరాదివాసము, వాస్తు శాంతి తదుపరి కార్యక్రమాలు అర్చకులు ఆచూరి రంగనాచార్యులు( చిన్నారి ) చేతుల మీదగా నిర్వహించారు. అదేవిధంగా స్వామి వారి విగ్రహాలు దాత శీలం దశరథ రామయ్య మనవడు అల్లూరు గ్రామ సర్పంచ్ శీలం రామకృష్ణ స్వామివారి విగ్రహాలకు పంచామృతాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పార్వతి సమేత సోమేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గులిపల్లి సుధారాణి దంపతులు, కమిటీ సభ్యులు కుర్మ మైనర్ బాబు,కుర్మా జైస్వామి, మరియు గ్రామ పెద్దలు గునశెట్టి కృష్ణ రావు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వైసీపీ జిల్లా నూతన కమిటీలో చింతలపూడికి ప్రాధాన్యం

జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : వైసీపీ రాష్ట్ర అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఏలూరు జిల్లా నూతన కార్యవర్గంలో చింతలపూడి నియోజకవర్గంలోని పలువురు వైసీపీ నాయకులకు స్థానం లభించడంతో జంగారెడ్డిగూడెంలోని పలువురు వైసీపీ నాయకులు శుక్రవారం హర్షం ప్రకటించారు. చింతలపూడి నియోజకవర్గం నుంచి జిల్లా కమిటికి నియమింపబడిన వారిలో జనరల్ సెక్రటరీగా చిలుకూరి జానారెడ్డి, కార్యదర్శిగా కోటగిరి కిషోర్, ఎగ్జిక్యూటివ్ కమిటి సభ్యులుగా గంధం రామ్మోహన్‌రావు, గెద్దాడ శ్రీనివాసరావు, దేశావత్ బద్దూ, కనికెళ్ళ ప్రసాద్, గెడ్డమడుగు రాజేష్ ఖన్నాలు నియమితులయ్యారు.

## విజయదుర్గమ్మ ఆలయంలో సహస్ర దీపాలంకరణ

జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం శ్రీవిజయదుర్గమ్మ వారి ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా అమ్మవారిని ధనలక్ష్మీదేవిగా సుదర్శనం వేణుగోపాలాచార్యులు అలంకరించారు. సాయంత్రం సహస్ర దీపాలంకరణ కార్యక్రమం జరిగిందని ఆలయ కమిటి అధ్యక్షుడు మారిశెట్టి రాధాకృష్ణ తెలిపారు. ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు చిన్ని రామసత్యనారాయణ దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రధాన కార్యదర్శి మాడా రామ్మోహన్‌రావు, రామిశెట్టి శ్రీనివాసరావు, గుడిమెట్ల యుగంధర్, కర్పూరం ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. శ్రీకాకుళపు నాగయ్య గుప్తా ప్రసాత వితరణ చేశారు.

## నేడు మండల పరిషత్ కార్యాలయంలో సామాజిక తనిఖీ

జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఉదయం 10 గంటలకు సామాజిక తనిఖీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో కిరణ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధి హామీ పథకంలో చేపట్టిన వివిధ రకాల పనులపై సామాజిక తనిఖీ జరుగుతుందని, సంబంధిత అధికారులు హాజరు కావాలని కోరారు.

### ముత్యాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం శ్రీముత్యాలమ్మ వారి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారు మహాలక్ష్మీదేవి అలంకరణలో రజిత కవచంతో భక్తులకు దర్శనమిచ్చారు. బవిఇరశెట్టి మురళీకృష్ణ – పద్మకుమారి దంపతులు ఉభయధారులుగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారిని మున్సిపల్ కమిషనర్ భవానీప్రసాద్ దర్శించుకుని పట్టువస్త్రాలు సమర్పించారు. విశ్వనాథ శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## వైసీపీ జిల్లా కమిటిలో పోలవరం నియోజకవర్గానికి స్థానం

జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : వైసీపీ జిల్లా నూతన కమిటీలో పోలవరం నియోజకవర్గం నుంచి పలువురికి కార్యవర్గంలో స్థానం లభించింది. జనరల్ సెక్రటరీగా సయ్యద్ బాజీ, కార్యదర్శిగా ఎస్‌వీపీకేహెచ్.రామచంద్రరాజు, ఎగ్జిక్యూటివ్ కమిటి సభ్యులుగా గూడవల్లి శ్రీనివాస్, పులి చంద్రకళ, కామినేని వెంకటేశ్వరరావు, నార్గాని పోశిబాబు, విన్నమనేని వెంకటమురళీలు నియమింపబడ్డారు.

## యువగళం పాదయాత్రను జయప్రదం చేయండి



జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : చింతలపూడి నియోజకవర్గంలో నారా లోకేష్ యువగళం పాదయాత్ర జయప్రదం చేయాలని టీడీపీ నాయకుడు కోళ్ల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. శుక్రవారం జంగారెడ్డిగూడెం ఆలపాటి గంగాభవానీ కళ్యాణ మండపంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు రావూరి కృష్ణ అధ్యక్షతన జంగారెడ్డిగూడెం పట్టణం, రూరల్, కామవరపుకోట మండలాలకు చెందిన పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ నెల 27న ఉదయం చింతలపూడి నియోజకవర్గంలోని వలసపల్లి అడ్డ రోడ్డు నుంచి ధర్మాజీగూడెం, మఠంగూడెం, లింగపాలెం, చింతలపూడి, టి.నర్సాపురం, రావికంపాడు, జంగారెడ్డిగూడెం మండలాల మీదుగా నారా లోకేష్ పాదయాత్ర సాగుతుందన్నారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దాసరి శ్యామ్‌సుందర్ శేషు, జంగారెడ్డిగూడెం మండల పార్టీ అధ్యక్షుడు సాయిల సత్యనారాయణ, కామవరపుకోట మండల అధ్యక్షుడు కిల్లర్ సత్యనారాయణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాణ్యమైన పొగాకును పండించాలి



**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** రాబోయే సీజన్‌లో కూడా జిల్లాలో ఎన్ఎల్ఎస్ వర్జీనియా పొగాకు రైతులు నాణ్యమైన పొగాకును పండించి మంచి ధరను పొందాలని టుబాకో బోర్డు గుంటూరు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అద్దంకి శ్రీధర్‌బాబు తెలిపారు. జంగారెడ్డిగూడెంలోని రెండవ పొగాకు వేలం కేంద్రంలో జిల్లాలోని జంగారెడ్డిగూడెం-1, 2, కొయ్యలగూడెం, గోపాలపురం, దేవరపల్లి పొగాకు వేలం కేంద్రాల రైతు ప్రతినిధులు శుక్రవారం ఈడీ శ్రీధర్‌బాబుకు ఆత్మీయ సమ్మేళన సభ నిర్వహించారు. పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు ఈ ఏడాది అనధికార పంట ఉత్పత్తిపై అపరాధ రుసుము లేకుండా అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ పూర్వపు జిల్లాలోని ఐదు ఎన్ఎల్ఎస్ వర్జీనియా పొగాకు రైతు సంఘాలు ఆత్మీయ సమ్మేళన సభ నిర్వహించి, ఈడీ శ్రీధర్‌బాబును ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈడీ శ్రీధర్‌బాబు మాట్లాడుతూ రైతాంగం పొగాకును డిమాండ్ ఆధారంగా పంట పండించాలని సూచించారు. ఈ ఏడాది ఈ ప్రాంతంలో కొన్ని గ్రామాల్లో వచ్చిన పెనుతుపానుతో పొగాకు తోటలు పూర్తిగా ధ్వంసం కావడంతో టుబాకో బోర్డు ఏ విధంగా వారికి సహకరించకపోయినా రైతుసంఘాలు బ్యారన్‌కు రూ.200లు చొప్పున రూ.47 కోట్లు సేకరించి, వారిని ఆదుకోవడం చాలా గొప్ప విషయమని కొనియాడారు. గ్రోయర్ వెల్ఫేర్ ఫండ్ ద్వారా వారికి సహాయం చేయాలన్న కేంద్ర ప్రభుత్వం అనుమతి కావలసి ఉందన్నారు. ఈ ఏడాది టుబాకో బోర్డుకు కూడా గణనీయంగా ఆదాయం తగ్గిందన్నారు. పంటల నుండి సర్వీసు ఛార్జీలు, ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లు తగ్గుదల, అనుమతి లేకుండా పండించే పొగాకుపై పెనాల్టీలు లేకపోవడంతో ఆదాయం తగ్గిందన్నారు. పొగాకు రైతులకు టుబాకో బోర్డు ఎల్లప్పుడూ సహకారం అందిస్తుందన్నారు. జంగారెడ్డిగూడెంలోని ఒకటవ వేలం కేంద్రం ప్రారంభించి 25 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా ఏర్పాటు చేసిన గోల్డెన్ జూబ్లీలో తాను పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. టుబాకో బోర్డు పరిధిలోని ఈ వేలం కేంద్రాల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా గరిష్ట ధర రావడంపై సంతోషాన్ని వ్యక్తం చేస్తూ వేలం కేంద్రాల నిర్వహణకు సహకరించిన అందరికీ అభినందనలు తెలిపారు. గుంటూరు టుబాకో బోర్డు ఎక్స్‌టెన్షన్ మేనేజర్ డి.దామోదర్ మాట్లాడుతూ ఈ ఏడాది ఎన్ఎల్ఎస్ వర్జీనియా పొగాకుకు అనూహ్యంగా ధర వచ్చిందన్నారు. రాష్ట్రంలో 45 మిలియన్ కిలోల పొగాకు పంట అధికంగా పండించారన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుమతి వల్ల రూ.50 కోట్లు పెనాల్టీ రైతులకు మిగిలిందనా&న్నరు. ఎన్ఎల్ఎస్‌లో 10 మిలియన్ కిలోలు అధికంగా ఈ ఏడాది పండించారన్నారు. దీనివల్ల ఈ ప్రాంత రైతులకు రూ.12కోట్లు వరకు అపరాధ రుసుము మిగిలిందన్నారు. వచ్చే సీజన్‌లో రైతాంగం అనుమతికి మించిన విస్తీర్ణంలో పొగాకును నిషేధిత మందులు వాడవద్దని హితవు పలికారు. రాజమహేంద్రవరం టుబాకో బోర్డు రీజనల్ మేనేజర్ ఎం.ఆదిశేషయ్య మాట్లాడుతూ ఈ ఏడాది కిలోకి సరాసరిధర రూ.60లు అధికంగా వచ్చిందన్నారు. ఈ ఏడాది వచ్చిన ధరతో పొలాల కౌలు రేట్లు, బ్యారన్ రేట్లు అధికంగా పెంచారన్నారు. 60 నుంచి 65 మిలియన్ల కిలోలు పొగాకు పంటను పండిస్తే జరగబోయే పరిణామాలను రైతాంగం గమనించాలన్నారు. ఐటీసీ చీఫ్ మేనేజర్ కె.కళ్యాణ్‌రామిరెడ్డి మాట్లాడుతూ 53 ఏళ్ళ ఎన్ఎల్ఎస్ వర్జీనియా పొగాకు పంటలో ఈ ఏడాది వచ్చినంత గరిష్ట ధర గతంలో రాలేదన్నారు. డిమాండ్ ఆధారంగా సప్లయి ఉంటుందన్నారు. జంగారెడ్డిగూడెంలో రెండవ వేలం కేంద్రాన్ని ప్రారంభించడానికి రైతు ప్రముఖులు స్వర్గీయ వేముల నాగేశ్వరరావు చేసిన కృషిని మరిచిపోకూడదని, ఆయన సేవలను గుర్తు చేశారు. ఈ రోజు రైతులతో పాటు వారి శ్రీమతులకు కూడా పండుగ అని అభివర్ణించారు. సమావేశంలో రైతు సంఘాల అధ్యక్షుడు సత్రం వెంకట్రావు, పరిమి రాంబాబు, గద్దే శేషగిరిరావు, కరాటం రెడ్డి బాబు మాట్లాడారు. సమావేశంలో రైతు సంఘాల నాయకులు వామిశెట్టి హరిబాబు, కాకర్ల నంది, అట్లూరి సతీష్, ఘంటసాల గాంధీ, బొందల రెడ్డియ్య, పిన్నమనేని రాధాకృష్ణ, పరిమి జగదీష్, సుంకర వీరభద్రరావు, పిన్నమనేని మధు, అసిస్టెంట్ సూపరింటెండెంట్లు పార్వతీదేవి, ఎస్‌జీఎల్.సుధీర్ పాల్గొన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ ఆరె బాలాజీ స్వాగతం పలికి సభను నిర్వహించారు. తొలుత జ్యోతిప్రజ్వలన జరిగింది. పలువురు ఈడీ శ్రీధర్‌బాబును ఘనంగా సన్మానించారు.



# మామిడి రైతులకు అండగా ఉంటా

- మామిడి రైతుల సదస్సులో లోకేష్
- రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్న లోకేష్




చాట్రాయి /నూజివీడు, ఆగస్టు 25, ప్రభాతవార్త : మామిడి రైతుల సమస్యలను తెలుసుకుని అధికారంలోకి రాగానే అన్ని విధాలా ఆదుకుంటామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చెప్పారు. యువగళం పాదయాత్రలో భాగంగా శుక్రవారం మామిడి తోటలో ఏర్పాటుచేసిన మామిడి రైతుల సదస్సులో ఆయన మాట్లాడుతూ నూజివీడు ప్రాంతం మామిడికి ప్రసిద్ధిగాంచిన మామిడి రైతులను విస్మరించడం వల్ల కలిగే నష్టాలను అడిగి తెలుసుకున్నారు. మామిడి రైతు మెరుగుపడాలంటే ప్రభుత్వం ఇటువంటి చర్యలు తీసుకోవాలో రైతులు సలహా ఇవ్వాలని కోరారు. ఈ సదస్సులో పలువురు రైతులు మాట్లాడుతూ ఎరువులు సబ్సిడీపై అందించడమే కాకుండా మామిడి ఎగుమతులు ఉండాలని పలువురు తెలియజేశారు. అంతేకాకుండా ధర నిర్ణయం జరగాలని రైతు రైతుకు గిట్టుబాటు ధర వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. దీనిపై స్పందించిన లోకేష్ మామిడి రైతుల కష్టాలను స్వయంగా తెలుసుకోవాలని ఉద్దేశంతోనే ఈ సదస్సును ఏర్పాటు చేశామని ఎగుమతులు అయ్యే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. అంతేకాకుండా ఎరువులు సబ్సిడీపై ఇవ్వడంతో పాటు ప్రతి ఎకరాకు ఎంత ఖర్చు అవుతుందో చూసుకుని దాని ప్రకారం రైతులకు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. జగన్ పరిపాలనలో రైతులకు ఒరిగింది ఏమీ లేదని రైతులు సమస్యలు తెలుసుకోగల సామర్థ్యం పార్టీ అధినేత చంద్రబాబుకే ఉందని చెప్పారు. రైతులు సమస్యల పట్ల అవగాహన లేకుండా పరిపాలన సాగించడం వల్ల రైతులు అష్ట కష్టాలు పడుతున్నారని ఆరోపించారు. ప్రతి రైతుకు రైతు భరోసా 12000 ప్రతి ఏటా ఇస్తానని చెప్పి 7500 మాత్రమే ఇస్తున్నారని దీనిద్వారా రైతులు ప్రతి ఏట ఎంత మోసపోయారో తెలుసుకోవాలని కోరారు. సైకో ప్రభుత్వం త్వరలోనే కాలగర్భంలో కలిసిపోతుందని తెలుగుదేశం పార్టీ అధికారం రావడం ఖాయమని రైతులతో పాటు అన్ని రంగాల అభివృద్ధికి సంక్షేమానికి తెలుగుదేశం ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ ప్రభుత్వం పై ప్రజలే విరక్తి కలిగే రోజు వచ్చిందని ఎన్నికల కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు. ఈ సారి రైతులందరూ ఏకమై సైకోను తరిమికొట్టాలని అప్పుడే ఈ ప్రభుత్వానికి బుద్ధి వస్తుందనిచెప్పారు.

# కనీస వేతనాలు అందించాలి




చాట్రాయి, ఆగస్టు 25, ప్రభాతవార్త : కనీస వేతన చట్టం ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఎమ్ ఎల్ లిబరేషన్ అనుబంధ ఏఐసి సి టి యు మరియు అఖిల భారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం, మిడ్ డే మిల్స్, వర్కర్స్, క్లాత్ మిత్ర యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం చాట్రాయి తహసిల్దార్ కార్యాలయం వద్ద భారీ ధర్నా నిర్వహించి తాసిల్దార్ కార్యాలయంలో డిమాండ్లతో కూడిన వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఏలూరు జిల్లా కార్యదర్శి డి.పుల్లారావుమాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక హక్కులను కాలు రాస్తుంటే ఆ ప్రభుత్వానికి వంత పాడుతున్న రాష్ట్ర వైసిపి జగన్ ప్రభుత్వం కార్మికు లను దగా చేస్తుందని ఆరోపించారు. అమరావతి లేబర్ కమిషన్ ఏప్రిల్ నెలలో విడుదల చేసిన గజిటు పబ్లికేషన్ ప్రకారం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా శానిటేషన్ పనులు చేస్తున్న కార్మికులకు ఒక రోజు వేతనం508రూపాయలుగా నిర్ణయించిందని, కానీ ప్రభుత్వం విడుదల చేసిన గజ్జెట్ ప్రకారం క్లీన్ అండ్ గ్రీన్ పథకంలో భాగంగా గ్రామ పంచాయతీలలో పొడి చెత్త తడి చెత్త సేకరించి సంపద సృష్టిస్తున్న క్లాత్ మిత్రులకు మరియు పాఠశాలలో మరుగుదొడ్లు శుభ్రం చేస్తున్న శానిటేషన్ కార్మికులకు, మధ్యాహ్న భోజన పథకం వంట ఏజెన్సీ హెల్పర్లకు , గ్రామ పంచాయతీలలో మంచినీటి పపులు వదిలే కార్మికులకు కేవలం 3000 నుండి 6000 వేతనం చెల్లిస్తూ కార్మికుల కుటుంబాలను కష్టాల సుడి గుండంలోకి నెట్టి వారు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితికి ప్రభుత్వం నెట్టి వేస్తుందని విమర్శించారు. కులాలకు మతాలకు ప్రాంతీయ తత్వం లేకుండా పార్టీలకు అతీతంగా అందరికీ సమన్యాయంచేస్తున్నామని చెప్పుకుంటున్న వైసీపీ జగన్ ప్రభుత్వం దళితుల ను మోసం చేస్తుందని దుయ్యబట్టారు. రాష్ట్రంలో పరిశీలిస్తే దళితులు మైనారిటీలు శానిటేషన్ వర్కర్లుగా, పంచాయతీలో క్లాత్ మిత్రాలుగా, మిడ్ డే మీల్స్ అంగన్వాడి వర్కర్లుగా పనిచేస్తున్నది కేవలం దళిత వర్గాలేనని, వారికి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా జాతీయ లేబర్ కమిషన్, రాష్ట్రంలోని లేబర్ కమిషన్ ప్రతిపాదించినవేతనాలను చెల్లించకుండా , నా మైనార్టీలు నా దళితులు నా బీసీలు అంటూ ఒక పక్క పొగుడుతున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, దళితులను మైనారిటీలను దారుణంగా మోసం చేస్తున్నారని మండిపడ్డారు. లేబర్ కమిషన్ సిఫార్సుల మేరకు కార్మికులకు వేతనాలు చెల్లించ కుంటే రాబోయే కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని పుల్లారావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు డి పూజిత, మిడ్ డే మీల్స్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు వెలుగుని ఆనందరావు, శానిటేషన్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు విజయ కుమారి, క్లాత్ మిత్ర మండల అధ్యక్షులు దుర్గం చిన్నప్ప,కంచర్ల సురేష్, అబ్బ దాసరి రాములు, వేల్పుల వడ్డీ కాసులు, కుప్పాల శ్రీను, తాళ్లూరి ఏసు తదితరులు పాల్గొన్నారు.




నరసాపురం నియోజకవర్గానికి సంబంధించి నియమితులైన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు. ప్రభాతవార్త నరసాపురం

## ప్రభుత్వ లక్ష్యలను నెరవేర్చాలి :కలెక్టర్ ప్రశాంతి



భీమవరం: ఆగస్టు 25,2023. : ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసి, మంచి ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి ఆదేశించారుశుక్రవారం జిల్లా కలెక్టరేటు వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి రీ సర్వే, స్టోన్ ప్లాంటేషన్, జగనన్న కాలనీలో ఇండ్ల నిర్మాణాలు, మౌళిక సదుపాయాలు, భూ సేకరణ, ఓటర్ల జాబితా సవరణ, సిసిఆర్ సి కార్డులు, సివిల్ సప్లై తదితర అంశాలుపై జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డితో కలసి జిల్లాలోని అన్ని మండల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మండలాలు వారీగా ప్రగతిని జిల్లా కలెక్టరు అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో తొలగించిన ప్రతి ఓటుపై పున: పరిశీలన చేయాలని జిల్లా కలెక్టరు స్పష్టం చేశారు. బి.ఎల్.ఓలు తనిఖీ చేసిన ఫైల్స్ ను పోలింగ్ స్టేషనులు వారీగా ప్రత్యేక అధికారులు తనిఖీలు నిర్వహించాలన్నారు. ఈ ప్రక్రియను ఆగస్టు 30 నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి ఒక్క ఓటరు తాలుకు తీసుకున్న చర్యల రికార్డులు, జారీ కాబడిన నోటీసులు, దానికి సంబందించిన జవాబులు తాలుకు ఫైలును ఇఆర్వో నెట్ నందు అప్లోడ్ చేయాలన్నారు. ముఖ్యముగా ఓటరు జాబితా నుండి ఎంట్రీల తొలగింపుకు గల కారణాలపై ప్రజల్లో అవగాహన ఉండాలన్నారు. గ్రామాలలో రీ సర్వే వేగవంతంగా జరగాలని, లోటు కనబడితే సంబంధిత అధికారులు, సిబ్బందిని బాధ్యులను చేస్తామని ఆమె తెలిపారు. స్పందనలో వచ్చిన ప్రతి ఫిర్యాదును శాశ్వత పరిష్కారం చూపాలని, మరల మరలా అదే ఫిర్యాదు స్పందనలో వస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి చిన్న విషయానికి జిల్లా స్పందన కార్య క్రమానికి వస్తున్నారని, దీనిని దృష్టిలో పెట్టుకుని మండల స్థాయిలో జరిగే స్పందన కార్యక్రమం ప్రతి అర్జీని బాధ్యతతో పరిష్కరించాలని ఆమె స్పష్టం చేశారు. కోర్టు కేసులు నడుస్తున్న లేఔట్స్ త్వరితగతిన పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. కింది స్థాయి సిబ్బంది, టెక్నికల్ ఇబ్బందులు సాకులు చెప్పి ప్రభుత్వ లక్ష్యాలను కాలయాపనలు చేస్తే అటువంటి అధికారులను గుర్తించి శాఖపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టరు శ్రీమతి పిప్రశాంతిహెచ్చరించారు. సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి శ్రీమతి కె.కృష్ణ వేణి, సంబంధిత జిల్లా అధికారులు, ఎలక్షన్స్ సిబ్బంది, పాల్గొన్నారు.

## గుడిమెట్ల సంతోషిణి ప్రశాంతిని ఆశీర్వదించిన చెరుకువాడ



పెనుమంట్ర, ఆగస్టు-25, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు ఎంపీటీసీ గుడిమెట్ల లక్ష్మణ్ రెడ్డిని తన నివాసంలో ఆచంట నియోజకవర్గ శాసనసభ సభ్యులు చెరుకువాడ శ్రీ రంగనాథ రాజు శుక్రవారం కలిసారు. ఈ సందర్భంగా గత ఆదివారం వివాహం జరిగిన లక్ష్మణ్ రెడ్డి కుమార్తె సంతోషిని ప్రశాంతి కు ఆశీర్వాదాలు అందించారు. అలాగే ప్రధానంగా ఉన్న సమస్యలు గురించి తెలుసుకొన్నారు. శ్రీ రంగనాథరాజు వెంట ఎంపీపీ కర్రి వాసు రెడ్డి, వెలగలేరు సొసైటీ అధ్యక్షులు అల్లం భాస్కర రెడ్డి, ఎంపీటీసీ కర్రి అనురాధ జోగిరెడ్డి, మార్టేరు వైసీపీ గ్రామ అధ్యక్షులు చిర్ల సత్యనారాయణ రెడ్డి(గగన్ రెడ్డి), వైసీపీ గ్రామ సమన్వయ కమిటీ సభ్యులు అభినందించారు.

## రెండోసారి వైకాపా అధ్యక్ష పదవికి ఎంపికైన శ్రీ రంగనాథరాజుకు అభినందనలు




పెనుమంట్ర, ఆగస్టు-25, ప్రభాతవార్త: వైస్సార్సీపీ పశ్చిమ గోదావరి జిల్లా నూతన కమిటీ ప్రెసిడెంట్ గా రెండో సారి ఎన్నికైన చెరుకువాడ శ్రీ రంగనాథ రాజును ఆచంట నియోజకవర్గ నాయకులు తూర్పు పాలెం వైస్సార్సీపీ పార్టీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. అలాగే ఈ కమిటి వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన వైట్ల కిషోర్, జనరల్ సెక్రటరీ గా దంపన బోయిన బాబు రావు, సెక్రటరీ గా దిద్దే శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా సత్తి వెంకట రెడ్డి, దొంగ దుర్గ ప్రసాద్, గొల్లపల్లి బాలకృష్ణ, సుంకర నాగ బాబు, ఇందుకూరి ఉమాదేవి కి పలువురు అభినందనలు తెలిపారు. ఈ నూతన కమిటీకు మార్టేరు వైస్సార్సీపీ గ్రామ సమన్వయ కమిటీ ప్రత్యేక అభిన%శీ%దనలు తెలిపారు.

# తీర ప్రాంత ప్రజలకు శుభవార్త...



భీమవరం ఆగష్టు 25 ప్రభాతవార్త : వరలక్ష్మీ వ్రతం పండుగ పర్వదినాన భీమవరం తీర ప్రాంత ప్రజలకు ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మరో శాశ్వత మేలును చేశారు. యనమదుర్రు డ్రైన్ పై నిరుపయోగంగా ఉన్న వంతెనలకు సంబంధించి అప్రోచ్ రోడ్ల నిర్మాణానికి డిజైన్లను ఖరారు చేసినట్లు తెలుస్తుంది. ఆర్ అండ్ బి శాఖ ఎస్ ఇ జాన్ మోషే, ఇఇ లోకేశ్వరరావు , డి ఇ రామరాజు,కన్సల్టెంట్ రామకృష్ణ లు శుక్రవారం మరోసారి ఈ వంతెనలను పరిశీలించి, అనంతరం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ను కలిసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అధికారులతో, కన్సల్టెంట్ తో సుదీర్ఘంగా చర్చించి డిజైన్లను ఖరారు చేసినట్లు తెలిసింది. ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఖరారు చేసిన డిజైన్లకు ప్రభుత్వం అతి త్వరలోనే అనుమతులు ఇవ్వనుంది. ఇప్పటికే వంతెనలకు సంబంధించి 36 కోట్ల నిధులు మంజూరై ఉన్నాయి కాబట్టి, త్వరలోనే టెండర్ ప్రక్రియ జరగనుంది. ఇదిలా ఉంటే ఈ అప్రోచ్ రోడ్ల నిర్మాణానికి సంబంధించి ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పడ్డ కష్టం తీర ప్రాంత గ్రామాల ప్రజలకు ఎంతో మేలు చేయనుంది. గ్రామాలను అనుసంధానం చేసే ఈ వంతెనలను గత పాలకులు పదేళ్లుగా పట్టించుకోకపోవడంతో 2019లో రెండోసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన గ్రంధి శ్రీనివాస్ ఈ దీర్ఘకాలిక సమస్యకు పరిష్కారం చూపే దిశగా ఎన్నో ప్రయత్నాలు చేశారు. ఇందులో భాగంగా మొదట 15 కోట్ల 50 లక్షల నిధులు మంజూరు కాగా, ఆధునిక డిజైన్లతో అప్రోచ్ రోడ్లను నిర్మించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని కలిసి ఈ డిజైన్లకు సంబంధించి 36 కోట్ల నిధులను మంజూరు చేయించారు. అయితే కరోనా కారణంగా కొంత జాప్యం జరగగా, కన్సల్టెంట్ కారణంగా మరికొన్ని రోజులు జాప్యం జరిగాయి. అయినప్పటికీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాత్రం పట్టువదలని విక్రమార్కుడిలా ఎట్టకేలకు డిజైన్లను ఖరారు చేశారు. వాస్తవానికి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి హయంలో డెల్టా ఆధునికరణ పనుల్లో భాగంగా గ్రామాలను అనుసంధానం చేయడానికి వీలుగా ఆనాడు మొదటిసారి ఎమ్మెల్యే గా ఉన్న గ్రంధి శ్రీనివాస్ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ సహకారంతో యనమదుర్రు డ్రైన్ పై వంతెనలను మంజూరు చేయించారు. నేడు తిరిగి ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఆధ్వర్యంలోనే ఈ వంతెనలకు అప్రోచ్ రోడ్ల నిర్మాణం జరగనుండటం విశేషమని చెప్పాలి.

# పేదల సొంతింటి కలను నిజం చేయడమే లక్ష్యం .. ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



భీమవరం ప్రభాతవార్త : పేదల సొంతింటి కలను నిజం చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో హౌసింగ్ అధికారులతో నియోజకవర్గంలో జరుగుతున్న గృహ నిర్మాణాలపై సమీక్ష జరిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదలకు సొంతిల్లు కచ్చితంగా ఉండాలని ఆనాడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పేదల సొంతింటి కల కోసం భూసేకరణ చేసి గృహ నిర్మాణాలు చేశారని అన్నారు. తిరిగి నేడు ఆయన తనయుడు, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పేదల సొంతింటి కలను నిజం చేసేందుకు రాష్ట్రంలో సుమారుగా 30 లక్షల మంది కి పైగానే ఇళ్ళ స్థలాలు మంజూరు చేసి పట్టాలు కూడా ఇవ్వడం జరిగింది అన్నారు. అంతేకాకుండా గృహ నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వం 1 లక్షా 80 వేల నిధులను ఉచితంగా ఇవ్వడంతో పాటుగా బ్యాంకుల నుంచి 30 వేల వరకు రుణాలు కూడా అందించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. జగనన్న కాలనీల పేరుతో కొత్తగా ఊళ్లకు ఊళ్లు ఏర్పడుతున్నాయని ఆయన పేర్కొన్నారు. అయితే స్థలాలు పొందిన లబ్ధిదారులు త్వరితగతిన గృహ నిర్మాణాలు చేసుకుని గృహప్రవేశాలు చేసుకోవాలని అప్పుడే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యం నెరవేరినట్లు అవుతుందని అన్నారు. భీమవరం నియోజకవర్గంలో చూస్తే దాదాపుగా 15 వేల మందికి పైగానే పేదలకు ఇళ్ల స్థలాలను మంజూరు చేసి పట్టాలు ఇవ్వడం జరిగిందని, వీరిలో ఎక్కువ శాతం మంది గృహ నిర్మాణాలు జరుపుకుంటున్నారని అన్నారు. మిగిలిన లబ్ధిదారులు కూడా గృహ నిర్మాణాలు చేసుకునేలాగా హౌసింగ్ అధికారులు వారికి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో హౌసింగ్ ఇఇ వేణుగోపాల్, మున్సిపల్ ఎంఇ త్రినాధరావు, ఎండిఓ వెంకటలక్ష్మి, ఏఈలు శశి కుమార్, మూర్తిలు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్సిపి జిల్లా నూతన కమిటీకి అభినందనలు

పోడూరు, ఆగస్టు 25, ప్రభాత వార్త : వైఎస్సార్సీపీ జిల్లా నూతన కమిటీని పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ఆదే శాల మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం గురువారం ప్రకటించిన విషయం విధితమే. అధ్యక్షుడిగా ఆచంట ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు, ఉపాధ్యక్షులుగా వైట్ల కిషోర్ ఆచంట గ్రామ%శీ%, మరియు పలువురు కమిటీ నాయకులు శుక్రవారం తూర్పుపాలెం వైస్సార్సీపీ కార్యాలయం లో ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీ రంగనాథరాజును మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప కుచ్చ%శీ% అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ద్వారా ప్రజలకు జరుగుతున్న మేలును ప్రజలకు వివరించాలని ఆయన అన్నారు. ఈ



కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆముగ్గురు క్రికెటర్లపై ముంబయి ఫోకస్



**ముంబయి:** ఐపిఎల్ 2024 సీజన్‌కోసంముంబయి ఇండియన్స్ ఇప్పటినుంచే కసరత్తులు ప్రారంభించింది. టీమ్‌ప్రక్షాళన ప్రారంభించిన ముంబయి మేనేజ్‌మెంట్ డిసెంబరులో జరిగే మినీ వేలంకోసం తమ ప్లాన్ సిద్ధంచేసింది. పేస్‌బౌలింగ్‌కోచ్‌గా లసిత్‌మలింగాను నియమించుకున్న ముంబయి ఇండియన్స్ విడుదలచేసే ఆటగాళ్ల జాబితాను రెడీచేసింది. ఐపిఎల్ 2023లో ప్లేఆఫ్స్‌చేరిన ముంబయి ఇండియన్స్ క్వాలిఫయర్2లో ఓడి తృటిలో టైటిల్ వదులుకుంది. బౌలింగ్ బలహీనంగా ఉండటం ఆజట్టుకొంప ముంచింది. వెటరన్ స్పిన్నర్ పియూష్ చావ్లాతోపాటు యువ స్పిన్నర్ హృతిక్‌షోకీన్, అర్షద్‌ఖాన్, క్రిస్ జోర్డాన్‌లను వదులుకుంటున్నది. భారీ ధరకు కొనుగోలుచేసిన జోఫ్రా ఆర్చర్ రాణించకపోవడంతో ఆతడిని కూడా వదిలేయాలనిచూస్తోంది. బుమ్రా రీ ఎంట్రీతో ఆర్చర్‌ను వదిలేస్తోంది. స్పిన్ విభాగం పటిష్టంకోసం రవిబిష్ణోయ్‌ని ఎంపియచేస్తోంది. ఆతనితోప్పా క్రిస్‌వోక్స్, హార్షల్‌పటేల్‌లకోసం ముంబయి ఇప్పటినుంచే ప్రయత్నాలు ప్రారంభించింది. లక్నో జట్టుకు ఆడుతున్న బిష్ణోయ్ ఆజట్టును వీడాలని చూస్తున్నాడు. ట్రేడింగ్ విండోలో ఆతడిని రాబట్టాలని ముంబయి చూస్తోంది. యాషెస్‌లో సత్తాచూపించిన క్రిస్‌వోక్స్‌పైకూడా ముంబయి యాజమాన్యం ఫోకస్ పెంచింది. ఆతడిని తీసుకుంటే పేస్‌తోపాటు బ్యాటింగ్‌కూడా పెరుగుతుందని అంచనావేసింది. కీరన్‌పొలార్డ్‌కు ఇతడే ప్రత్యామ్నాయం అని చూస్తోంది. యాషెస్‌సిరీస్‌లో క్రిస్‌వోక్స్ 19 వికెట్లతో సత్తా చాటాడు. 21 ఐపిఎల్‌మ్యాచ్‌లు ఆడినక్రిస్‌వోక్స్ 30 వికెట్లుతీసాడు. ఇక ఆర్సీబీలో కీలకంగా ఉన్న హార్షల్‌పటేల్‌ను తీసుకునేందుకు చూస్తోంది. 14 మ్యాచ్‌ల్లో 13 వికెట్లుతీసిన పటేల్‌ను ఆర్సీబీ వదిలేస్తే ముంబయి తీసుకోవాలనిచూస్తోంది.



## ఫైనల్‌కు దూసుకువెళ్లిన
# బల్లెం వీరుడు నీరజ్ చోప్రా

**హాంగేరి:** ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ క్వాలిఫయర్స్ తొలిప్రయత్నంలోనే భారత బల్లెం వీరుడు ఒలింపిక్ గోల్డ్‌మెడలిస్ట్ నీరజ్‌చోప్రా సంచలన ప్రదర్శనచేసాడు. క్వాలిఫయింగ్‌గ్రూప్ ఏ లో పోటీపడిన నీరజ్ జావెలిన్‌ను 88.77 మీటర్లు దూరం విసిరి ఫైనల్‌కు అర్హత సాధించాడు. ఫైనల్ కటాఫ్ మార్క్ 83 మీటర్లే. చోప్రా మరో 5.77 మీటర్లు ఎక్కువే విసిరి ఫైనల్‌కు చేరాడు. ఆదివారం జావెలిన్‌త్రో ఫైనల్‌పోటీలు జరుగుతాయి. ఈ ప్రదర్శనతో నీరజ్‌చోప్రా పారిస్ ఒలింపిక్స్ అర్హత సాధించాడు. భారత్‌కే చెందినమరో జావెలిన్‌ప్లేయర్ మను తొలిరౌండ్‌లో 78.10 మీటర్లు విసిరి రెండోప్రయత్నంలో 81.31 మీటర్లే విసిరాడు. మూడోప్రయత్నంలో 72.40 మీటర్లకే పరిమితం అయ్యాడు. గత ఏడాదిప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో చోప్రా సిల్వర్‌మెడల్‌సాధించాడు. గత ఏడాది 88.13 మిటర్ల దూరం విసిరిన చోప్రా రెండోస్థానంలో వచ్చాడు. గ్రెనెడాకు చెందిన ఆండర్సన్‌పీటర్స్ 90.54 మీటర్లు విసిరి స్వర్ణపతకం సాధించాడు. టోక్యోవేదికగా జరిగిన ఒలింపిక్స్‌లో నీరజ్ స్వర్ణం సాధించి గోల్డెన్‌బాయ్‌గా నిలిచాడు. 2018 ఆసియాక్రీడల్లో స్వర్ణం, 20198లో కామన్వెల్త్‌గేమ్స్ స్వర్ణంతోపాటు 2022లో ప్రపంచ ఛాంపియన్‌షిప్స్‌లో రజతపతకాలుసాధించాడు.

## యోయో రిజల్ట్‌పై కోహ్లీపట్ల
# బిసిసిఐ సీరియస్



**న్యూఢిల్లీ:** టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీపై బిసిసిఐ సీరియస్ అయింది. యోయో టెస్ట్ వివరాలను సోషల్‌మీడియాలో పోస్టుచేయడం సరికాదని హెచ్చరించింది. ఆటగాళ్లకు స్వీట్ వార్నింగ్ ఇచ్చినట్లు బిసిసిఐ అధికారి ఒకరు తెలిపారు. ఆసియాకప్ 2023 ప్రిపరేషన్‌లో భాగంగా జట్టులోకి ఎంపికైనవారికోసం బిసిసిఐ యోయోటెస్టు నిర్వహించింది. తప్పనిసరికాక పోయినా ప్రతి ఒక్కరూ హాజరుకావాలని సూచించడంతో కోహ్లీ సహా పలువురు ఆటగాళ్లకు యోయోటెస్టు ముగిసింది. ఇక కోహ్లీ తన టెస్టు స్కోరును సోషల్‌మీడియా వేదికగా అభిమానులతో పంచుకున్నాడు. యోయో టెస్టులో 17.2 స్కోరు వచ్చినట్లు తెలిపాడు. బిసిసిఐ కనీస స్కోరు 16.5. విరాట్ కోహ్లీ చేరుకున్నప్పటికీ కొందరు ఆమార్కు దాటలేదని ప్రచారం వచ్చింది. దీనితో బిసిసిఐ ఆటగాళ్లు ఎవరూ యోయో టెస్టు ఫలితాలు సోషల్‌మీడియాలో పోస్టుచేయవద్దని సూచించింది. శిక్షణ సందర్భంగా దిగిన పోటోలు కొందరు తమ ఫ్యాన్స్‌తో పంచుకుంటున్నారు. అలాగే టెస్టుల స్కోరుకు సంబంధించిన విషాలు కూడా పంచుకుంటున్నారు.

ఇది బిసిసిఐ కాంట్రాక్టు నిబంధనల ధిక్కారం కిందకే వస్తుందని బిసిసిఐ చెపుతోంది. ఇలాంటివి ఇకపై చేయవద్దని మౌఖిక ఆదేశాలిచ్చామని బిసిసిఐ ప్రతినిధి చెప్పారు. ఆసియాకప్ ఆగస్టు 30నుంచి ప్రారంభం కానుండగా టీమిండియా తమ తొలిమ్యాచ్‌ను సెప్టెంబరు రెండున పాకిస్థాన్‌తో ఆడనుంది. బెంగళూరు వేదికగా టీమిండియా ప్రాక్టీస్ క్యాంప్‌ప్రారంభించింది. రాహుల్‌ద్రవిడ్ పర్యవేక్షణలో జరుగుతున్న ఈప్రాక్టీస్ శిబిరానికి కోహ్లీకూడా వచ్చాడు.



# బాబర్ ఆజమ్ అరుదైన రికార్డు

**న్యూఢిల్లీ:** పాకిస్థాన్ జట్టు కెప్టెన్ బాబర్ ఆజమ్ ప్రపంచ రికార్డుసాధించాడు. ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన రెండో వన్డేలో 53 పరుగులుచేసి అర్థసెంచరీచేసిన బాబర్ ఆజమ్ అంతర్జాతీయ వన్డేల్లో 100 ఇన్నింగ్స్‌ల తర్వాత అత్యధికపరుగులుచేసిన క్రికెటర్‌గా రికార్డుసాధించాడు. ఆఫ్ఘన్‌తో రెండో వన్డే బాబర్ ఆజమ్‌కు 100వ ఇన్నింగ్స్.ఇప్పటివరకూ ఆజమ్ 100 వన్డే ఇన్నింగ్స్‌లో 5142 పరుగులుచేసాడు. ఇప్పటివరకూ ఈ రికార్డు దక్షిణాఫ్రికా దిగ్గజం హాసీం ఆమ్లాపేరిట ఉండేది. ఆతడు 100వ వన్డే ఇన్నింగ్స్‌ల్లో 4946 పరుగులుచేసాడు. తాజాగా బాబర్ ఆజామ్ ఈ ఘనతను అధిగమించాడు. ఈ జాబితాలో బాబర్ ఆజమ్ ఆమ్లా తర్వాత విమ్ రాచర్డ్స్ 4607 పరుగులతోను, షైహోప్ 4436 పకరుగులతోను, జోరూట్ 4428 పరుగులతో కొనసాగుతున్నారు. టీమిండియా కెప్టెన్ విరాట్‌కోహ్లీ 100 ఇన్నింగ్స్‌లో 4230 పరుగులుచేసాడు. ఈజాబితాలో కోహ్లీ తొమ్మిదోస్థానంలో ఉన్నాడు. ఆఫ్ఘన్‌తో జరిగిన రెండో వన్డేలో పాకిస్థాన్ ఒక్క వికెట్ తేడాతో గెలిచింది. ఈ విజయంతో పాకిస్థాన్ 2-0తో మరోమ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్ కైవసంచేసుకుంది. బాబర్ తన వన్డే కెరీర్‌లో ఇప్పటివరకూ 18 సెంచరీలు, 27 అర్థసెంచరీలు చేసాడు.

# యువీ కుటుంబంలోకి లిటిల్‌ప్రిన్సెస్!



**ముంబయి:** టీమిండియా మాజీ ఆల్‌రౌండర్ 2011 వన్డే వరల్డ్‌కప్ హీరో యువరాజ్‌సింగ్‌మరోసారి తండ్రి అయ్యాడు. యువరాజ్ భార్య హేజెల్‌కీచ్ పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. యువరాజ్ ఈ వార్తను సోషల్‌మీడియాలో ప్రకటించాడు. మాలిటిల్‌ప్రిన్సెస్ ఆరాకు వెల్‌కమ్. ఆమెరాకతో మాకుటుంబం పరిపూర్ణం అయింది. నిద్రలేని రాత్రులు చాలా ఆనందకరంగా మారాయని యువీ ఎక్స్ వేదికగా పోస్టు చేసాడు. యువరాజ్‌సింగ్, మోడల్ హేజెల్‌కీచ్ 2016లో వివాహంచేసుకున్నారు. ఈ వేడుకలకు విరాట్‌కోహ్లీ, పుజారా, కరుణ్‌నాయర్‌సహా పలువురు భారత క్రికెటర్లు హాజరయ్యారు. యువరాజ్ కపుల్ పెళ్లయిన ఆరేళ్లకు అంటే 2022లో తొలిసారి తల్లితండ్రులుగా పదోన్నతి పొందారు. హేజెల్ లీచ్ 2022 జనవరిలో మగబిడ్డకు జన్మనిచింది. తాజాగా మరోసారి ఆడబిడ్డను ప్రసవించింది. 2007 టి20 వరల్డ్‌కప్, 2011లో వన్డే వరల్డ్‌కప్ గెలిచినజట్టులో సభ్యుడుగా ఉన్న 41 ఏళ్ల యువరాజ్‌సింగ్ 2019లో క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. 2007 టి20 వరల్డ్‌కప్‌లో ఇంగ్లండ్ బౌలర్ స్టువర్ట్‌బ్రాడ్‌పై ఒక ఓవర్‌లో ఆరుబంతుల్లో యువీ ఆరుసిక్స్‌లు బాదాడు. వన్డే వరల్డ్‌కప్‌లో కూడా తన ఆల్‌రౌడ్ ప్రదర్శనతో అదరగొట్టాడు.


## రెజ్లింగ్ ఎంటర్‌టైన్‌మెంట్ సూపర్‌స్టార్
# బ్రేవాట్ హఠాన్మరణం



**వాషింగ్టన్:** ప్రపంచ రెజ్లింగ్ ఎంటర్‌టైన్‌మెంట్ మాజీ ఛాంపియన్ డబ్ల్యుడబ్ల్యుఈ సూపర్‌స్టార్ బ్రేవ్యాట్ హఠాన్మరణం చెందారు. గుండెపోటు రావడంతోబ్రేవాట్ మృతిచెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. 36 ఏళ్ల బ్రేవాట్ కొంతకాలంగా గుండె సంబంధిత సమస్యలతో సతమతం అవుతున్నాడు. అనారోగ్యం కారణంగా చాలా రోజులు రింగ్‌లో కూడా కనిపించడంలేదు. వ్యాట్‌మృతితో డబ్ల్యుడబ్ల్యుఈ రంగంలో తీవ్ర విషాదంచోటుచేసుకుంది. ఈ విభాగం చీఫ్ కంటెంట్ అధికారి పాల్‌మైకెల్ లెవెస్కీ అధికారికంగాప్రకటించారు. బ్రేవాట్ అసలుపేరు విండామ్ రొటుండా. మావిభాగం అప్పుడు కుటుంబ సభ్యుడు విండామ్ రొటుండా మరణించారనే సమాచారం అందిందని, బ్రేవ్యాట్‌మరణ వార్త విన్న ఒక్కసారిగా షాక్‌కు గురయినట్లు తెలిపారు. చీఫ్ కంటెంట్ అధికారి ట్రిపుల్‌హోచ్ మాట్లాడుతూ బ్రేవాట్‌చివరిసారిగా ఈఏడాది జనవరిలోజరిగిన రాయల్ రంబుల్‌రెజ్లింగ్ ఈవెంట్‌లోపాల్గొన్నాడు. 2009లో మొదలయిన బ్రేవాట్ రెజ్లింగ్‌ప్రయాణం 2023తో ముగిసింది. ఈ 14 ఏళ్ల రెజ్లింగ్‌కెరీర్‌లో బ్రేవాట్ ఒకసారి ఛాంపియన్‌షిప్, రెండుసార్లు యూనివర్సల్ ఛాంపియన్‌షిప్ టైటిల్స్ సాధించాడు. ప్రముఖ రెజ్లర్ అండర్‌టేకర్ వచ్చేటపుడు లైట్లన్నీ ఎలా ఆపేసేవారో బ్రేవాట్ వచ్చే సమయంలోకూడా నిర్వాహకులు అదేచేసేవారు. అప్పుడు బ్రేవాట్ లాంతరుపట్టుకుని ఎంట్రీ ఇచ్చేవాడు. రెజ్లింగ్‌లో ఆతడు చేసే విన్యాసాలు ఫ్యాన్స్‌ను ఆకట్టుకునేవి.

# భారత్‌లో జార్జిసోరస్ మద్దతుతో ఒసిసిఆర్‌పి దృష్టి!

**వాషింగ్టన్, ఆగస్టు 25:** అదానీ గ్రూప్ తన షేర్లలో అవకతవకలకు పాల్పడు తోందని అమెరికాకు చెందిన పెట్టుబడుల పరిశోధన సంస్థ హిండెన్‌బర్గ్ ఇచ్చిన నివేదిక భారతీయ స్టాక్ మార్కెట్లను కుదిపేసిన విషయం విదితమే. చాలా కాలంగా ఇది చర్చనీయాంశంగా మారింది. తాజాగా హిండెన్‌బర్గ్ తరహా మరోసంస్థ భారత కార్పొరేట్ల ఆర్థిక అవకతవకలపై త్వరలోనే నివేదిక విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. ప్రముఖ బిలియనీర్ జార్జ్ సోరోస్, రాక్‌ఫెల్లర్స్ బ్రదర్స్ వంటి దిగ్గజాల్లో నడుస్తున్న ఆర్గనైజ్డ్ క్రైమ్ అండ్ కరప్షన్ రిపోర్టింగ్ ప్రాజెక్ట్ (ఒసిసిఆర్‌పి) ఈ నివేదికను విడుదల చేయనున్నట్లు కూడా కథనాలు వెలువడ్డాయి. భారత కార్పొరేట్ కంపెనీల్లోనే విదేశీ పెట్టుబడులపై దృష్టిసారించినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా, అదానీ గ్రూప్ తమ కంపెనీల షేర్ల ధరల్ని కృత్రిమంగా పెంచిందని 2023 జనవరి 23న వెలువడిన నివేదికలో అమెరికా షార్ట్‌సెల్లర్ హిండెన్‌బర్గ్ ఆరోపించిన విషయం విదితమే. దీంతో అదానీ గ్రూప్‌నకు చెందిన స్టాక్స్ పెద్ద ఎత్తున నష్టపోయాయి. ఏకంగా 150 బిలియన్ డాలర్ల సంపదను అదానీ కోల్పోయింది. అయితే ఈ ఆరోపణలను అవాస్తమని అదానీ తోసిపుచ్చింది. 24 లాభాపేక్షలేని పరిశోధనాత్మక కేంద్రాలతో ఏర్పాటు చేసిన పరిశోధనాత్మక సంస్థగా ఈ ఒసిసిఆర్‌పి పేరు పొందింది. ఈ సంస్థ 2006లో ప్రారంభమైంది. జార్జ్ సోరోస్, ఓక్ ఫౌండేషన్, ఫోర్డ్ ఫౌండేషన్, రాకెఫెల్లర్ బ్రదర్స్ ఫండ్ సంస్థలు ఇందులో పెట్టుబడులు పెట్టాయి. ఇక ఈ సంస్థ వ్యవస్థీకృత నేరాలపై నివేదికలు అందిస్తుంది.



## పాలసీ రేట్లు పెంచాల్సి ఉంటుంది: ఆర్‌బిఐ గవర్నర్

**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** రానున్న నెలల్లో ఆర్‌బిఐ కీలక పాలసీ రేట్లు పెరిగే అవకాశం ఉంది. ఈ విషయాన్ని ఆర్‌బిఐ గవర్నరే స్వయంగా తెలిపారు. ఇప్పటికే పెరిగిపోయిన పలు ధరలపై ఆహారధరల షాక్‌ల ప్రభావం రెండో రౌండ్‌లోనూ ఉంటే ఆర్‌బిఐ కీలక రేట్లను పెంచాల్సి ఉంటుందని ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ హింట్ ఇచ్చారు. ద్రవ్య విధాన కమిటీ సమావేశం ముఖ్యాంశాలపై ఆయన మాట్లాడుతూ, 'విస్తృత ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు, ద్రవ్యోల్బణం అంచనాలను పెంచే ప్రమాదాలపై ఆహార ధరల షాక్‌ల రెండో రౌండ్ ప్రభావాన్ని ముందస్తుగా తొలగించ డానికి మనం సిద్ధంగా ఉండాలి. ఆగస్టు 8 నుంచి 10 మధ్య జరిగిన ఎంపిసి సమావేశంలో ఈ సంవత్సరం మూడవసారి కూడా రేట్లను యధతథంగా ఉంచేందుకు ద్రవ్య విధాన కమిటీ ఏకగ్రీవంగా ఓటు వేసింది' అన్నారు. అయితే పాలసీ రేటు యధాతథ కొనసాగింపుపై ఆర్‌బిఐ గవర్నర్ మాట్లాడుతూ, కూరగాయల ధరల స్వల్పకాలిక స్వభావాన్ని బట్టి, ప్రధాన ద్రవ్యోల్బణంపై ధరల మొదటి రౌండ్ ప్రభావాన్ని బట్టి ద్రవ్య విధానం ఉంటుందన్నారు. ప్రపంచ ఆర్థిక వాతావరణం అనిశ్చితంగా కొనసాగుతోందని, ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో ద్రవ్యోల్బణం లక్ష్యం కంటే ఎక్కువగానే ఉందని చెప్పారు. వీటన్నింటి మధ్య, భారతదేశం స్థిరంగా నిలుస్తూ ప్రపంచంలో కొత్త గ్రోత్ ఇంజిన్‌గా ఎదుగుతోందని శక్తికాంతదాస్ పేర్కొన్నారు. ప్రస్తుత అధిక ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరాన్ని ఇతర కమిటీ సభ్యులు కూడా అంగీకరించారు. ఈ ఆహార ధరల పరిణామాల వల్ల గృహాల ద్రవ్యోల్బణ భావనలు ప్రభావితమైనట్లు తమ సర్వేలు సూచిస్తున్నాయని ఆర్‌బిఐ డిప్యూటీ గవర్నర్ మైఖేల్ పాత్ర పేర్కొన్నారు.



## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఆగస్టు 25:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం కూడా నష్టాల్లోనే ముగిసాయి. చివరికి సెన్సెక్స్ 366 పాయింట్లు క్షీణించి 64,886.51 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 121 పాయింట్లను కోల్పోయి 19,265.80 పాయింట్ల వద్ద స్థిరపడింది. ఇదే సమయంలో నిఫ్టీ బ్యాంకు సూచి 265 పాయింట్లు, నిఫ్టీ మిడ్ క్యాప్ సూచి 318 పాయింట్ల మేర నష్టాన్ని చవిచూశాయి. కేపిటల్ గూడ్స్, ఎఫ్ఎంసిజి, పిఎస్‌యు బ్యాంకు, మెటల్, రియాల్టీ, పవర్ రంగాలు ఒక శాతం చొప్పున క్షీణించడంతో అన్ని రంగాల సూచీలు నష్టాల్లో ముగిసాయి. ఎన్ఎస్ఇలో జియో ఫైనాన్షియల్, బజాజ్ ఫిన్ సర్వ్, ఏసియన్ పెయింట్స్, బజాజ్ ఫైనాన్స్, ఒఎన్‌జిసి, భారతీ ఎయిర్‌టెల్, ఎస్‌బిఐ లైఫ్, ఐసిఐసిఐ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, టైటాన్ కంపెనీ, ఐషర్ మోటార్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఇదే క్రమంలో ఎల్అండ్‌టి, డాక్టర్ రెడ్డీస్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, అదానీ పోర్ట్స్, అదానీ ఎంటర్ ప్రైజెస్, ఇండస్ ఇండ్ బ్యాంకు, పవర్ గ్రిడ్, ఐటిసి, మహీంద్రా అండ్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, టాటా కన్జ్యూమర్, టాటా మోటార్స్ ఎన్‌టిపిసి, హిండాల్కో, అల్ట్రాటెక్ సిమెంట్స్, సన్‌ఫార్మా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఎస్‌బిఐ, అపోలో హాస్పిటల్స్, ఎల్‌టిఐఎం కంపెనీల షేర్లు నష్టాల్లో ముగిసాయి.



# భారత్‌కు వరంగా కృత్రిమ మేధ: టాటా సన్స్ చైర్మన్

**ముంబై, ఆగస్టు 25:** టాటా సన్స్ చైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ బి20 సమ్మిట్‌లో పాల్గొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ భారతదేశ శ్రామికశక్తి ల్యాండ్‌స్కేప్‌లో మంచి ఫలితాలను అందిస్తుందని తెలిపారు. ఇది కొత్త నైపుణ్యాలను పెంచి ఉద్యోగులకు ఉన్నతస్థాయి పనులకు, ఉద్యోగాల సృష్టికి దోహదపడుతుందని అన్నారు. భారత్ వంటి దేశంలో ఏఐ కొత్త ఉద్యోగాలను సృష్టిస్తుందని చంద్రశేఖరన్ అభిప్రాయపడ్డారు. వివిధ రంగాలలో మరింత సమర్థవంతమైన, ఉత్పాదక శ్రామికశక్తికి దారితీసే కార్మికుల సామర్థ్యాలను పెంపొందించడానికి ఏఐ ఒక ఉత్ప్రేరకంగా నిలుస్తుందని అన్నారు. ఏఐ సాంకేతికతలను అభివృద్ధి చేస్తున్న సంస్థలను మాత్రమే కాకుండా వాటిని అమలు చేస్తున్న సంస్థలను కూడా పరిశీలించవలసిన అవసరం ఉందని మైక్రోసాఫ్ట్ ప్రెసిడెంట్ బ్రాడ్ స్మిత్ అన్నారు. ఏఐ స్వీకరణ వల్ల కలిగే నష్టాలను పరిగణనలోకి తీసుకోవాలని వాటాదారులను బ్రాడ్ స్మిత్ కోరారు. మూడు రోజుల పాటు జరుగనున్న జి20 సమ్మిట్‌లో ఆర్థిక మంత్రి నిర్మాలా సీతారామన్, వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్, విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్, విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌లతో సహా ఉన్నతస్థాయి అతిథి జాబితాలో శుక్రవారం ప్రారంభమైంది. 2010లో స్థాపించబడిన జి20 సమ్మిట్ జి20 ఫ్రేమ్ వర్క్‌లోని అత్యంత ప్రభావవంతమైనదిగా ఎదిగింది. ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ కంపెనీలు, వ్యాపార సంస్థల నుంచి భాగస్వామ్యాన్ని ఆకర్షిస్తుంది. ప్రస్తుత శిఖరాగ్ర సమావేశం ఏఐ, దాని సంభావ్య చిక్కులు, ప్రపంచ ఉపాధి ల్యాండ్‌స్కేప్‌ను పునర్నిర్మించే దాని సామర్థ్యంపై చర్చించడానికి నాయకులకు ఒక ముఖ్యమైన అవకాశాన్ని కలిగించింది.



# వాణిజ్యం

# అంబానీ కిల్లర్ 2.0 దందా రెడీ!

**ముంబై, ఆగస్టు 25:** పెట్రోల్ నుంచి డిజిటల్ పేమెంట్స్ వరకు అన్ని రంగాల్లోనూ అంబానీ విస్తరణ విరామం లేకుండా కొనసాగిస్తున్నారు. తాజాగా ఆయన తీసుకున్న నిర్ణయం ఫిన్ టెక్ రంగంలోని కంపెనీలకు నిద్ర లేకుండా చేస్తోంది. అంబానీ తన స్లో పాయిజన్ స్ట్రాటజీని మళ్లీ తెరమీదకు తీసుకొస్తున్నారు. జియో టెలికం రంగంలో సృష్టించిన ప్రభంజనాన్ని మళ్లీ రిపీట్ చేయాలని చూస్తున్నారు. ఈ క్రమంలోనే రిలయన్స్ తన ఉద్యోగులతో కలిసి సౌండ్ బాక్స్ చెల్లింపు వ్యవస్థను పరీక్షిస్తోంది. జియో తన ఆర్థిక సేవలను విస్తరించాలని చూస్తున్నందున మిగిలిన ఫిన్ టెక్ కంపెనీల మాదిరిగానే విజయవంతమైన చెల్లింపు లావాదేవీలను ధృవీకరించే పరికరాన్ని సిద్ధం చేస్తోంది. ఇలాంటి సాంకేతికతను ముందుగా పేటిఎం సంస్థ దేశంలో పరిచయం చేసింది. రిటైల్ వ్యాపారుల వద్ద ఇది అత్యంత ప్రాచుర్యం పొంది విస్తృతంగా ఉపయోగించబడుతోంది. చెల్లించిన మొత్తాన్ని స్పీకర్ ఆడియో కన్ఫమేషన్ అందిస్తూ వ్యాపారులకు లావాదేవీల పై నమ్మకాన్ని పెంచుతుంది. పైగా సౌండ్ బాక్స్ లాభదాయకమైన సబ్‌స్క్రిప్షన్ మోడల్‌గా కూడా పనిచేస్తోంది. నామమాత్రపు ఛార్జీలతో పేటిఎం, ఫోన్ పేలు వీటిని రిటైల్ దుకాణదారులకు అందిస్తున్నాయి. పైగా ఈ డేటా ఆధారంగా వ్యాపారులకు రుణాలను కూడా ఆఫర్ చేస్తున్నాయి. దేశంలోని దిగ్గజ బ్యాంకులు హెచ్‌డిఎఫ్‌సి, ఐసిఐసిఐ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు వంటివి తమ సొంత స్పీకర్లను సిద్ధం చేస్తుండగా, అమెజాన్, గూగుల్ వంటి టెక్ కంపెనీలు కూడా తమ సొంత వేరియంట్లను పరీక్షించడం ప్రారంభించాయి.

## ఇపిఎఫ్ఒ సభ్యులకు మరింత రాబడి!

**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** వడ్డీరేటు తగ్గిపోయిందని బాధ పడుతున్న ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఇపిఎఫ్ఒ) సభ్యులకు త్వరలో గుడ్‌న్యూస్ రానుంది. ఈక్విటీల్లో ఉపసంహరించుకున్న పెట్టుబడులను మళ్లీ ఈక్విటీల్లోనే ఇన్వెస్ట్‌చేయాలని ఇపిఎఫ్ఒ భావిస్తోంది. ఇందుకు అనుమతించాలని కేంద్ర ఆర్థిక శాఖ ముందు ఇపిఎఫ్ఒ ఓ ప్రతిపాదన కూడా చేసిందన్నది సమాచారం. దీనివల్ల సభ్యుల భవిష్యనిధిపై మరింత రాబడికి అవకాశం కల్పించనుంది. ఇటిఎఫ్ నుంచి తీసుకున్న పెట్టుబడులను మళ్లీ ఈక్విటీల్లో ఇన్వెస్ట్ చేసేందుకు ఇపిఎఫ్ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ ఈ యేడాది మార్చిలోనే అనుమతించడం విశేషం. కేంద్ర ఆర్థిక శాఖ మార్గదర్శకాల ప్రకారం ఈక్విటీ, ఈక్విటీ ఆధారిత సాధనాల్లో ఇపిఎఫ్ఒ తన మొత్తం నిర్వహణ ఆస్తుల్లో 15శాతం వరకు పెట్టుబడులు పెట్టొచ్చు. పరిస్థితులకు అనుగుణంగా రోజువారీ ఇటిఎఫ్ పెట్టుబడులను వెనక్కి తీసుకునే ప్రతిపాదన కూడా ఉంది. దీని వల్ల తక్కువ అస్థిరతలు, మెరుగైన రాబడులకు అవకాశం ఉంటుందని తెలుస్తోంది. ఈటిఎఫ్‌లలో 2015 నుంచి ఇపిఎఫ్ఒ 10శాతం మేర ఇన్వెస్ట్ చేస్తూ వస్తోంది. ఇపిఎఫ్ నిర్వహణలో 12.53 లక్షల కోట్ల రూపాయలు ఉన్నాయి.



## ఫుట్‌వేర్ పరిశ్రమ 11% వృద్ధి!

**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** దేశీయ ఫుట్‌వేర్ పరిశ్రమ ఆదాయం ఈ ఆర్థిక సంవత్సరంలో 11 శాతం వృద్ధి సాధించగలదని క్రిసిల్ రేటింగ్స్ అంచనా వేసింది. పలు సవాళ్ల ఉన్నప్పటికీ అమ్మకాలు కూడా 4శాతం పెరిగే అవకాశాలు ఉన్నాయని క్రిసిల్ అభిప్రాయపడింది. ముడిసరుకుల ధరలు దిగిరావడం కూడా ఈ రంగంలోని కంపెనీల నిర్వహణ మార్జిన్‌లు మెరుగుపడేందుకు సహాయ పడతాయని క్రిసిల్ పేర్కొంది. అయితే మార్జిన్‌లు కరోనా మహమ్మారి కంటే ముందు 10శాతం తక్కువగానే ఉన్నాయి. ఫుట్‌వేర్ తయారీలో ముడిసరుకుల వాటా 45శాతం ఉంటుంది. గత ఆర్థిక సంవత్సరంలో కీలకమైన ఇన్‌పుట్ ధరలు దాదాపు 30శాతం వరకు తగ్గడం పరిశ్రమకు కొంత కలిసి రానుంది. కాబట్టి పరిశ్రమ ఆదాయం మరీ ఎక్కువ ఒత్తిడిని ఎదుర్కొనే అవకాశాలు తక్కువగా ఉన్నాయి. అయితే ఈ రంగంలో ఎగుమతులు గణనీయంగా నెమ్మదించాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.